15480

Andhra Pradesh Legislature
LIBRARY
26 APR 1977
Hyderabad.

12

Vol. XI
No. 1

25th November, 1964
(Wednesday)
4th Agrahayana, 1886 S E

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## OFFICIAL REPORT

CONTENTS


| | | Pages. |
|---|---|---|
| Felicitations to Sri P V G Raju, Minister for Education on his attending the House after long absence | .. | 1 |
| Oral Answers to Questions | .. | 1 |
| Written Answer to Question | .. | 30 |
| Business of the House. | . | 31 |
| Obituary— | | |
| Condolence Resolutions | | |
| *re* the demise of Sri Kudupudi Suryanarayana, M L A. | | 32 |
| *re* the demise of Sri M Kondala Reddy, a former Member of Andhra Pradesh Legislative Assembly. —Adopted | . | 35 |
| Announcement | | |
| *re*. The Arrest, Detention and Release of Eleven Members of the Assembly | .. | 37 |
| Calling attention to a matter of urgent Public Importance: | | |
| *re*. the death of Sri Dharmaraju, one of the persons at the Mental Hospital, Visakhapatnam on 19-10-64 | .. | 38 |
| Business of the House. | .. | 39 |
| Papers laid on the Table | | |
| Amendments to the Andhra Pradesh Public Service Commission Regulations, 1963. | . | 40 |
| Amendment to Rule 10 of Andhra Pradesh (Telengana Area) State Aid to (Small Scale and Cottage) Industries Rules, 1956. | .. | 40 |


[P. T. O.]

CONTENTS—*Contd*

Rules made under the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads Act, 1959

Amendment to the Andhra Pradesh Gram Panchayats (Conduct of Elections) Rules, 1964

G O. Ms No 645, P R dated 18-6-64 under Andhra Pradesh Gram Panchayats Act, 1964.

Rules made under the Hyderabad Municipal Corporations Act, 1955.

Presentation of the Report of the Regional Committee on the Andhra Pradesh Irrigation (Construction and Maintenance of Water Courses) Bill, 1964

Government Bills:

The Andhra Pradesh (Andhra Area) Estates (Abolition and Conversion into Ryotwari) Amendment Bill, 1964 —Leave to introduce granted ..

The Andhra Pradesh (Andhra Area) Places of Public Resort (Extension and Amendment) Bill 1964 —Leave to introduce granted

The Andhra Pradesh Shops and Establishments Bill, 1964 —Leave to introduce granted

The Andhra Pradesh Book Production Corporation Bill, 1964 —Referred to the Regional Committee. .. 4

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH, AT GOVERNMENT TELUGU PRESS AMIRPET, HYDERABAD-16

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
# DEBATES.
## OFFICIAL REPORT

*Nineteenth day of the Fourth Session of the Andhra Pradesh Legislative Assembly*

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

*Wednesday, the 25th November* 1964

The House met at Three of the clock

*(Mr Speaker in the Chair)*

### Felicitations to Sri P V G Raju, Minister for Education on his attending the House after long absence

*Mr Speaker* —Hon members, we are all very glad and happy that Sri P V G Raju, hon Minister for Education, has come back in our midst after very long absence (APPLAUSE) It might give him some strength and satisfaction to know that all members of this House from all sections expressed great anxiety and eagerness to know from day to day his condition, with the result that I had to get information every day and keep the members informed about his progress.

I wish him speedy recovery, long and happy life, on behalf of you all (APPLAUSE)

## ORAL ANSWERS TO QUESTIONS

### Industries

521—

* 747 (2156) Q —*Sri B Sriramamurthy (Vizianagaram)* —Will hon the Chief Minister be pleased to state

(*a*) whether any Committees were constituted to go into the working of industries wherein the Government have financial interests, and

(*b*) if so, who are the members and whether any report was submitted by them ?

*The Chief Minister (Sri K Brahmananda Reddy)* —

(*a*) No, Sir

(*b*) Does not arise

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) — అధ్యక్షా, మనకున్న ఇండస్ట్రీస్ అన్నీ ఏ స్థితిలో ఉన్నాయో ఒక సమగ్రమైన అవగాహన లేకుండా ఉంది మన requirements ఏమిటో తెలుసుకొనడానికి సమగ్రమైన నివేదిక ఇవ్వడానికి ఒక కమిటీ వేస్తారా?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — కమిటీస్ ఇప్పుడు ప్రస్తుతానికి ఏమీ లేవు ఎందుకంటే యిప్పుడు మన పబ్లిక్ ఎకౌంట్సు కమిటీ చూస్తున్నారు తరువాత గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు ఒక పార్లమెంటరీ బాడీని కంపెనీస్‌గాని కార్పొరేషన్సుగాని వారి ఆధీనంలో ఉన్న వాటికి వేసినారు Estimates Committee, Public Account Committee ఏ కార్యక్రమం చేస్తున్నదో అది replace చేస్తూ ఈ కమిటీ చూస్తుందట అందువల్లని ఆ కమిటీ ఎట్లా పనిచేస్తుందో ఆ వివరాలలోకి పోయి ఆలోచించి మనం కమిటీ appoint చేయడానికి ఆలోచించుకుందాం

శ్రీ టి కె ఆర్ శర్మ (కర్నూలు) — Government of India ఏర్పాటు చేసిన కమిటీ అన్నారు ఆ కమిటీ యొక్క స్వరూపం, ఏమిటి? అది చేయదగిన పనులు ఏమయినా ఉన్నాయా? మనకు కూడా effective గా function చేయించడానికి ప్రత్యేకమైన కమిటీ వేయడంలో ఉన్న యిబ్బంది ఏమిటి?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — ఇప్పుడే చెప్పాను The Government of India have recently constituted a parliamentary body to go into the details of the working of the companies or corporations owned by them The committee is to replace the Estimates Committee and Public Accounts Committee so far as the Government companies or corporations are concerned They are not expected to go into the details of the day to day administration of these companies అందుకని అలు ఏమిపని చేస్తున్నదో మనం చూసిన తరువాత ఆలోచిస్తాం

శ్రీ తెన్నేటి విశ్వనాథం (మాడుగుల) — మంత్రిగారు చదివిన దానిని బట్టి far reaching change చేస్తున్నట్లుగా తోస్తున్నది ఇదివరకున్న Public Accounts Committee, Estimates Committee యొక్క functions ను enlarge చేయడం బదులు తగ్గించేటట్లుగా తోస్తున్నది కాబట్టి ఆ proposal యొక్క స్వరూపం మెంబర్లకు మంత్రిగారు అందజేస్తారా, decision రావడం కోసం?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — ఆ కమిటీ యొక్క స్వరూపం కూడా తెప్పిస్తాను ఆ details వచ్చిన తరువాత దానిపైన ఆలోచించవచ్చు

శ్రీ టి నాగిరెడ్డి (పుట్లూరు) — మనకు రానున్నది నాల్గవ ప్లాను ఇదివరకు ప్లానులోని తప్పొప్పులను పరిశీలన చేసి గమనంలోకి తీసుకొని నాలుగవ ప్లాను frame చేయడానికి వీలుగా కమిటీ వేస్తే లాభం ఉంటుందని ఎందుకు భావించకూడదు?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — Estimates Committee, Public Accounts Committee యొక్క functions లోకి పోకుండా ఏదో body వేశారంటున్నారు దాని స్వరూపం తెలియదు Working తెలియదు అది ఎంత ఉపయోగకరమో assess చేయడం చాలా కష్టం విశ్వనాథంగారి ప్రశ్నకు సమాధానం

చెప్పాను ఆ body యొక్క functions, constitution గురించి భోగట్టా తెప్పించిన తరువాత అవసరమైతే వేసుకోవచ్చు

శ్రీ వి విశ్వేశ్వరరావు (మైలవరం) — గవర్నమెంటు ఇంటరెస్టు ఉన్న కంపెనీలు సరిగా పని చేసేటట్లు పునర్నిర్మాణం చేయడానికి వీలుగా చర్య తీసుకోవడానికి కమిటీ వేస్తారా?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — అదే మనవి చేశాను ఆ కమిటీల యొక్క ఆలోచన ఏమీలేదు మనకున్న కంపెనీలు మూడు నాలుగు రకాలుగా ఉన్నాయి 51 % controlling interest ఉన్నవి ఉన్నాయి కొంతవరకు heavy financial interest ఉన్నవి ఉన్నాయి డిపార్టుమెంటు రన్ చేసేవి కొన్ని ఉన్నాయి ఇప్పుడు ఎస్టిమేట్సు కమిటీ పరిశీలిస్తున్నారు డిపార్టుమెంటు ఫంక్షనింగుకూడా జరుగుతున్నది ప్రభుత్వాధికారులుగాని, డిపార్టుమెంటువారు గాని చూస్తూనే ఉన్నారు ప్రత్యేకంగా ఇప్పుడు ఒక కమిటీ వేసుకోవాలనే టటువంటి నిర్ణయానికి రాలేదు పార్లమెంటరీ కమిటీ ఫంక్షన్సు చూసిన తరువాత ఆలోచిద్దాం అదే మొట్టమొదట మనవిచేశాను

శ్రీ ఎం రామగోపాలరెడ్డి (మైదారం) — వారు చెప్పిన కమిటీ భారతదేశంలో ఉన్న factories అన్నీ చూస్తారా లేక రాష్ట్రాలకు వేరుగా కమిటీస్ ఉంటాయా?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — ఒకటే కమిటీ అనుకుంటా అది Parliamentary Body

శ్రీ ఎ వెంకటేశ్వరరావు (ఏలూరు) — ప్రభుత్వం చేతులలో ఉన్న పరిశ్రమల స్థితిగతులను చూసేటటువంటి పార్లిమెంటరీబాడీని వేసేటప్పుడు రాష్ట్రాల అభిప్రాయాలను అడిగినారా?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — మనలను అడుగవలసిన పనిలేదు Government of India కి పెద్ద పెద్ద కార్పొరేషన్సు ఉన్నవి ఉన్నాయి కోట్లకొలది రూపాయలు ఉన్నవి ఉన్నాయి అందుకని వారు వేసినారు మనలను అడుగవలసిన పనిలేదు Government Centrally owned Steel factories and heavy industries కి సంబంధించిన కమిటీ అది

శ్రీ వి శ్రీకృష్ణ (మంగళగిరి) — అధ్యక్షా, Government of India వేసిన కమిటీవారి interests ఉన్నవాటిని పరిశీలించడానికి అవకాశం ఉన్నది అదేవిధముగా Estimates Committee, Public Accounts Committee కి overlap అవుతుందనే భయం లేకుండా మన ప్రభుత్వంకూడా ఒక కమిటీని వేయడానికి ప్రభుత్వం ఎందుకు ఆలోచించకూడదు?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — మేము ఏమీ no అనలేదని మనవిచేశాను కదా! పై కమిటీవారు చేసే కార్యక్రమము, దాని utility చూసిన తరువాత మనకు అవసరమయితే వేసుకొందాము అవసరము లేదు అని అనుకొంటే మానుకొందామనే అభిప్రాయముతో వున్నామని మనవిచేశాను.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (నందిగామ) — అధ్యక్షా, పార్లమెంటులో వేసిన విధంగా ఒక కమిటీని వేయడానికయితే పరిశీలనచేసి, ఆలోచించి చేయవచ్చు అలాకాకుండా 4th plan ను finalise చేయబోతున్నాము ఇండస్ట్రీస్ యొక్క అభివృద్ధి, వాటి working లోకి పోవలసిన అవసరము వుంది Estimates Committee అయితే ఒక particular subject తీసుకొని పూర్తి చేస్తుంది Public Accounts Committee అయితే accounts విషయము వచ్చినప్పుడు అది చేస్తుంది కాబట్టి industries కి సంబంధించి ఒక *ad-hoc* committee వంటిది వేసి పరిశీలన చేయడానికి ఆలోచిస్తారా?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — Industries కి సంబంధించి consultative committees ఉన్నవి దానిలో ఏదైన చెప్పవచ్చు

*Sri T Nagi Reddy* —What has been constituted in the Parliament is a committee of the nature of Public Accounts Committee and the Estimates Committee Since the huge industries under Central Govt could not be gone into by the Estimates Committee and the Public Accounts Committee, they constituted a separate committee—a committee to go into the question of public undertakings every year to be constituted by Parliament just as the Estimates Committee or the Public Accounts Committee Therefore, my question is not regarding that That might be had or might not be had with the consent of the Speaker and the Ministry My question is concerning the appointment of a committee to go into the working of the industries so that we will be able to understand the pros and cons and the working of these industries before we finalise the 4th plan Since some of the industries have not been functioning well-well some of them probably are functioning well, I do not know which of them are functioning well—we will be able to understand the nature of the working of these industries in Andhra Pradesh so that we will be able to finalise our 4th plan better than what we would otherwise do instead of groping in the dark Therefore, with that contention, is the Govt prepared to appoint a committee to go into the working of the industries in Andhra Pradesh, at least those industries, in which the Govt has a certain amount of interest and shares?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — దానికి దీనికి చాల దూరము సెంట్రల్ గవర్నమెంటు యొక్క undertakings on a vast scale on a much bigger scale వున్నవి మనకు 51% shares వున్నవి నైజామ్ Sugar factory, సింగరేణి కోల్ మైన్స్ కొన్నింటిలో Substantial interests వున్నవి వాటి కొరకు మనము ప్రత్యేకబాడీ వేసుకోవాలనేది నాకు ఏమీ అంత pressing గా కన్పించడము లేదని మనవిచేస్తున్నాను

శ్రీ వి సత్యనారాయణ (పెనుగొండ) — అధ్యక్షా, మనరాష్ట్ర ప్రభుత్వపు చేతుల్లో వున్న 51% కంటె అదనముగా పెట్టుబడివున్న industries కి Estimates Committee పోయి అది పరిశీలన చేయవచ్చు మన పెట్టుబడి ఇతర కంపెనీలలోకూడ వున్నవి ఉదాహరణకు హైదరాబాదు ఫెర్టిలైజర్సు అండ్ కెమికల్స్ ఇండస్ట్రీలో 48% మన పెట్టుబడులున్నవి అక్కడ ఎక్కువ దుర్వినియోగము అయినదని complaints రావడమువల్ల Estimates Committee పోయి, Estimates Committee చర్చిద్దామనుకొంటే మనకు 51% shares

లేవు కాబట్టి మనము చర్చించాలా లేదా అనే మీమాంస ఏర్పడినది కాబట్టి మన పెట్టుబడులన్న industries సక్రమముగా పనిచేస్తున్నవా లేదా అని చూడడానికి ఈ కమిటీ వెళ్ళవలసిన అవసరము వుంది కాబట్టి ఆనిసను ఆ కమిటీని form చేయడానికి ఆలోచిస్తారా ?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — అటువంటిది మన Industries consultative committee లో ఆలోచన చేయవచ్చు

శ్రీ గుస్ వేమయ్య (బుచ్చిరెడ్డిపాలెం) — అధ్యక్షా ఈ కమిటీ దేశము లో వున్న అన్ని పరిశ్రమలను క్షుణ్ణంగా పరిశీలన చేయగలదని ప్రభుత్వము భావిస్తున్నదా ? క్షుణ్ణంగా పరిశీలన చేయలేదని భావిస్తున్నదా ? దానిమీద మన స్టేట్ యొక్క అభిప్రాయము వారికి తెలియచేశారా ? రాబోయే ఈ కమిటీ ఎంత కాలములో function చెయడము మొదలు పెడుతుంది అనేది మన ప్రభుత్వానికి తెలుసునా ?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — మాకు తెలియదు మాకు సంబంధములేదు

శ్రీ ఎమ్ పిచ్చయ్య (పాయకరావు పేట) — అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు provide చేసిన సమాచారాన్ని బట్టి ఈ పార్లమెంటు కమిటీకి చాలా లిమిటేషన్సు వున్నవని అర్థమవుతోంది అందువల్ల Public Accounts Committees, Estimates committtee కి వున్న అధికారాలను ఇచ్చే ప్రయత్నమును విరమించవలసినదిగా మన ప్రభుత్వము నిరసన తెలియచెయడానికి పూనుకొంటుందా ?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — అవసరము లేదు

శ్రీ వావిలాలగోపాల కృష్ణయ్య — అధ్యక్షా, అది గవర్నమెంటు వేసిన కమిటీకాదు లోక్‌సభ, రాజ్యసభ constitute చేసిన కమిటీఅది మన స్టేటులో వున్న industries లోని financial interests సరిగా వినియోగము అవుతున్నదా లేదా అని చూచుకొనడము ఎట్లాఅనేది ప్రశ్న సెంట్రల్ గవర్నమెంటు కమిటీ వేసినదని అంటున్నారు సెంట్రల్ గవర్నమెంటు వేయలేదు పార్లమెంటు వేసినది అలాంటిది వేయడమాలేదా అనేది House చూసుకొంటుంది మన స్టేటు ఇండస్ట్రీస్‌లో ఎంతడబ్బుఅయినా వుండనివ్వండి మనము aid ఇస్తున్నాము అవి నష్టపోతున్న వేమో అనేది పరిశీలనచేసి సరియైన పద్ధతిలో నడిచేదానికి ప్రయత్నము ఏదైన చేస్తారా ?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — ఈ పార్లమెంటరీ బాడీ recent గానే constitute చేయబడినదిఅని ఇందాక చెప్పాను ఇక్కడ అంత అవసరములేదు

శ్రీ టి కె ఆర్ శర్మ — అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు చెప్పడములో ఒక [illegible] confusion వచ్చింది Parliamentary Body వేసిన కమిటీ వుంది. అదిపరిశ్రమ[illegible] పరిశీలన చేయబోతోంది పార్లమెంటరీ బాడీ వేసినకమిటీ State finances [illegible] అయిన industries విషయము పరిశీలన చేస్తుందా? లేనట్లయితే ఆకమిటీ[illegible] ఇక్కడకూడ వేసే అభిప్రాయము వుందా ?

శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి —ఇందాక చదివాను Government of India have recently constituted a parliamentary body to go into the details of the working of the companies or corporations owned by them

*Sri T Nagireddy*—It is not the Government of India that constituted that body, Sir It is the parliament that constituted the body on the instructions of the Speaker after acceptance by the ruling party and the opposition party just as the Estimates Committee and the Public Accounts Committee The Government of India has nothing to do with the formation of that body at all because it is a public undertakings parliamentary body that has been constituted by the Parliament, and not by the Government

శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి —పార్లమెంటు సిఫార్సుచేసిన తరువాత గవర్నమెంటు ఆఫ్ ఇండియా appoint చేసినదని నేను అనుకొంటాను

శ్రీ టి. నాగిరెడ్డి — ఆ కమిటీమెంబర్సును పార్లమెంటు elect చేసినది

*Sri K Brahmananda Reddy* —Thank you for your well informed information If I am wrong, I will correct it, what is there.

## DIRECTORS OF INDUSTRIAL UNITS

522—

* 1114 (4001T) Q —*Sri Vavilala Gopalakrishnayya* —Will the hon the Chief Minister be pleased to state

(a) who are the Managing Agents or directors for the following Industrial Units,

(1) The Hyderabad Vegetable Oil Products Ltd Maula Ali

(2) The Hyderabad Roller Flour Mills Maula Ali

(3) The Hyderabad Acetic Acid Factory, Azamabad

(4) The Hyderabad Starch Products Ltd, Azamabad, and

(b) are these factories working at present, if not, why ?

*Sri K Brahmananda Reddy* —

(a) 1 The Company has gone into liquidation The High Court has appointed 3 Commissioners, to dispose [illegible] properties.

2 No information is available, as Government have no financial interest in this company

3 & 4 The Hyderabad Construction Company Hyderabad, is the owner of those two units At present, there are no managing agents for these factories

(b) The Hyderabad Acetic Factory is a new industry for which plant and machinery are partially erected It is yet to go into production. The Hyderabad Starch Products Ltd stopped production since May, 1961 These two industries could not be run by the Hyderabad Construction Company Ltd for want of capital Proposals are under consideration of the Hyderabad Construction Company Ltd for sale or lease of the two factories or to bring them into production

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —అధ్యక్షా, ఒకటి లిక్విడేషన్ అంటున్నారు ఒకటి work చేయడములేదని అంటున్నారు ఇండస్ట్రీస్ లో

మన ప్రభుత్వముయొక్క డబ్బువుంది ఆ పరిస్థితులలో అది ఏమిఅయినదో కనుక్కొనే విషయమాలోచిస్తారా?

శ్రీ కె బ్రహ్మానంద రెడ్డి —ఆలోచిస్తూనేవున్నాను

శ్రీ వి విశ్వేశ్వరరావు —ఆలోచిస్తున్నామని అన్నారు సంతోషము ఆలోచనచేసినా మంత్రిగారిదగ్గర హైదరాబాదు రోలర్ ఫ్లోర్ మిల్ గురించి information లేదు

Sri *K Brahmananda Reddy* —No information is available as Government have no financial interest in the company

శ్రీ వి విశ్వేశ్వరరావు —కాని 3, 4 విషయములో capital లేదు కాబట్టి పనిచేయడములేదని చెప్పారు గవర్నమెంటుషేరు ఎంతవుంది ఎన్ని సంవత్సరాలనుంచి పనిచేయడము లేదు ? దీనికి కారణాలను పరిశీలనచేశారా ? ఇందాకటి ప్రశ్నకు సమాధానము చెబుతూ అన్ని పరిశ్రమలు బాగావున్నవి కాబట్టి కమిటీ వేయవలసిన అవసరము లేదని అన్నారు దీనిదృష్ట్యా అయినా కమిటీ వేయవలసిన అవసరము వుందేమో చూస్తారా ?

శ్రీ కె బ్రహ్మానంద రెడ్డి —ఆ కమిటీకి దీనికి సంబంధంలేదు నేను చదువుతాను వినండి

The Hyderabad Construction Company are the owners of the Hyderabad Acetic Acid Factory and the Hyderabad Starch Products Limited, Azamabad This company was floated in 1934 The erstwhile Government of Hyderabad subscribed fully O S Rs 20 lakhs preference shares of the Company The Government held only 360 equity shares of the face value of O S Rs 100 per share of which only Rs 75 are paid up The Government holding constitutes only 1 04 per cent of the total paid up equity Capital of the company The company had a prosperous period when the Industries Department was the managing agents With the relinquishment of the managing agency in 1960 the company entered into financial difficulties Their engineering contract works stopped completely It is now having a precarious existence and is meeting its current assets by selling away their assets and investments from time to time On the Government's cumulative shares, dividends have been kept as arrears for over five years and the total amount payable on this account alone is Rs, 3 42 lakhs The Hyderabad Acid factory was put up by this company as a new industry at a cost of Rs 35 lakhs, but no production could commence for want of further finances for completing machinery erection and for working capital and also for want of arrangements for the supply of alcohol to the extent of six lakh tons.

తరువాత స్టార్చ్‌కు సంబంధించి వేరే వుంది, అడిగితే చెబుతాను.

శ్రీ జి. బాపనయ్య (నిడుమోలు) —హైదరాబాద్ వెజిటబుల్ ఆయిల్ ప్రొడక్ట్స్ కంపెని లిక్విడేట్ అయినదన్నారు, ఎందుచేత అయినది, దానిలో గవర్నమెంటు కేపిటల్ ఎంత ?

శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి —హైదరాబాద్ వెజిటబుల్ ఆయిల్ ప్రొడక్ట్స్ కంపెని 1935 వ సంవత్సరంలో ఎస్టాబ్లిష్ అయినది. దానిలో గవర్నమెంట్ షేర్స్ లేవు 1947 లోనో, 48 లోనో 4 [illegible] [illegible] 15 [illegible]

అప్పు ఇచ్చారు, repayable in annual instalments of Rs 3 lakhs each commencing from October 1960 Messrs Shaik Imam and Sons were the managing agents of the Hyderabad Vegetable Oil Products Ltd, but they had relinquished the agency in favour of Messrs Babu Khan and Sons The company could not run due to various reasons and was closed in 1950 In order to recover the loan amount, Government filed a winding-up petition in the High Court who ordered its liquidation in February 1961

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — హైకోర్టులో లిక్విడేషన్‌కు పెట్టామన్నారు డబ్బు ఏమైనా వచ్చిందా, బాబాఖాన్ గారికి ఇతర ఆస్తులు వున్నాయా వాటి మీద పోవటానికి ప్రయత్నం చేశారా ?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — లిక్విడేషన్ అయినదని చెప్పాను ఇతర వివరాలు నా వద్ద లేవు

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — చాలా పెద్ద మొత్తం వుంది ఆయన ఒక కంపెని నుండి ఇంకో కంపెనికి వెళ్లటం, అలా కంపెనీలను లిక్విడేట్ చేస్తూ అంతా తలక్రిందులు చేస్తున్నాడు దీని విషయంలో ప్రభుత్వం శ్రద్ధ తీసుకోకపోతే గవర్నమెంటు నష్టపడుతుంది కనుక దానిపై ఏమి చర్య తీసుకొంటారు ?

*Sri K Brahmananda Reddy* —Further proceedings are being taken

శ్రీ వి శ్రీకృష్ణ — హైదరాబాదు కన్‌స్ట్రక్షన్ కంపెనీలో డైరెక్టర్స్‌గా వున్నవారు ఇండియన్ యూనియన్‌గా ఫారమ్ అయిన తరవాత దేశం వదిలిపెట్టి ఇతర దేశాలకు పారిపోయిన వారున్నారా ? ఎసెట్స్, లైబిలిటీస్‌కు ఏ ఏ సంబంధాలు వున్నాయో పరిశీలన చేయిస్తారా ?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — పరిశీలిస్తాము

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు — 1961 లో లిక్విడేషన్‌కు వచ్చిందన్నారు దానిలో గవర్నమెంటు 17 లక్షలు పెట్టింది ప్రొసీడింగ్స్ ఇంకా కోర్టులో వున్నాయా, తెలిదా ?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — 1961 ఫిబ్రవరిలో లిక్విడేషన్ జరిగింది

I will give the information by tomorrow or the day after what further steps have been taken and what amount has been collected

*Mr Speaker* —Again the question has to be called ?

*Mr K Brahmananda Reddy* —Not necessary, I will put the information on the Table of the House by tomorrow or the day after

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు — ఇదేవిధంగా మిగిలిన వాటి విషయంలో కూడా పూర్తి ఇన్ఫర్మేషన్ తెప్పించి సభ్యులకు అందచేయాలని కోరుతున్నాను

*Mr Speaker* —Government give a loan of Rs 17 lakhs

*Sri K Brahmananda Reddy* —To the Vegetable Products Ltd There are no shares Government had given a loan of Rs 15 lakhs

*Mr Speaker* —Were any instalments paid ?

*Sri K Brahmananda Reddy* —No instalment

*Mr Speaker* —Not even one ?

*Sri K. Brahmananda Reddy* —Not even interest.

Mr Speaker —The first instalment had to begin in the year 1950 ?

Sri K Brahmananda Reddy —Yes, commencing from October 1950 at the rate of Rs 3 lakhs per instalment

Mr Speaker —So, Government slept over the matter till 1961 ?

Sri K Brahmananda Reddy —No we approached the Court in 1951 The Company was closed in 1950 The company could not run due to various reasons and was closed in 1950 In order to recover the loan amount Government filed a winding-up petition in the High Court, who ordered its liquidation only in February 1961

Mr Speaker —So, the matter was going on in the High Court for 11 years

Sri K Brahmananda Reddy —I cannot say, Sir, for 11 years or 10 years—pretty long time

Mr Speaker —I am not able to understand

శ్రీ వి సత్యనారాయణ —కంపెనీలు దివాళాతీసే పరిస్థితిలో వున్నప్పుడు డబ్బు ఇవ్వటం జరిగిందా, ఒక ఇన్‌స్టాల్‌మెంట్ కూడా కట్టకపోవటంవల్ల డబ్బు రాకుండా వుండే పరిస్థితి వుండేమో, దానిని రికమెండ్ చేసిన అధికారులపై చర్య తీసుకొనటానికి, దీనిపై పూర్తి ఎంక్వయిరీ జరపటానికి స్పెషల్‌గా ఎవరినైనా వేస్తారా ?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి —కంపెని 1939 లో స్టార్ట్ అయింది 1947,48లో 50 లక్షలు లోన్ ఇచ్చింది 1950 లో దాని చరిత్ర తారుమారైనది

*Mr Speaker* — That is all right, please furnish full information

శ్రీ వి రామచంద్రరావు (మేడ్‌చల్) — ముఖ్యమంత్రిగారు ఫర్‌దర్ ఇన్ఫర్మేషన్ ఇచ్చినతరువాత ప్రశ్నలు వేయటానికి అవకాశం ఇవ్వాలి అధ్యక్షా,

Mr Speaker —If it is necessary, we will see

Sri Vavilala Gopalakrishnayya —I want information about the other companies also

Mr Speaker —I have asked the Chief Minister to give full information with regard to the other three companies also

### Coal mined from Jawahar Khani

524—

* 1258 Q —Sri P Satyanarayana (Palvancha) —Will hon the Chief Minister be pleased to state

(*a*) what is the quantity of coal mined so far in Jawahar Khani area by the Singareni Collieries Company Ltd , and

(*b*) whether coal is still being mined at Jawahar Khani area ?

Sri K Brahmananda Reddy —

(*a*) No coal is mined in the area as the tunnelling work in stone is still in progress

(*b*) This does not arise in view of (a) above.

శ్రీ పి సత్యనారాయణ —ప్రస్తుత పరిస్థితి ఏమిటి ? ఇప్పటికైనా బొగ్గు త్రవ్వుతున్నారా ?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి —అసలు మైన్ 1963 జూన్‌లో ప్రారంభించాగు It is in various stages of development ఇంకా కోల్ బెడ్ రీచ్ కాలేదు 1965 ఆఖరుకు దీనినుండి ప్రొడక్షన్ వస్తుందని ఎక్స్‌పెక్ట్ చేస్తున్నాము

GIPSUM DEPOSITS AT SULLURPET, NELLORE DISTRICT

523—

*923 (4375) Q —Sri S Vemayya —Will the hon Minister for Finance be pleased to state

(a) whether the Government are aware of the availability of Gipsum at Sullurpet of Nellore district, and

(b) if so, whether there is any proposal before the Government to exploit the same ?

The Minister for Finance (Dr M Chenna Reddy) —

(a) Yes Sir

(b) Government have reserved the entire belt of Gipsum deposits in the Pulicat Lake area for exploitation in public sector

శ్రీ ఎస్ వేమయ్య —ఎంత క్వాంటిటి జిప్సం వుందని ప్రభుత్వం దర్యాప్తు చేసింది ? వుంటే ఎ ఇండస్ట్రీ పెట్టటానికి ప్రయత్నం చేస్తున్నారు ?

డా॥ యం చెన్నారెడ్డి —1958 లో జియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా వారి ఎస్టిమేషన్స ప్రకారం 2 లక్షల 24 వేల టన్నుల కెపాసిటి అక్కడ డిపాజిట్స వున్నట్లు అంచనా వేయబడింది. దాని cost of production చాలా ఎక్కువగా వుంది కాబట్టి దానిని అధికంగా exploit చేసి వేరే ఇండస్ట్రీ పాసిబులిటీని పరిశీలించటానికి బదులు కేవలం పబ్లిక్ సెక్టార్‌లో పెట్టి గవర్నమెంట్ సిరమిక్ ఫ్యాక్టరీకి కావలసిన రా మెటీరియల్—రెండు మూడు సిరమిక్ యూనిట్స వున్నాయి—వాటికి సప్లయి చేయటానికి మాత్రమే ఇది ఉపయోగిస్తున్నాము

శ్రీ వి విశ్వేశ్వరరావు —మంత్రిగారు పబ్లిక్ సెక్టార్ exploit చేయాలని చెబుతున్నారు Public Sector లో Start చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారు అది ఏ రూపంలో ఉండబోతుంది అది ఒక కార్పొరేషన్‌గా లేక ఒక కమిటీగా start చేస్తారా ?

డా॥ యం చెన్నారెడ్డి —Exploit చేయడం public sector లో గవర్నమెంటు డిపార్టుమెంటు క్రిందనే జరుగుతుంది ఇదివరకే గూడూర్‌లో సిరమిక్ ఫ్యాక్టరీ వున్నది దానికి కావలసినటువంటి raw material తరువాత ఈ పరిశ్రమకు సంబంధించినటువంటి చిన్న units 33 అక్కడక్కడ ఉన్నవి Raw materials వాటన్నిటికి supply చేయడానికి ప్రయత్నిస్తున్నాము Explotation is in public sector

TECHNICAL IMPROVEMENTS IN HANDLOOM INDUSTRY

525—

* 815 (736) Q —Sri A Sarveswara Rao —Will the hon Minister for Finance be pleased to state —

(a) whether the scheme for the technical improvements in handloom industry, supply of improved appliances and a scheme to impart training to the employees of weavers co operative Societies in the

maintenance of accounts, marketing, salesmanship etc, are being implemented, and

(b) if so, the details thereof?

Dr M Chenna Reddy —

(a) The scheme for technical improvement in handloom industry and the scheme for the supply of improved appliances are being implemented. The scheme of imparting training to the employees of weavers co-operative societies in maintenance of accounts, marketing salesmanship etc has been discontinued from 1-2-1963

(b) A scheme for the supply of Fly Shuttle looms to the extent of grant portion amounting to Rs 37,50 and a scheme for the establishment of a small wool finishing plant at Gummagatta Wool industrial Co-operative Society at an estimated cost of Rs 25,000 have been sanctioned during 1964-65

శ్రీ ఎ సర్వేశ్వరరావు —Training కూడ 63 వ సంవత్సరంలో ఆపు జేశామంటున్నారు మరి ఈ training పొందినవారు అభివృద్ధి చెసినందువల్ల ఆపుజేశారా, లేకపోతే మరొక కారణంవల్ల ఆపుజేశారా ఏదైనా improved appliances ఉన్నాయా? అవి handloom industry కు ఇచ్చామని చెప్పారు అయితే ఒక ఊరుపేరు మాత్రమే చెప్పారు మిగతాచోట్ల ప్రయత్నం జరిగినదా? అటువంటి దరఖాస్తులు ఇతరచోట్లనుండివచ్చినాయా? Technical improvements కోసం ఇతర societies మీకు వ్రాసినారా?

డాక్టర్ ఎమ్ చెన్నారెడ్డి —Training facilities ఇదివరకు వారికి ఇచ్చినటువంటివి—ఈ wool industry కి, handloom industry కి ఉండేటటువంటి provisions ను బట్టి 1-2-63 వరకు training రూ 31 870-53 పైలు ఖర్చు పెట్టబడింది అప్పటివరకు 992 మంది training పొందారు అయితే ఇది satuation point కు వచ్చినదని చెప్పడానికి మాత్రం ఆస్కారం లేదు కాని మిగతా provision handloom weavers co operative society వారు ఇచ్చేటటువంటి priority ని బట్టి ఆవిధంగా జరుగుతుంది మిగతా improved appliances ఇచ్చేటటువంటి కార్యక్రమానికి 1963-64 లో రూ 1,24,475 ఈ విధంగా ఇవ్వబడ్డాయి రెండవ సంవత్సరం మళ్ళీ రూ 93 వేలు ఇవ్వబడ్డాయి అవి ఉపయోగింపబడుతూ ఉన్నాయి

శ్రీ వి శ్రీకృష్ణ — అధ్యక్షా, ఇతర stagesలో ఈ improved appliances విషయం పరిశీలించడానికి ఏమైనా ఎవరినైనా పంపించాలా? ప్రత్యేకంగా మన stage నుండి యితర stagesలో handloom industryలో improved appliances ఎక్కడ ఏ ఏ పరిస్థితులలో ఉన్నాయో పరిశీలించి మనంకూడా ఉపయోగించుకోడానికి ఎవరినైనా పరిశీలనకోసం నియోగించినదా ప్రభుత్వం?

Dr M Chenna Reddy — I could not tell you that straight away. As far as my knowledge is concerned, nobody has been sent

SCHOOLS AND TECHNICAL INSTITUTIONS FOR WOMEN

526—

* 29? (4191) Q —Sri A Sarveswararao —Will the hon Minister for Education be pleased to state

(*a*) whether the State Council for Education of Girls and women have suggested to the State Government to start separate schools and technical institutions for women, and

(*b*) whether the Government have decided to adopt that policy and start separate schools for women here-after ?

Sri K. Brahmananda Reddy —

(*a*) Yes, Sir The State Council for Women's Education in its 5th meeting held on 3-2-64 resolved to request the Zilla Parishads to open large number of Schools for girls and in its 3rd Meeting has decided start 5 Polytechnic Institutions for Girls in Andhra Pradesh, as per the recommendations of the National Council for Education of Girls and Women

(*b*) As a part of the programme two Polytechnics are reported to have already been opened at Kakinada and Hyderabad.

Government is also giving Financial Assistance to Womens Colleges started recently in Kakinada Vijayawada and Hyderabad Separate Schools for girls are also started where there is need

శ్రీ ఎ సర్వేశ్వరరావు - ఒక భాగానికి సమాధానం రాలేదండి ఇప్పుడు ఆడపిల్లలకు, మొగపిల్లలకు విడిగా schools ఏర్పాటు చేయాలనే policy ని ప్రభుత్వం అవలంబించడానికి నిశ్చయించుకున్నారా అలా నిశ్చయించుకున్నట్లైతే కొన్ని కొన్నిచోట్ల స్త్రీలకు పురుషులకు వేరు schools కు పంపించవలసిన అవసరం ఉంటుంది వారిని admit చేయకుండా ఉండవలసి వస్తుంది ఇది ఒక policy క్రింద అవలంబిస్తున్నారా లేక ఫలానాచోట అటూ ఇటూగా జరుగుతున్నదా? అదిమాత్రం answer చేయలేదు

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి - Separate schools for girls అనే policy ఏమీ లేదండి ఈ మధ్య women's education వారు ఒక conference పెట్టుకున్నారు ఇప్పుడు rural area ఉన్నదనుకోండి Girls కు separate high school పెట్టాలంటే అది అసాధ్యం, strength కూడా దొరకకపోవచ్చు ఇప్పుడు ఉన్న పరిస్థితులలో, ఇకముందు 10 ఏండ్లు అయినతరువాత ఏమి అవుతుందో, పట్టణాలలో కాలేజెస్, girls కు విడిగా పెడుతూనే ఉన్నారు ఎక్కడైనా అవసరం ఉంటే అక్కడ ఏర్పాటు చేయడంతప్ప ఒక policy గా separate schools for girls అనేది ఒక policy గా లేదని మనవిచేస్తున్నాను

శ్రీ ఎమ్ లక్ష్మణస్వామి —ఈ తీర్మానంలో జిల్లా పరిషత్తులను కోరినట్లుగా చెప్పబడినది ఇప్పుడు rural areas లో అంత అవసరం ఉండదేమో అని ముఖ్యమంత్రిగారు సెలవిస్తున్నారు కాని ఇప్పుడు high schools లో చూస్తే rural areas లో కూడా 40 % 35 % వరకు ఆడపిల్లలు ఉంటున్నారు అందువల్ల 4, 5 schools ఉన్నా centres లో నైనా తప్పకుండా ఈ girls schools పెట్టే విషయం ఆలోచిస్తారా అని అడుగుతున్నాను

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — 45 % అంటే నేను ఒప్పుకోనండి 45 ఉన్నారేమోకాని అసలు schools లో 100 మంది 600 మంది ఉంటే 45 % ఆడవాళ్లు ఉన్నారంటే ఆ స్థితి మనకు రాలేదు.

శ్రీ ఎమ్ లక్ష్మణస్వామి — 40, 35 % అన్నారండి

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — ఎక్కడైనా ఉన్నారేమో ప్రత్యేకంగా కొన్ని schools లో కాని ఇప్పుడు ఇంకా 10 ఏండ్లలోపుగా rural areas లో ఇటువంటి open చేసే అవకాశమే దొరకదు ఏదో పెద్దపెద్ద పట్టణాలలో అవసరం ఉన్నప్పుడు చేస్తారుకాని ఒక policy గా తెరని చెబుతున్నాను

శ్రీ సి బాలిరెడ్డి (పులివెందుల) — ఆడవారికి Technical school కడపలో పెట్టాలని చెప్పి ఇంతకుముందు ప్రభుత్వం వారి ఆలోచనలో ఉండింది అది ఏమైనా కడపలో పెట్టిస్తున్నారా ?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — దీనికి Technical school కు సంబంధం లేదు ఇదే general education విషయం వేరే ప్రశ్న వేస్తే అది ఏమి అయినదో చెబుతాను

శ్రీ పి రాజగోపాలనాయుడు (తవనంపల్లె) — ఇప్పుడు Polytechnics మాత్రం open చేస్తున్నారు Junior technical school అని బాలురకు పెడుతున్నారు అలాగే బాలికలకు ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — Junior technical schools ఇంకా బాలికలకు పెట్టలేదండి పాలిటెక్నిక్స్ మాత్రమే పెట్టినారు దానికి విద్యార్థినులు దొరుకుతారని నేను అనుకోను Anyway that will be examned

శ్రీ పి సుబ్బయ్య (ఎర్రగొండిపాలెం) — 5 పాలిటెక్నిక్ ఇన్స్టిట్యూషన్సు ఏర్పాటుచేయడానికి తీర్మానించారు, 2 పెట్టినారు అన్నారు తక్కిన 3 అక్కడక్కడ పెట్టడానికి యత్నిస్తున్నారు

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — వారు అన్నారండి గవర్నమెంటు నిర్ణయించినదికాదు అది

The state Council for Women's Education in its meeting have resolved to request అది అర్థం చేసుకుంటే తెలిపోతుంది

శ్రీ వంకా సత్యనారాయణ — వారు అన్నారనుకోండి అయితే మనం అన్నది ఇంకొకటి ఉన్నదండి అది ఈ సంవత్సరం బడ్జెటులో కూడా కేటాయించాము విజయనగరంలో ఒక పాలిటెక్నిక్ స్కూల్ open చేస్తారు అని బడ్జెటులో కూడా కొంతసొమ్ము కేటాయించారండి దాని పరిస్థితి ఎలాఉన్నదో కొంత వివరిస్తారాండి

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి —Girls polytechnic విజయనగరంలో open చేసే idea ఉన్నదని నేను అనుకోను

Mr Speaker — Anyhow, he says he has no information at present

### PRINTING TECHNOLOGY SCHOOL

527—

*935 (4444) Q —Sri S Vemayya —Will the hon Minister for Education be pleased to state

(*a*) whether the Government are in receipt of representation from Sri S Veemayya, M L A, dated 7-12-1959, regarding the starting of Printing Technology School, in the state vide D O letter No 1392/D P dated 22-1-1960 addressed to Sri S Vemayya, M L A, and

(*b*) if so, action taken thereon ?

*Sri K Brahmananda Reddy* —

(*a*) The representation dated 7-12-1959 from Sri S Vemayya, M L A, is not traceable

(*b*) It is tentatively proposed to indlude the scheme for staring a Central Institute of Technology (Printing, Leather Textiles etc ,) in the Fourth Five Year Plan

మిస్టర్ స్పీకర్ —అయితే మీరు ఏ పోస్టులో పంపించారు? లేకపోతే .

Sri K Brahmananda Reddy — About a representation of 1958 he is asking a question now,

శ్రీ ఎస్ వేమయ్య — అధ్యక్షా, సరే నా representation ఏమో ట్రేసబుల్ కాదు అన్నారు పోనీ వారు వ్రాసినటువంటి two letters లో, నేను అది use చేసినాను అది అయినా ట్రేసబుల్ గా ఉన్నదా? దానిని ఆధారంగా చేసుకొని చెప్పవచ్చుకదా అప్పుడు దానిలో నాకు చెప్పిన జవాబు ఏమిటంటే it is peding with the Director of Technical Education వారితో take up చేసి ఈ school పెడతామని చెప్పడం జరిగింది అప్పటినుంచి కూడ ఎన్నో reminders రాస్తూ వున్నాను దానికి సరైన సంజాయిషీ రానికారణం వల్లనే ఈ ప్రశ్న ఉద్భవించింది దీనికి ఏమైనా చెబుతారా?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి —చాల సంతోషం ఇప్పటికైనా ఒక shapeకు వచ్చినది Fourth Five Year Plan లో include చేదామనే proposal ఉన్నది రేపు discussion వస్తోంది దానిలో చెప్పవచ్చు

DELAY IN PAYMENT OF SALARY TO TEACHERS

528—

*408 (4733) Sri M Pitchiah —Will the hon Minister for Eduction be pleased to state

(*a*) whether it is a fact that salaries to the Teachers of Seetharampuram and Uppaiapallem villages of Bapatla Taluk Guntur District have not been paid from 26-7-62 to 10-3-64, and

(*b*) the circumstances which led to this abnormal day ?

Sri K Brahmananda Reddy —

(*a*) The salaries to the teachers of Seetharampuram and Upparapalem villages of Bapatla taluk have been paid for the years 1962 and 63 on 30-3-64 individually by the District Educational Officer Bapatla From January 1964 onwards the grants are being paid as usual

(*b*) The question of taking over of these schools by the Government was under dispute

VEDIC SCHOOLS

529—

*438 (4964) Q—Sri P O Sathyanarayana Raju (Kosgi) —Will the hon. Minister for Education be pleased to state .

(*a*) whether there are proposals befora the Government to start Vedic Schools at the District and taluq headquarters, and

(*b*) if so, when will they start functioning ?

*Sri K Brahmananda Reddy* —

(*a*) No, Sir

(*b*) Does not arise

శ్రీ వి రామచంద్రా రెడ్డి — ఈ వేదిక్ స్కూల్సు srart చేయడంలేదని ప్రశ్నకు ఉత్తరంలో Education Minister గారు అన్నారు వేదాలు అంటే మతానికి సంబంధించిన గ్రంథాలనా ఈ నిర్ణయానికి రావడం వేదాలలో కేవలం మత సంబంధమైన విషయాలేకాక విజ్ఞానానికి సంబంధించిన విషయాలు ఉన్నాయి ఇతర దేశాలలో వైజ్ఞానికంగా అభివృద్ధి పొందే ఉద్దేశం చేత ఈ పుస్తకాలు అధ్యయనం అనివార్యం చేసినట్లుగా కూడా తెలుస్తున్నది అలా ఉండినప్పటికి మనం ఎందుకు ఈ విషయంలో Vedic schools district level లో, taluk level లో ఏర్పాటు చేయకూడదని ప్రశ్నిస్తున్నాను

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — మనది Secular State అందుకని Vedic schools అంటే ఇంకా వేరే claims కూడ వస్తాయి అందుకని అనుకుంటాను

శ్రీ తెన్నేటి విశ్వనాథం — Vedic Schools అని అనము Sansktri Colleges విరివిగా Start చేస్తారా?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — ఇప్పుడు కూడా వాటిని ప్రోత్సహించాలని వాళ్ళకు stipends యివ్వాలని కార్యక్రమం వున్నది

శ్రీ టి కె ఆర్ శర్మ — Vedic Schools కు సంబంధించింది రాష్ట్రములో ఒకటైనా ఉన్నదా? తిరుపతిలో Vedic Education యిచ్చేదానికోసం, ఒక institution ఆరంభమైందనో, కాబోతుందనో విన్నాము దాని విషయం ఏమైనా తెలియజేస్తారా?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — అది దేవస్థానముందండి తిరుపతిలో వున్నది

శ్రీ వి, రామచంద్రరావు — Secular State అంటే irreligious అనా?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — కానేకాదు

శ్రీ వి రామచంద్రరావు — వేదాలలో మత సంబంధమైన విషయాలున్నాయని, అందువలనే Secular State అటువంటి shools కు ఏర్పాటు చేయడం లేదని అంటున్నారు వేదాలు కేవలం మతానికి సంబంధించినవి కావు అనేటటువంటి విషయము వారికి తెలియదేమో కాస్తా ఆ విషయం తెలుసుకొని అవి చాలా ఉపయోగకరమైన గ్రంథాలు, గనుక వాటిపైన ఆధారపడిన schools అత్యవసరమనే విషయం విచారించి చేస్తారా?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — వేదాల సంగతి వారికి తెలిసినంతగా నాకు తెలియదు, కాని point ఏమిటంటె, ఇవి ప్రభుత్వము పెట్టకుండా వుంటె మంచిదని అనుకొంటున్నాము

శ్రీ టి కె ఆర్ శర్మ — పోని, private రంగములో private managements permission ఇస్తారా ? ఆ విధంగా పెట్టిన schools కు recognition ఇస్తారా ?

శ్రీ కె బ్రహ్మానంద రెడ్డి —Recognition question arise కాదే మోనండి

*Mr Speuker* — If the private people some forward ?

*Sri K Brahmananda Reddy* — If the private people come forward, they can do so అంతేగాని, recognition, aid ఇచ్చామంటే అదేమి అవుతుంది !

TEXT-BOOKS IN HINDHI FOR 5TH AND 6TH CLASSES,

530—

*(1275) Q —Sri Tenneti Vishwanatham —Will the hon Minister for Education be pleased to state

(*a*) whether the text-books in Hindhi for Second Language in 6th Class for the Andhra area and in 5th and 6th Classes for the Telangana area, based on the new integ ated syllabi, have been approved ,

(*b*) what are the books appoved by the Government ,

(*c*) have the Government issued orders for the supply of the books from the publishers ,

(*d*) what was the date fixed for the delivery of the books ,

(*e*) have the books been delivered ,

(*f*) if not, the reasons for the delay ,

(*g*) is it a fact that the Government have issued orders keeping in abeyance the origal order , if so, what are the reasons , and

(*h*) is it a fact that the Government are contemplating to reintroduce the old text-books under the old system , if so, the reasons therefor ?

Sri K Brahmananda Reddy —

(*a*) to (*h*) As the subject matter of the L A Q is before the High Court of Andhra Pradesh in the form of Writ Appeals posted for hearing in December 1964, the matter is *sub judice*

Sri T K R Sharma —At lease the bear facts may made known to these house

Sri K Brahmananda Reddy —It is the second list The list contained *inter alia* the following second language Hindi Text Books for prescription during 1964-65 —

1 V Class Hindi Prabha-Andhra Pradesh Area
M/s Ramnarayanlal Beni Prasad, Allahabad

2 VI Class Hindi Bharati—Telangana,
M/s Vivekananda Publications, Tenali

3 VI Class—Navayuga Rashtra Bhasha Vatika—Andhra University area
M/s Nagarjuna Publication, Niduborlu

4 VI Class—Balaji Hindi Patamala, Sri Venkateswara University area,
M/s Viveka Publishers, Nellore,

These books were prescribed by Government in Government Memo dated 15 4-1964

*Sri P Sundarayya (Gannavaram)* —What about answers to other questions (c) to (h), have the Government issued orders for the supply of the books from the publisher, what was the date fixed for the delivery of the books, have the books been delivered, if not, the reasons for the delay, is it a fact that the Government have issued order keeping in abeyance the original order, if so, what are the reasons, and is it a fact that the Government are contemplating to reintroduce the old text books under the old system, if so the reasons therefor, etc The answers should be provided Whether the questions affect the judgment of the High Court is a different matter He has answered only (a) and (b) but not (c) to (h)

*Sri K Brahmananda Reddy* —If you want me to tell the House, Sir, I shall read, but the matter is *sub judice*

*Mr Speaker* —We may not raise matters which may be *sub judice* if there is information it may be given

*Sri K Brahmananda Reddy* —I have said that these books were prescribed by Government The first sentence is

The Chairman, State Text Book Committee (Sri D S Reddi Vice-Chancellor, Osmania University) furnished to Government with his letter dated 7—4—64 a second list of text books selected for prescription by the State Text Book Committee for the year 1964-65

ఇది నేను మొట్టమొదటే చదివినటు వంటిది

Complaints were received by Government against the selection and prescription of the books referred to in para 1 above They were examined carefully by Government in consultation with the Chairman, State Text Book Committee They accepted the recommendation of the Chairman that all Hindi books for lower standards which have normally enormous sales should be published by Government Accordingly, they directed that Hindi Text Books for all lower classes, i e V and VI be nationalised and the Book Publication Committee for Nationalised Text Books and the Andhra Pradesh Text Book Press be asked to bring out these books by the end of the current year (1964 65) at the latest for use in the next year (1965-66) The Government also ordered that the second language Hindi text books for classes V and VI in use in the year 1963-64 listed in the Annexure be continued for the year 1964-65 They also cancelled the selection and prescription of the books under reference (listed in para 1 above)

The publishers of the Books concerned thereupon filed writ petitions in the High Court of Andhra Pradesh They came up for final disposal before His Lordship, Mr Justice Gopalakrishnan Nair on 24-7-64 and 25-7-64 His Lordship after hearing the arguments of both sides, dismissed all the writ petitions without costs on 27-7-64 Subsequently writ appeals Nos 78, 79, and 83 of 1964 filed against those writ petitions came up for admission before their Lordships, the Hon'ble the Chief Justice and the Hon'ble Mr Justice Chandrasekhara Sastri on 7-8-64 Their Lordships admitted the writ appeals The stay petitions filed in the writ appeals were, however, dismissed Their Lordships further directed that the main appeals be posted for

final hearing in December 1964 The subject is, therefore, *Sub Judice* as it is before the High Court, Andhra Pradesh

The Department has explained why under the Rules, which they have quoted, it is *Sub Judice*

*Sri P Sundarayya* —Our point is that the matter becomes sub judice if the discussion affects the judgment of the High Court or the Courts of hearing Here is a simple question why Government issued orders keeping in abeyance the c[illegible] order, etc The reply is that Government have asked these books to be nationalised and that they should be supplied by the end of the current year (1964-65) or at least before the next academic year They cancelled the arrangements already entered into with the publishers earlier It is probably on that ground on some other similar point that they went to Court Why did the Government first give permission to certain publishers to print these books? After giving the permission did not Government think that if the order is cancelled the matter is likely to go before the Courts? This has nothing to do with *Sub judice* It is only a question of fact We want to know whether the Government has not considered the matter after giving contract to the private publishers that they should supply the text books for the current year (1964-65) and later on going back on it

*Sri K Brahmananda Reddy* —The Chairman, State Text Book Committee, furnished to Government with his letter dated 7-4-64 a second list of text books selected for prescription by the State Text Book Committee, for the year 1964-65

దీనిపైన అనేక రకాలైన complaints వచ్చినాయి వచ్చిన తరువాత, ఇవి nationalise చేయాలని, V & VI కు 1964-65లో, atleast 1965-66 కైనా మనము ఈ పుస్తకాలు print చేయాలని గవర్నమెంటు అనుకొన్నారు ఆ నిర్ణయానికి వచ్చిన తరువాత, ఏవైతే 1963-64లో ఉన్నాయో, అవే ఈ సంవత్సరానికి continue చేయమని గవర్నమెంటు order ఇవ్వడం జరిగింది

శ్రీ పి సుందరయ్య —1964-65 కు రెండు లిస్టుల పుస్తకాలు ఉన్నవా? లేక ఒకే లిస్టు పుస్తకాలున్నవా? రెండు రకాల లిస్టులుగల పుస్తకాలుంటే మొదటి లిస్టు గురించి సమస్యలేదు, అవి ఇదివరకే prescribe అయినవి, పబ్లిషర్సు ప్రింటుచేశారు, సప్లైచేశారు 2వ లిస్టు 7-4-64 తేదీ దానికి objections వచ్చియుండవచ్చును, గవర్నమెంటు నిర్ణయం తీసుకొని యుండవచ్చును మా ప్రశ్న 7-4-64 తేదీ దానికి సంబంధించినది కాదు ఆ ప్రకారము 1-7-64 కు ప్రింటుచేసి ఇవ్వడం ఎవరి తరమూ కాదు అందుచేత మొదటి లిస్టు గురించి — 1964-65 కరెంట్ ఇయర్ కొరకు పాఠ్యపుస్తకాలు నిర్ణయించి, ఏ పుస్తకాలయితే ప్రైవేటు పబ్లిషర్సు కరెంటు ఇయర్ లో సప్లై చేయాలని గవర్నమెంటు ఆర్డరు వేశారో, వాటిని ఎందుకొరకు కాన్సిల్ చేశాం కాన్సిల్ చేసుకలేకే వాటికి సంబంధించి రిట్ పెటిషన్ ఉన్నదా, లేదా? లేక రెండవ లిస్టుకు సంబంధించినదా, రిట్ పెటిషన్? ఆ వివరాలు చెప్పాడి

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి —అది నేను చదివాను,

The Chairman State Text Book Committee (Sri D S Reddi, Vice-Chancellor Osmania University) furnished to Government with his letter dated 7-1- 1 a second list of text books selected for prescription by the the Text Book Committee, for the year 1964-65 "

ప్రొఫెసర్ ఒకాయన లిస్టు ఇచ్చారు దానిమీద objections వచ్చి గవర్నమెంటు చెప్పారు ... 5th and 6th classes కు వచ్చే సంవత్సరానికి కైనా ప్రింటు చేయాలి అని ఈ సంవత్సరానికి ఈ పుస్తకాలు ఉపయోగించవచ్చు, వెనుకటి సంవత్సరానిది continue చేయాలని అన్నారు

Sri P Sundarayya —Sir,

Mr Speaker —I do not think he is in a position to give you any further information That is what I understand Whatever information he has he has read out and even if you go on putting supplementaries, he will only read out the extracts At present he is not in a position to give any further information

శ్రీ పి సుందరయ్య — నా difficulty ఒకటి ఉంది *sub judice* question వదిలివేయండి

Mr Speaker —I quite agree with you—Mr Sundarayya They could have furnished information to all your questions without prejudicing the matter before the High Court

Sri K Brahmananda Reddy — Our Department says "Under Rule 51 (2) (XVII) of the Andhra Legislative Assembly Rules, the question put by a member shall not ask for information on a matter which is under adjudication by a Court of Law having jurisdiction in any part of India

Mr Speaker —But there is no harm in furnishing information

Sri K Brahmananda Reddy —The Rule says that the question put by a Member shall not ask for information on a matter which is under adjudication by a Court of Law "

Mr Speaker —What is the date fixed for the delivery of the Books? If that note is furnished before that date

Sri K Brahmananda Reddy —How you interpret 'information' is for you to decide But the Rule says that a Member shall not ask for information which is under adjudication by a Court of Law Even asking for dates and books is asking for information

శ్రీ జి లచ్చన్న (సోంపేట) — అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు మొదట చదివినదానిలో, "however, stay petitions were rejected"—అన్నారు; అంటే స్టేటస్‌కో ఉన్నది అన్నమాట మంత్రిగారు Law ప్యాసయినటువంటి వారు కాబట్టి లీగల్‌గా పరిశీలించినా, పుస్తకాలు సప్లై చేసే విషయంలో గవర్నమెంటు అప్రూవ్ చేసిన పుస్తకాలు సప్లై చేయకుండా స్టే ఇచ్చిగారు. అది కోర్టు [illegible]. అందుచేత వీరికి సప్లై చేసుకొనుటకు ప్రివిలేజి ఉన్నది నేను [illegible] డిపార్టుమెంటు వారు ఇచ్చిన సమాధానంలో మొదటి లిస్టు, రెండవ లిస్టు అని చదివారు. అసలు పరీక్షలు ఏ పుస్తకాలకు సంబంధించి జరుగుతాయి [illegible]

పుస్తకాలు సప్లై చేయబడినవని ముఖ్యమంత్రిగారు రూఢిగా చెప్పగలరా ? ఆ పుస్తకాలు continue చేయమన్నారుగాని వాటి సప్లై సంగతి లేదు

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి —గవర్నమెంటు ఆర్డరు ప్రకారం అయిదు, ఆరు, క్లాసులకు ఆ పుస్తకాలే 1964-65 లో continue అవుతాయి

శ్రీ జి లచ్చన్న —వాటిని continue చేయమని ఆర్డరు ఇచ్చారు అయితే ఆ పుస్తకాల సప్లై విషయంలో మంత్రిగారి సమాధానం తృప్తికరంగా లేదు ఆ పుస్తకాలు out of stock కావచ్చును, ఇప్పుడు స్కూల్సులో పిల్లలకు ఆ పుస్తకాలు ఉన్నవా ?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి —ఆ పుస్తకాలు out of stock అనేది మాకు complaint రాలేదు

శ్రీ తెన్నేటి విశ్వనాథం —*Sub-Judice* అంటే ఊరుకున్నాము అసలు అప్పీలులో ఉన్న పాయింట్ ఏమిటి ? అది ఈ క్వశ్చన్‌కు సంబంధం ఉన్నదా ?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి —ఉన్నది 'ఉంటే మా పుస్తకాలే ఉండాలి' అని ఆ పబ్లిషర్సు కోర్టుకు వెళ్లారు దాని సంగతి తరువాత డిసెంబరులో ఆలోచిస్తామని హైకోర్టువారు అన్నారు ఆలోచించనివ్వండి, వారు ఏమి చేస్తారో చూస్తాము

శ్రీ యస్ వేమయ్య —అధ్యక్షా, ఇందులో ఒక discrepancy ఉన్నది ఆంధ్ర ఏరియాలో 6 వ క్లాసు నుండి హిందీ పుస్తకాలు, తెలంగాణాలో మాత్రం అయిదు, ఆరు క్లాసులకు అని అన్నారు ఈ విధంగా ఆంధ్రలో అయితే 6 వ క్లాసు నుండి, తెలంగాణా ఏరియాలో అయితే అయిదు, ఆరు క్లాసుల నుంచి మొదలు పెట్టడం అనేది—ఈ discrepancy ఎందుకు వచ్చిందో మంత్రిగారు explain చేస్తారా ?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — ఆ పుస్తకాలు ఆ క్లాసులకే ఉన్నవి కాబోలు.

HEALTH ADVISORY COMMITTEES

531—

*223 (3 84) Q —*Sri G C Kondaiah* (*Nellore*) - Will the hon Minister for Health and Medical be pleased to state

(*a*) whether any Health Advisory Committees have been constituted in the State ,

(*b*) if so, what are their functions ,

(*c*) on what basis the members of the committees are being appointed , and

(*d*) what is their term of office ?

The Minister for Health and Medical (*Sri Y Sivarama Prasad*) —

(*a*) No, Sir.

(*b*) (*c*) and (*d*) Do not arise.

శ్రీ జి సి కొండయ్య —Hospital Advisory Committees, function చేస్తున్నాయి అయినా మంత్రిగారు 'నొ' అంటున్నారు, అది అర్థం కావడం లేదు

శ్రీ వై శివరామప్రసాద్ —ఇప్పుడు function చేయడం లేదు వెనక ఉండేవి, కొన్ని మీటింగ్సు పిలిచారు, అవి ఆంధ్ర ప్రాంతంలో వర్తించేవి, తెలంగాణా ఏరియాకు కూడ వర్తింపజేయాలని ఉద్దేశం ఉండినది కాని ఇప్పుడు Central Act పాస్ చేస్తారని information రావడం వల్ల మళ్లీ Constitute చేయలేదు, మీటింగ్స్ పెట్టలేదు

శ్రీ జి సి కొండయ్య —నేను మెంబరుగా ఉండి ఉన్నాను Hospital Advisory Committee meeting కు 10 రోజుల క్రింద attend అయినాను ఆ కమిటీ purpose ఏమిటి ? ఎందుకు Constitute చేశారు ? Membership ఏ basis మీద ఇస్తారు ?

శ్రీ వై శివరామప్రసాద్ —మాకు పంపిన ప్రశ్నలో Health Advisory Committee గురించి అడిగినందున దానికి జవాబు చెప్పాను Hospital Committee కొరకు ప్రశ్న పంపియుంటే దానికి కావలసిన information పంపేవారు

HUNGER STRIKE NEAR GOVT HOSPITAL MADANAPALLI

532—

*286 (4164) Q - *Sri K Narasimha Reddy (Thamballapalle)* — Will the hon Minister for Health and Medical be pleased to state

(*a*) whether it is a fact that five people have fasted in front of the Government Hospital, Madanapalli, Chittoor District, during January and February, 1964, and

(*b*) if so, the reasons therefor ?

*Sri Y Sivarama Prasad* —

(*a*) Five people by name Sarvasri M Radhakrishnaiah, O Venkata Krishniah Chetty, S Prabhakara Gupta, T K Anjaneyulu and Bali Reddy commenced hunger strike on 12-1-1964 at 8-30 a m in front of the Govt Hospital, Madanapalli, Chittoor District One Harijan by name Reddappa joined the strike at 10 a m on the same day They broke the strike on 13-1-1964 at 6 30 p m No report was received from the Director of Medical Services about the fast in front of the Hospital during February, 1964

(*b*) As an alleged protest against the Government for not transferring the Medical Officers and certain staff of the Government Hospital, Madanapalli, who were alleged to be not treating the patients properly

శ్రీ పి రాజగోపాల్ నాయుడు —ఆ hunger-strike యొక్క ఫలితం [illegible] అక్కడ ఉన్న డాక్టర్సును మార్చారా ?

శ్రీ [illegible] శివరామప్రసాద్ —ముందుగా ఆ hunger strike మానివేస్తే దానిని గురించి [illegible] చెప్పాము [illegible] చేశాము కొంతమంది staff ను ట్రాన్స్ఫర్ చేయడం [illegible]

శ్రీ టి నాగిరెడ్డి —దర్యాప్తులో తేలిన వివరాలు ఏమిటి? వారు చేసిన నేరారోపణాలు ఋజువు అయినవా?

శ్రీ వై శివరామప్రసాద్ —దానిని గురించి వేరే ప్రశ్న వేస్తే చెబుతాము దానిలో అనుమానం ఉన్నవారిని transfer చేశాము

MEDICINES IN GOVERNMENT HOSPITAL JANGAON

532—

*402 (4711) Q —Sri K Raghavulu (Jangaon) —Will the hon Minister for Health and Medical be pleased to state

(a) whether it is a fact that there are no medicines (Injections) in the Government Hospital at Jangaon taluk, Warangal District ,

(b) whether the Government will take steps to supply medicines in view of the fact that many of the patients are suffering from diseases for want of medicines , and

(c) whether it is a fact that when the ryots of Kunuchapalli village who sustained injuries on their heads were brought to the hospital on 21-1-1964 the Doctor has stated that he is not in a position to do anything since medicines were out of stock in the hospital for the last one month ?

*Sri Y Sivarama Prasad* —

(a) The answer is in the negative,

(b) Does not arise

(c) On 21-1-1964 the Assistant Surgeon was on privilege leave the Lady Medical Officer Family Planning was incharge on that day She adequately treated one medico legal out-patient case referred by Visnur Police Station It was a case of simple hurt

శ్రీ కె రాఘవులు —అధ్యక్షా, ఇప్పుడు బాగానే ప్రయత్నం చేశామని వారు చెబుతున్నారు కాని, మందులు లేక బాగానే ఎట్లా ప్రయత్నం చేశారండి ?

శ్రీ వై శివరామప్రసాద్ —మందులు లేకపోలేదు మందులు కావలసినన్ని ఉన్నవి సప్లయి చేసినట్లు కూడ ఉన్నది

శ్రీ ఎ రామచంద్రారెడ్డి (భోనగిరి) —ప్రతి హాస్పటల్‌కు మందులు సప్లయి చేస్తున్నామంటారుకాని, ఇక్కడకి 30 మైళ్ళ దూరంలో ఉన్న భువనగిరి హాస్పటల్‌కు నేను వారం రోజులక్రితం ఇద్దరు పేషంట్స్‌ను తీసుకువెడితే, వారు మందులు లేవని చెప్పారు వారు చీటివ్రాసిఇస్తే, నేను బజారుపోయి ఖరీదు చేసి, వారికి ఇంజక్షన్స్ ఇప్పించాను జనరల్‌గా అన్ని హాస్పటల్స్‌లో మందులు లేవని చెప్పటం, అక్కడ పేషెంట్స్ బజారునుండి మందులు ఖరీదుచేసి తెప్పించుకోవటం, ఆ డాక్టర్ ఆ మందులు ఇవ్వటం జరుగుతున్నది

శ్రీ వై శివరామప్రసాద్ —హాస్పటల్స్‌లో మందులు లేకపోతే, నయమయ్యేవారికి ఎట్లా నయమవుతున్నాయో నాకు తెలియకుండా ఉంది.

శ్రీ ఎ రామచంద్రారెడ్డి —వాస్తవంగా అక్కడ ఉన్న పరిస్థితి మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ —కొన్ని ఔషధాలు ఎగ్జాస్ట్ అవవచ్చును అన్ని ఔషధాలు లేవంటే ఎట్లా ? కొన్ని లేకపోవచ్చును

శ్రీ జి లచ్చన్న —బజారులో కొనుక్కొన్న మందులు కూడ ప్రభుత్వ చిట్టాకే జమ అవుతుందా ?

(No Answer)

† 534—*431 (4941) Q

FREE MEDICAL AID TO THE GIRIJANS OF TADIKONDA VILLAGE

535 —

* 1173 (4004 E) Q —*Sri Lakshmi Naidu (put by Sri P Gunnaiah)* — Will the hon Minister for Health and Medical be pleased to state

Whether the Government propose to provide free medical aid to the Girijans of Tadikonda, Bhadragiri Panchayat Samithi, Parvathipuram Agency area, Srikakulam District by opening a dispensary there in view of the fact that the people there are prepared to provide a building for temporary accommodation and 2 acres of land for the construction of permanent building ?

*Sri Y Sivarama Prasad* —

The Government have since sanctioned the opening of a subsidised rural Ayurvedic Dispensary at Tadikonda Village during 1964-65 by the Zilla Parishad Srikakulam

శ్రీ పి గున్నయ్య (కొత్తూరు) –అధ్యక్షా, జవాబు దయచేసి తెలుగులో చెప్పిస్తారా?

శ్రీ వై శివరామప్రసాద్ —ఈ క్వశ్చన్ వచ్చిన తర్వాత జిల్లా పరిషత్ వారు రూరల్ ఆయుర్వేదిక్ డిస్పెన్సరీ-తాడికొండ పల్లెటూరిలో 64-65 లో ఓపెన్ చేయటానికి గవర్నమెంటుచే పర్మిషన్ ఇవ్వబడింది

EXCISE REVENUE

536—

*995 (4808) Q —*Sri V V Visveswara Rao* —Will the Hon Minister for Excise and Prohibition be pleased to state

(*a*) what is the amount received by the Government by auctioning the Sweet Toddy shops in Krishna District in 1963-64

(*b*) whether any defaulters have been permitted to take part in the bid , and

(*c*) who is the highest bidder at Vijayawada Town ?

The Minister for Excise and Prohibition (Sri M R Appa Rao) —

(*a*) Rs 13,29,200-23 nP (During the period from 25-4-63 to 31-3-64).

(*b*) No

(*c*) Sarvasri

(1) B. Yella Gowd of Bellampalli and

(2) C. H. Ranganayakulu of Kothagudem

† Not put and not answered in the House Hence the question and answer are included in the Proceedings under the Written Answers to Questions.

శ్రీ వి విశ్వేశ్వరరావు —అధ్యక్షా, బెజవాడలో పాట పాడినవారు రెగ్యులర్ గా ఇన్ స్టాల్ మెంట్ కడుతున్నారా? అక్కడ ప్రభుత్వంవారు ఏదైనా స్టే ఇచ్చారా? స్టే ఆర్డర్ ఇవ్వడానికి కారణంఏమిటి?

శ్రీ ఎం ఆర్ అప్పారావు —వారు బాగా ఉన్నారా అని అడుగుతున్నారు బాకీలేరండి

శ్రీ వి విశ్వేశ్వరరావు —అదికాదండి బెజవాడలో పాట పాడినవారు రెగ్యులర్ గా ఇన్ స్టాల్ మెంట్ కడుతున్నారా? కట్టకపోతే, కట్టకపోవటానికి కారణం ఏమిటి? ప్రభుత్వం ఏదైనా స్టే ఆర్డర్ ఇచ్చిందా?

శ్రీ ఎం ఆర్ అప్పారావు —ప్రభుత్వం స్టే ఆర్డర్ ఇవ్వలేదు

PROHIBITION CASES

537—

*1268 Q —Sri M Pi cha ah —Will the Hon Minister for Excise and Prohibition be pleased to state

(a) the number of Prohibition cases booked in Yellamanachili taluk Visakhapatnam District from January to the end of May, 1964, and

(b) the number of them convicted?

Sri M R Appa Rao —

(a) 453 cases, Sir

(b) 43 cases, Sir

శ్రీ కె గోవిందరావు — తాలుకాలలో ఉన్న ప్రొహిబిషన్ స్టేషన్స్‌లో నెలకు ఇన్ని కేసులు బుక్ చేయాలని ఏదైనా రూలు ఉన్నదా?

శ్రీ ఎం ఆర్ అప్పారావు —453 కేసులు బుక్ చేశారు అందులో 348 కేసులు కన్విక్ట్ అయినవి 2 కేసులు ఎక్విట్ అయినవి 2 కేసులు డిస్‌చార్జ్ అయినవి 100 కేసెస్ పెండింగ్

శ్రీ కె గోవిందరావు —మామూలుగా నెలకు ఇన్ని కేసులు బుక్ చేయాలని ఏదైనా రూలు ఉన్నదా?

శ్రీ ఎం ఆర్ అప్పారావు —అదేమీ లేదండి ఎంతమంది illicit distillation చేస్తారో, ఎంతమంది త్రాగుతారో అన్ని కేసులు బుక్ చేస్తారు

శ్రీ జి సి వెంకన్న —అధ్యక్షా, ఈ కేసులన్నీ త్రాగిన కేసులేనా? అందులో illicit distillation కేసులు ఎన్ని ఉన్నవో చెబుతారా?

(No answer)

BEAUTIFICATION OF THE CITY

538 —

*231 (3921) Q —Sri K Rajamallu —Will the Hon Minister for Municipal Administration be pleased to state

Whether the Government have appointed a Special Officer for execution of the schemes with regard to the beautification of the (Hyderabad) City?

The Minister for Municipal Administration (Sri A Venkatramiah) No Sir లేదండి

STRIKE BY EMPLOYEES OF HYDERABAD MUNICIPAL CORPORATION

539—

*391 (4637) Q —*Sri A Sarveswara Rao* —Will the Hon Minister for Municipal Administration be pleased to state

(a) whether it is a fact that about 1 000 employees of the Municipal Corporation, Hyderabad, went on lightening pendown strike in the last week of March, 1964 or in the first week of April, 1964, and

(b) if so, the reasons therefor,

Sri A Venkatramiah —

(a) Yes, Sir

(b) As a protest against the assault committed on an officer of the Corporation by a member of the Standing Committee

శ్రీ ఎ వెంకట్రామయ్య —వాస్తవమేనండి ఒక స్థాయీ సంఘ సభ్యుడు కార్పొరేషన్‌కు చెందిన ఒక అధికారిపై దౌర్జన్యం జరిపినందుకు నిరసనగా సమ్మె చేసినారు

శ్రీ ఎ సర్వేశ్వరరావు —ఆ అధికారిపై దౌర్జన్యం చేశారనేది స్పష్టంగా తెలుస్తున్నది దౌర్జన్యం నేరం అని చట్టంక్రింద వస్తుంది ఆ దౌర్జన్యం చేసిన వ్యక్తిపైన ఏ విధమైన చర్యలు తీసుకొన్నారు? ఆ దౌర్జన్యం చేసిన పెద్దమనిషి ఎవరు?

శ్రీ ఎ వెంకట్రామయ్య —కార్పొరేషన్ సభ్యుడు దౌర్జన్యం చేసిన దానిని బట్టి పోలీసు రిపోర్టు చేయుటం జరిగింది దానిపైన పోలీసువారు ఎంక్వయిరీ చేసి- కేసు కోర్టులో నడుస్తున్నది రామమూర్తిగారని- కార్పొరేషన్ కౌన్సిలర్

LEGAL AID TO HARIJANS

540—

* 95 (2539) Q —*Sri G Rama Rao (Gudivada)* —Will the hon Minister for Social Welfare be pleased to state

(*a*) whether it was a fact that the Harijans of Pedaparvapudv village Gudivada Taluk, Krishna District applied for legal assistance to Government in the month of February, 1963, and (*b*) and

(*a*) if so, the action taken thereon ?

*Minister for Social Welfare (Smt T N Sadalakshmi)* —

(*a*) Yes, Sir

(*b*) The petitioners have been informed that their request for the grant of Legal aid cannot be complied with, as the request has been made after the disposal of the case in the Court

శ్రీ జి రామారావు —ఏ విషయాలమీద వారు పిటీషన్ పెట్టారు? దేనిని గురించి పెట్టారు? దానిలో ఉన్న కంటెంట్స్ ఏమిటి?

మిస్టర్ స్పీకర్ —లీగల్ ఎయిడ్ కొరకు వారు పిటీషన్ పెట్టుకొన్నారట కేస్ డిస్‌పోజ్ ఆఫ్ అయిన తర్వాత వారు లీగల్ ఎయిడ్ కొరకు పిటీషన్ పెట్టుకొన్నారు కాబట్టి ఇవ్వలేదని చెబుతున్నారు

*Sri E Ayyapu Reddy* —May we know whether the application was disposed of keeping it pending till the disposal of the case or whether the application was earlier?

శ్రీమతి టి ఎస్ సదాలక్ష్మి —వారు అప్లికేషన్‌లోనే మెన్షన్ చేసినారు- మేము ఇంత డబ్బు కట్టాము, ప్రభుత్వం అంత డబ్బు ఇవ్వాలని

*Mr Speaker* —The question is whether the application was disposed of after the case was disposed of, whether the application was made when the case was pending and disposed of after the case was disposed of

శ్రీమతి టి ఎస్ సదాలక్ష్మి —కేసు కోర్టులో dispose off అయిన తర్వాత అప్లికేషన్ ప్రభుత్వానికి పెట్టుకొన్నారు

శ్రీ వి విశ్వేశ్వరరావు —అధ్యక్షా, మంత్రిగారు చెప్పినదాని ప్రకారంగా కేసు హైకోర్టులో ఎప్పుడు డిస్‌పోస్ ఆఫ్ అయినది? వారు పిటీషన్ ఎప్పుడు పెట్టుకొన్నారో, ఆ తారీఖులు చెబుతారా?

శ్రీమతి టి ఎస్ సదాలక్ష్మి —సెపరేట్ క్వశ్చన్ వేస్తే ఇన్‌ఫర్మేషన్ తెప్పిస్తాను

శ్రీ తెన్నేటి విశ్వనాథం —వారికి లీగల్ ఎయిడ్ ఇచ్చి సహాయం చేద్దామనే ఉద్దేశ్యంతో ప్రభుత్వంవారు అది ఏర్పరచారు ఈ రూలు దానికి సహాయకారిగా ఉండాలి అప్లికేషన్ డేట్ ఒక రోజు ముందూ వెనుకా అయినదని చెప్పి, వారికి సహాయం చేయటం మానివేయడం ఏమైనా బాగున్నదా? గవర్నమెంటువారు ఆరూలు రివైజు చేసి వారికి ఎయిడ్ అందే అవకాశం కలుగజేస్తారా? వాళ్లకు లాయర్ ఫీజు వగైరా కొంత బాకీ కూడ ఉండవచ్చును కనుక రూలుమార్చి, వారికి ఏదైనా సహాయం చేస్తారా?

శ్రీమతి టి ఎస్ సదాలక్ష్మి —ఆలోచన చేస్తాము

శ్రీ వి విశ్వేశ్వరరావు —వారిపైన కేసు వచ్చిన తర్వాత లీగల్ ఎయిడ్ కావాలని పిటీషన్ పెట్టాలి అది కలెక్టర్ విచారించి తీర్పు చెప్పాలని రూల్సులో ఉంది కాని యీ లోపల కేసు నడుస్తూనే ఉంటుంది వారు తప్పకుండా లాయర్‌ను ఎంగేజ్ చేయవలసిన అవసరం ఏర్పడుతుంది అటువంటి సమస్య వచ్చినపుడు— వారు లీగల్ ఎయిడ్ కావాలని కోరినపుడు, ఆ కేసు వాయిదా వేయించి, అది పరిష్కారం అయ్యేదాకా అది ఆపించటానికి చర్యలు తీసుకొంటారా?

శ్రీమతి టి ఎస్ సదాలక్ష్మి —అది సాధ్యపడదు

శ్రీ జి రామారావు —అసలు వారు లీగల్ ఎయిడ్ కోసం ఎప్పుడు పిటీషన్ పెట్టాలి? కేస్ పడిన వెంటనే పెట్టాలా? తరువాత మధ్యన పెట్టాలా? లేక ఆఖరు అయిన తర్వాత పెట్టాలా? ఆ ఎమవుంట్ ఎప్పుడు తెలుస్తుంది?

శ్రీమతి టి ఎస్ సదాలక్ష్మి —వారి కేసు కోర్టులో పడినపుడు, వారికి లీగల్ ఎయిడ్ అవసరం అనుకొన్నప్పుడు, వారు కలెక్టర్ గారికి అపీలు పెట్టుకోవాలి

శ్రీ జి రామారావు —అది ఎట్లా calculate చేస్తారు? ఖర్చులు ఎలా calculate చేస్తారు?

శ్రీమతి టి ఎస్ సదాలక్ష్మి —జిల్లా కలెక్టర్ గారికి పెడితే (లీగల్ ఎయిడ్ కమిటీ ఉంది) ఆ కమిటీలో ఆ అప్లికేషన్ పరిశీలించ బడుతుంది వారు అడిగినంత డబ్బు ఇచ్చుకొనే పరిస్థితిలో ఉండమి ఏదో కొంచెము సహాయము ఇవ్వబడుతుంది

శ్రీ జి రామారావు —ఆ కమిటీ ఫారమ్ కాకముందు పెట్టుకొన్న పిటిషన్స్ ఇవి ఆ కమిటీ ఫారమ్ కాకముందు పెట్టుకొన్న పిటిషన్స్ మీరు (ప్రభుత్వం) త్రోసివేశారు వాటిని రెన్యూచేసి, వారికి సహాయం చేయటానికి ప్రయత్నం చేస్తారా?

మిస్టర్ స్పీకర్ —వారు ధరఖాస్తు కేసు పెండింగ్‌లో ఉన్నప్పుడు పెట్టుకొన్నారా?

శ్రీ జి రామారావు —అవునండి కేసు పెండింగ్‌లో ఉన్నప్పుడు పెట్టుకొన్నారు

*Mr Speaker* Please let me know the date of the application

శ్రీమతి టి ఎస్ సదాలక్ష్మి —వారు తమ అప్లికేషన్‌లో డేట్ వేయకుండా- ఫిబ్రవరి, 1963 అని టైప్ చేశారు .

*Mr Speaker* —When was the case disposed of ?

శ్రీమతి టి ఎస్ సదాలక్ష్మి —కోర్టులో కేస్ ఎప్పుడు డిస్‌పోజ్ ఆఫ్ అయినదోగాని- మేము మాత్రం 24-9-1964 న 'మేము ఇవ్వలేమని" పిటిషనర్‌కు ఇన్‌ఫర్మేషన్ పంపించాము

*Mr Speaker* —Application was made in February 1963 and then it was disposed of after one year and six months Naturally the court cannot wait for so long to keep the case pending

శ్రీమతి టి ఎస్ సదాలక్ష్మి —అధ్యక్షా, కోర్టువారు వెయిట్ చేయవలసిన అవసరంలేదు కోర్టుకు ఇదివరకే 150 రూ లు ఇచ్చుకొన్నాము, కోర్టు డెసిషన్ తర్వాత-other party కి మేము ఇంకా కొంత డబ్బు ఇవ్వవలసి ఉన్నదని వారు పెట్టారు, కోర్టులో డెసిషన్ అయిన తర్వాత

*Mr Speaker* Please let me know if you can inform the House as to when the case was disposed of in the court

శ్రీమతి టి ఎస్ సదాలక్ష్మి — ఆ information తెచ్చిపెడతాను

*Mr. Speaker* —When?

శ్రీమతి టి ఎస్ సదాలక్ష్మి—ఎప్పుడు కోర్టులో finalise చేసినారో Court నుంచి ఆ date తెప్పించి నేను House కు inform చేస్తాను

*Mr Speaker* —Your answer was that since the application was made after the case was disposed of no legal aid could be given That was the answer furnished by you Now the simple question will be as to when the application was made and when the case was disposed of And you say, again, you will get the information

శ్రీ ఎమ్ పిచ్చయ్య —On a point of order, Sir, వారికి case ఎప్పుడు dispose అయినదో తెలియకుండా House కు wrong information యివ్వడం సరైనటువంటి విషయమా?

*Mr Speaker* —Where is the point of order? There is no information Without information how can there be any point of order?

శ్రీ తెన్నేటి విశ్వనాథం —మేము డబ్బు కొంత కట్టాము Decision అయిన తరువాత యింకా కట్టవలసి వస్తుంది కాబట్టి application case pending గా ఉన్నప్పుడే వెళ్ళింది అని అందులో నిశ్చయింగా కన్పిస్తున్నది Decision అయిన తరువాత యింకా కట్టాలి అని చదివారు లేకపోతే ఆ sentence మళ్ళీ చదివించండి మేము 350 రూపాయలు కట్టాము తరువాత sentence చదవండి

*Mr Speaker* —That is what the parties say?

శ్రీమతి టి ఎన్ సదాలక్ష్మి —Application అది,

*Sri Tennethi Viswanadham* — Application gives a fact మేము 350 రూపాయలు కట్టాము ఆ తరువాత sentence తమరు వినండి

*Smt T N Sadalakshmi* —" We therefore request your honour to enquire into the case and kindly give us legal assistance and pay the fee we spent i e Rs 350/– and also the fee we have to pay to the other side according to the Decree '

*Sri T K R Sarma* —That is an application that has been put in for the expenditure that has been incurred by the party as a result of that That is the reading——how it reads I do not know what that application exactly means But what it reads now is that they have incurred a particular amount as a result of the proceedings in the court and they want that particular amount to be paid by Government and that there is some more amount that has to be paid to the other party That means actually the application must have been received after the case, atleast at a particular stage

*Sri K Brahmananda Reddy* —That is obvious, Sir, If you say 'under a Decree, that means the case is over It is Decreed

*Sri P Sundarayya* —It may be one court Appeal is there The High Court is there In which case they are speaking, we do not know. Even according to the wording of that if the application was after one court disposed of, then naturally they could give after one court has disposed of and then other things are there So all those details they must know Apart from that in which court this thing was done, whether further appeal was there, all these things have to be enquired into and facts have to be given In any case the hon Member who has put the question, has the knowledge that the case was pending It may not be in a particular court, it may be in appeal that it may be pending All these things have to be taken Into consideration They disposed of after one and a half year after the application was received

*Mr Speaker* —It is not clear from the application, Mr Sundarayya It looks as though the case was disposed of and they were making a request not only for the payment of Rs 350 incurred by them but also towards payment of costs which were awarded to the other side in the Decree Now the question of again asking for legal aid would arise if the party prefers an appeal and the matter is again pending before the appellate court

*Sri K Brahmananda Reddy* —Appeal question అసలు లేనేలేదు.

If you read the petit on it says — "We are poor ... so and so we have been dwelling in these ... so and so

But to our disappointment one Sri Gopin ... Madhusudan Rao of Pedaparti filed a suit in the court of District Munsif ... against 48 families residing in this land Instead of filing a suit against Government who are party in this case as it is under government who originally changed the classification of the land and treated as a government poramboke, the ryot filed a suit against all the 48 families Being illiterate and poor we could not prove our case and we are almost undependent without records relating to government We are all poor harijans having house on this land at present We have no landed property of our own The court ordered the land to belong to the petitioner Sri G Madhusudana Rao We have incurred Rs 350/- towards fee to our pleader and we are also asked to pay cost of the suit to the other side also We therefore request your honour to enquire into the case and kindly give us legal assistance and pay the fee we spent i e Rs 350/-and also the fee we have to pay to the other side according to the Decree "

It is quite obvious, Sir

*Mr Speaker* —Yes, it looks like that

శ్రీ టి నాగిరెడ్డి —ఇంత obvious గా, simple గా ఉన్నది ఒప్పుకో లేము అని చెప్పి ఆ case dispose చేయడానికి ... సంవత్సరం ఎందుకు పట్టింది?

శ్రీమతి టి ఎన్ సదాలక్ష్మి —కలెక్టర్ గారు రెవెన్యూబోర్డుకు పంపించారు Revenue Board లో కూడ వారు detailed గా case disposal అయినా కూడ, యివ్వవచ్చునా యివ్వకూడదా అని పరిశీలించారు దానితో కొంత time పట్టింది

శ్రీ వి శ్రీకృష్ణ —Legal aid కోసం వాళ్ళు pay చేయాల్సినటువంటి amount, case dispose అయిన తరువాత కూడ pending గా ఉండేటట్లయితే payment జరగకుండా, ప్రభుత్వం ఆ assistance యివ్వడానికి rules ఏమైన అడ్డం వస్తున్నాయా? Legal assistance యిచ్చారు case disposal అయింది Lawyer కు fees pay చేయాలి వాళ్ళు application పెట్టారు దానికి existing rules prohibit చేస్తున్నాయా?

శ్రీ కె బ్రహ్మానంద రెడ్డి —విశ్వనాథంగారు ఆ ప్రశ్న వేశారు ఆ point ఆలోచిస్తాము అని వారు సమాధానం చెప్పారు

శ్రీ వి శ్రీకృష్ణ —ముందు ఆలోచిస్తాము అని కాదు ఇప్పుడు rules prohibit చేసినాయా?

శ్రీ కె బ్రహ్మానంద రెడ్డి —Off hand గా చెప్పలేము అనుకోండి Legal aid అనేది when it is in the process ఇప్పుడు అది కూడ ఒక point కావచ్చు, ఒక వేళ decree అయిపోతే డబ్బు కట్టలేకపోతే it will also be legal assistance that point may be examined అది యిదివరకు rules లో లేకపోతే provide చేసుకోడానికి అవకాశం ఉంటుంది ఇప్పుడు యిందులో మనం యిచ్చే assistance కూడ చాల small amount There are thousands and thousands of applications ఇందాక నాగిరెడ్డిగారు చాల కోపంతో సంవత్సర

న్నర పట్టిందిఅన్నారు There are thousands and thousands of applications naturally Poor people పెట్టుకొన్నారు మనకు ఉన్నటువంటి allotment చాల తక్కువ దానిలో కూడ పెద్ద process ఉన్నది Case పెట్టుకొన్న తరువాత కమిటికి పోవాలి కలెక్టర్‌గారు విచారించాలి అర్హుడా, కాడా చూడాలి తతంగం ఎంతో ఉన్నది ఆ point యిది వరకు cover కాకపోయి ఉంటే మనం consider చేయవచ్చు ఆ rule ఉన్నంతవరకు amend చేసుకోవడమా లేదా అనేది చూడాలి

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —గవర్నమెంటు acquire చేసిన land అది గవర్నమెంటు మీద case పార్టీలమీద వేశారు అందువల్ల moral గా గవర్నమెంటుకు బాధ్యత ఉన్నది అందువల్ల reconsider చేసి గవర్నమెంటు తరఫున పోట్లాడినట్లుగా లెక్క కట్టుకొని అదియిచ్చే ప్రయత్నం చేస్తారా?

*Mr Speaker* —I will ask the hon Minister to get this thing examined and see whether government itself can take action against the party who has obtained the Decree and tried to get him evicted

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ —తమరు చెప్పిన దానిని బట్టి యింకొక చిక్కు వస్తుంది వాళ్ళు పార్టీగా గవర్నమెంటు మీద వెయాల్సింది న్యాయంగా గవర్నమెంటు acquire చేసినది గవర్నమెంటు మీద వేసేటట్లయితే strong defence వస్తుందనే భయంతో వీళ్ళమీద వేస్తే నోరెత్తకుండా పోతారు అనే అభిప్రాయం, డబ్బు రాకుండా పోతుందనే అభిప్రాయంతో వేశారు చివరకు వాళ్ళగతి అంతే పట్టింది . Weaker section మీద వచ్చినది గవర్నమెంటు మంచిపనే చేశారు కాని అతనికి Law అనుకూలంగా ఉన్నది అది ఏమైన గవర్నమెంటు consider చేసి యివ్వడానికి ప్రయత్నించడం న్యాయం అని చెపుతున్నాను

*Mr Speaker* —Questions and answeres are over

## WRITTEN ANSWER TO QUESTION

### EYE BANKS IN THE STATE

534—

*431 (4941) Q —*Sri P O Satyanarayana Raju* —Will the hon Minister for Health and Medical be pleased to state

(*a*) whether there are any Eye Banks ex s ing in our State ,

(*b*) if so, the number and names of the Hospitals where they are existing , and

(*c*) the number of patients so far ben fited by the Eye Banks ?

A —

(a) Yes, Sir

(b) One at the Sarojini Devi Hospital, Hyderabad

(c) Fifty (50)

## BUSINESS OF THE HOUSE

శ్రీ ఎ రామచంద్రా రెడ్డి — నేను ప్రశ్నలకు సంబంధించిన ఒక serious సమస్య మీ దృష్టికి తేదలచాను అసెంబ్లీ rules ప్రకారం 28 రోజుల ముందుగా ప్రశ్నలు పంపాలని ఉన్నది నేను దాదాపు రెండు మాసాల క్రిందట 160 ప్రశ్నలు పంపించాను Assistant Secretary గారి చేతికి యిచ్చి నేను చెప్పాను ప్రతిసారి నేను ప్రశ్నలు పంపుతూఉంటే rule 58 క్రింద disallow అని, అదే rule క్రింద your name is added to so and so question అని ఈ విధంగా కట్టలు కట్టలు పంపించారు నేను 160 ప్రశ్నలు పంపిస్తే యీ రోజున ఒక్క ప్రశ్నకూడా రాలేదు 7 ప్రశ్నలకు స్పీకరుగారు అంగీకరించారని, డిపార్టుమెంటుకు పంపించామని వచ్చింది ఈ విధంగా జరుగుతూవుంటే మేము పంపించే ప్రశ్నలకు విలువ ఏముంటుందని అడుగుతున్నాను ఇంక మేము ఎవరికి చెప్పుకోవాలి! దీనిని గూర్చి ఆలోచించవలసింది మీ దృష్టికి తీసుకువస్తున్నాను

మిస్టర్ స్పీకర్ — మీరు 160 ప్రశ్నలు పంపించామన్నారు ఎన్నింటికి reply వచ్చింది

శ్రీ ఎ రామచంద్రా రెడ్డి — 7 ప్రశ్నలు allow చేస్తున్నామని, డిపార్టుమెంటుకు పంపించామని 60 ప్రశ్నలు disallow చేశామని అని అంటూ— 58 ప్రశ్నలకు సంబంధించి your name is added to such and such questions అని అన్నారు 60 ప్రశ్నలు ఒక రూలుక్రింద disallow చేశామని, అదే రూలుక్రింద 58 ప్రశ్నలకు సంబంధించి name add చేస్తున్నాం అనడం ఏమిటి?

మిస్టర్ స్పీకర్ — మీరు పంపించిన విధంగానే యితరులు కూడా ప్రశ్నలు పంపించి వుండవచ్చు కొంతమంది నలుగురుగాని, ఆరుగురుగాని, పదిమందిగాని ఒకే విషయాన్ని గురించి ప్రశ్న వేసినప్పుడు దానిని ఒక ప్రశ్నగా వారందరి పేర్ల మీద తీసుకోవడం జరుగుతూ వుంటుంది

శ్రీ ఎ రామచంద్రా రెడ్డి — నేను స్పెసిఫిక్‌గా కొన్ని ప్రశ్నలు పంపినప్పుడు కొన్నింటిని disallow చేశామనడం ఏమిటి, అదే రూలు క్రింద కొన్నింటికి నా name add చేశామనడం ఏమిటి దీనిని పరిశీలించవలసిందిగా మీ దృష్టికి తీసుకువస్తున్నాను

మిస్టర్ స్పీకర్ — మీరు పంపినట్లుగానే ఇంకా కొంతమంది సభ్యులు ప్రశ్నలు పంపించి వుంటారు అందువలన వాటికి మీ పేరుకూడా చేరుస్తూ మీకా విధంగా తెలియపరచి వుంటారు ఉదాహరణకు ఫ్లడ్ డామేజి విషయం తీసుకోండి దానిపై చాలామంది సభ్యులు ప్రశ్నలు పంపారు

I have disallowed all these questions – all the hundred questions sent by the hon Members thinking that we may not do full justice during question hour to a subject like that So I have proposed to allot one full day for discussion on flood damage I have asked the Government also to be ready with full information Such a thing cannot be discussed in half an-hour. That is why I have disallowed all the questions.

శ్రీ పి రాజగోపాలనాయుడు — అధ్యక్షా, క్వశ్చన్స్ పంపించిన తరువాత, అడ్మిట్ కావడంలో లేట్ అవుతున్నది అడ్మిట్ అయిన తరువాత కూడా రెండు మూడు నెలలు ఆలస్యము అవుతున్నది అడ్మిట్ అయిన తర్వాత పదహారు రోజులలో సమాచారం రావలయునని వున్నది కాని రెండు మూడు నెలలు కూడా అవుతున్నది ఈ విధంగా కావడం వలన ఒక్కొక్క ప్రశ్నకు ఏడెనిమిది నెలలు సమయం తీసుకుంటున్నది కనుక, అడ్మిట్ చేశారో, లేదో వెంటనే తెలియజేస్తే బాగుంటుంది అడ్మిట్ అయినట్లయితే త్వరగా సమాచారం తెప్పించి అందజేయడానికి ప్రయత్నిస్తే బాగుంటుంది ఈ విషయాన్ని పరిశీలించవలసినదిగా మనవి జేస్తున్నాను

*Mr Speaker* — You please discuss in my Chambers I cannot tell you all these things openly in the House and it is not proper also to do so

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —దీనిపై one day discussion కొరకు Government కు వ్రాశాము అన్నారు గవర్నమెంటు agree అయినదా, అయితే ఎప్పుడు పెడతారు?

*Mr Speaker* — I have written to the Government to allot one day I asked the Government to get full information in that matter

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —చాలా సంతోషం గవర్నమెంటుతో కలిసి మాట్లాడి ఎప్పుడు ఏర్పాటుచేస్తారో తెలియజెయవలసిందిగా కోరుతున్నాను

*Mr Speaker* — I will consult the Business Advisory Committee and fix the date on which we should take up

## OBITUARY CONDOLENCE RESOLUTIONS

### re THE DEMISE OF SRI KUDUPUDI SURYANARAYANA, M L A

*Sri K Brahmananda Reddy* —Sir, I beg to move the following Resolution

"That this House places on record its deep sense of sorrow at the demise of Sri Kudupudi Suryanarayana Member, Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family

*Mr Speaker* — Resolution moved

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — అధ్యక్షా, శ్రీ కుడుపూడి సూర్యనారాయణ గారికి సుమారు అరవై రెండు సంవత్సరాల వయస్సు వారు అమలాపురం ప్రాంతంలో అనేక సంస్థలలో పనిచేశారు బాక్‌వర్డ్ క్లాస్ అసోసియేషన్ కానివ్వండి గీత పారిశ్రామిక సంఘం కానివ్వండి, ఇంకా అనేక యితర వర్గాలయొక్క అభివృద్ధికై వారు చాలా సంవత్సరాలనుంచి పాటుపడ్డారు వారు 1952 లో శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పుగోదావరి లోకల్ బాడీస్ కాన్‌స్టిట్యూయన్సీ నుండి లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు కూడా ఎలెక్ట్ అయ్యారు

కొంతకాలం అమలాపురం మునిసిపల్ చైర్మన్‌గా వున్నారు అమలాపురం మునిసిపాలిటీ కాకముందు పంచాయితీ బోర్డు అధ్యక్షుడుగా వున్నారు మనలో యిక్కడ యిండిపెండెంట్ సభ్యుడుగా వున్నారు సహృదయులు, చాలా నెమ్మదైన మనిషి, మితభాషి సభ్యులందరితో చాలా బాగా కలిసిమెలిసి వుండేవారు వారికి యిద్దరు కుమారులు అందులో మొదటి కుమారుడు మన గవర్నమెంటు సర్వీసులో డి యస్ పి గా పనిచేస్తున్నారు వారిపేరు గోపాలకృష్ణగోఖలే వారి అకాలమరణం తూర్పుగోదావరి జిల్లాలో, అందులోను ముఖ్యంగా అమలాపురం ప్రాంతానికి తీరని నష్టం సభ్యులందరూ ఏకగ్రీవంగా యీ సానుభూతి తీర్మానమును ఆమోదించవలసినదిగా ప్రార్థిస్తున్నాను

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు — అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానమును మా పార్టీ తరఫున బలబరుస్తున్నాము ఇటీవలనే ఒక సందర్భములో శ్రీ సూర్యనారాయణగారిని కలుసుకొని మాట్లాడడం జరిగింది అన్ని పార్టీలతోను కలిసిమెలిసి అందరితోనూ సహకరిస్తూ, అన్ని పార్టీల సహకారమును తీసుకుంటూ వుండేవారాయన వారి అకాల మరణమునకు మా పార్టీ తరఫున విచారాన్ని వెలిబుచ్చుతూ వారి కుటుంబానికి మా సానుభూతిని తెలియపరుస్తున్నాము

శ్రీ పి సుందరయ్య — అధ్యక్షా, శ్రీ కుడుపూడి సూర్యనారాయణగారితో యీ శాసనసభలోను అంతకుముందు ఆ జిల్లాలోను చాలా సందర్భాలలో కలుసుకోనడం, కలిసి పనిచెయ్యడం జరిగింది వారు ప్రధానంగా వెనుకబడిన ప్రజలకు, పేదప్రజల అభివృద్ధికొరకు పనిచేసి వారియొక్క ప్రేమ ఆదరాభిమానములు పొంది నాయకులుగా వుంటూ వచ్చారు వారియొక్క అకాల మరణమునకు మా పార్టీ సానుభూతి తెలియజేస్తున్నది ఈ తీర్మానంతో ఏకీభవిస్తున్నాము

శ్రీ జి లచ్చన్న — అధ్యక్షా, కుడుపూడి సూర్యనారాయణగారితో పరిచయం, మన సభానాయకులు చెప్పినట్లుగా, 52 లో వారు స్థానిక సంస్థల తరఫున కౌన్సిల్‌కు పోటీ చేస్తూండగా ప్రప్రథమముగా జరిగినది. ఆ తరువాత ఎంతో సన్నిహితముగా రావడం జరిగింది ముఖ్యంగా వారు సెట్టి బలిజ సంఘమునకు, ట్రస్టు నిధికి కార్యదర్శిగా వుంటూ కాకినాడలో సెట్టి బలిజ పేదవిద్యార్థుల హాస్టల్ నిర్వహిస్తూ వచ్చారు ఎంతోమంది సెట్టి బలిజ పేదవిద్యార్థులు వారి సహకారముతో పట్టభద్రులై సంఘములో గౌరవ మర్యాదలు పొందే జీవనమును సాగిస్తూ వచ్చే అవకాశము కలిగినది వారు మితభాషి కాని, చాలా పట్టుదల కలిగినవారు ఒక మాట అంటే దానికి చివరివరకు నిలబడి, దానిని సాధించాలనే పట్టుదలతో వుండే వ్యక్తి తూర్పు గోదావరి జిల్లాలోనేగాక పశ్చిమ గోదావరి జిల్లాలోకూడా స్వాతంత్ర్యము రాకముందు, కాంగ్రెసు మంత్రివర్గము ఏర్పడకముందు అయితేనేమి, జస్టిస్ పార్టీ కాలములో నయితేనేమి వారు ఏ పార్టీలోనూ చేరకుండా వెనుకబడిన తరగతులవారికి చెందినవాడిగానే వుంటానని ఆ దీక్షతో వారికి నాయకులుగా వుంటూ వచ్చారు తూర్పుగోదావరి జిల్లాలోగాని, పశ్చిమ గోదావరి జిల్లాలోగాని ఎవరు ఏ రాజకీయ కార్యక్రమము నడిపించవలయునన్నా

సూర్యనారాయణగారితో సంప్రదించి పని చేయాలి అనే ఒక ప్రత్యేకమైన వ్యక్తిత్వమును సృష్టించుకున్న వ్యక్తి ఆయన. అటువంటి వ్యక్తి మరణించడం వెనుకబడిన తరగతి ఉద్యమానికి ఆ జిల్లాకు తీరనిలోటు అని తెలియచేస్తూ సభా నాయకులు ప్రవేశపెట్టిన తీర్మానముతో మా పార్టీ పూర్తిగా ఏకీభవిస్తున్నదని మనవిచేస్తున్నాను.

శ్రీ సి. బాలిరెడ్డి — అధ్యక్షా, శ్రీ సూర్యనారాయణగారి మరణమునకు మన సభా నాయకులు ప్రవేశపెట్టిన సానుభూతి తీర్మానమును హృదయపూర్వకముగా బలపరుస్తూ మా పార్టీతరఫునకూడా వారి ఆత్మకు శాంతి కలుగుగాక అని ప్రార్థిస్తున్నాము.

శ్రీ తెన్నేటి విశ్వనాథం — అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానము, వారు చెప్పిన మాటలు, మిగిలిన పార్టీ నాయకులు చెప్పిన మాటల తరువాత నేను ప్రత్యేకంగా చెప్పవలసినది ఏమి లేదు. ఆయన ముఖ్యంగా చాలా పట్టుదలగల మనిషి. పార్టీకి బలంగా వుండేవారు. మాటలు తక్కువ అయినప్పటికి కష్టపడి పనిచేయడం వారియొక్క లక్ష్యం. లచ్చన్నగారు చెప్పినట్లుగా ఆ ప్రాంతములో వారి సహాయంలేనిదే ప్రజారంగములో ఏ కార్యం నడపించవలయునన్నా చాలాకష్టంగా వుండేది. ఈ మధ్యన కొంతకాలంతప్ప ఆయన 1952నుంచి లెజిసేటివ్ వున్నారు. ఆయనకు రక్తపోటు జబ్బు వచ్చి రెండేళ్లు బాధపెట్టింది, లేకపోతే ఇంకా ఎక్కువగా కలివిడిగా సభలో వుండవలసిన మనిషే ఆయన. ఇటువంటి సమయంలో మా సంపూర్ణమైన, సానుభూతి తెలియజేస్తున్నాము.

శ్రీ ఎస్. ఆర్. దాట్ల (అత్తిలి) — అధ్యక్షా, 1938 లో తాటిబెల్లం పారిశ్రామిక సంఘాలు పని చేయడం ప్రారంభించినప్పటినుంచీ కుడిపూడి సూర్యనారాయణ గారితో నాకు పరిచయం వున్నది. అందులో, గత నాలుగైదు సంవత్సరాలనుంచి గీత కార్మిక సంఘాలలో కలిసి పనిచేయడం జరిగింది. వారు 1938 నుంచీకూడ యీ ఉద్యమాన్ని నడుపుతూ మాబోటివారికి సలహాలివ్వడం జరిగింది. ఆంధ్రప్రదేశ గీత కార్మిక సంఘం తరఫున వారికుటుంబానికి విచారం తెలియజేస్తూ సభానాయకులు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య,— అధ్యక్షా, శ్రీ కుడిపూడి సూర్యనారాయణగారు ప్రథమంగా 1952 లో మదరాసులో యు. డి. ఎఫ్. లో వుండడం తటస్థించింది. ఈ మధ్యన అదనపు శిస్తు వ్యవహారాల్లో, ప్రజాహిత చర్యలలో వారు కలిసి వుండినారు. విద్యా విషయంలో చాలా కృషి చేశారు. వారు చనిపోయారని తెలిసినప్పుడు చాలా బాధవేసింది. ముఖ్యమంత్రిగారి సెంటిమెంట్సుతో నేనుకూడ యీ తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ — ముఖ్యమంత్రిగారు, ప్రతిపక్షనాయకులు, ఇతర గౌరవ సభ్యులు చెప్పిన విషయాలతో నేను సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాను. సూర్యనారాయణగారి జీవిత చరిత్ర చూస్తే వారు సుమారు 20-30 సంవత్సరాల నుంచి ఏదో ఒక హోదాలో వుంటూ ప్రజా సేవ చేసినట్లు కనబడుతోంది, వీరు

ముఖ్యంగా వెనుకబడిన జాతుల అభివృద్ధికి చాలా తీవ్రమైన కృషి చేసినట్లు అగుపడుతోంది నాకు వారు కొంతవరకు తెలుసు, చాలా మితభాషి, శాంత స్వభావులు కేవలం మనం పలకరిస్తే తప్ప ఆయన మాట్లాడేవారు కాదు వారు ఏదైనా ఎప్పుడూ పట్టుదలతో చేస్తూ వచ్చారు వారి మరణం వల్ల ముఖ్యంగా వెనుకబడిన జాతులకు తీరని నష్టం కలిగిందని నేను భావిస్తున్నాను వారి గౌరవార్థం గౌరవ సభ్యులందరూ ఒక నిమిషం నిలబడవలసిందని కోరుతున్నాను

The question is

"That this House places on record its deep sense of sorrow at the demise of Sri Kudupudi Suryanarayana, Member, Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

The motion was adopted nem con all the members standing

## re THE DEMISE OF SRI M KONDAL REDDY A FORMER MEMBER OF THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

*Sri K Brahmananda Reddy* —Sir I beg to move the following Resolution

"That this House places on record its deep sense of sorrow at the demise of Sri M Kondal Reddy, a former member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family"

*Mr Speaker* —Resolution moved

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — కొండలరెడ్డిగారు ఆంధ్రప్రదేశ అవతరణ సమయంలో యిక్కడ శాసనసభలో సభ్యులుగా వున్నారు మనందరికి కొద్దికాలం పాటు వారి పరిచయభాగ్యం కలిగింది కొంచెం గంభీరంగానే వుండేవాడు మనిషి, పెద్ద ఆడంబరం, చీకాకుగికాకు లేకుండా ఆయనకు అనేక భాషలలో ప్రవేశం వుంది ఏడో లాంగ్వేజెస్, సోషల్ ఆర్గనైజేషన్స్ చాలా చేశారు గ్రామరక్షసమితి అని 1944లో స్థాపించారు మోరల్ అండ్ స్పిరిట్యువల్ ఎడ్యుకేషన్ ప్రచారంచేశారు 47-48 లో డిటెన్షన్‌లో కూడ వున్నవారు ఇక్కడ చర్చలలో అనేక సమయాలలో పాల్గొని ఒక ప్రోగ్రెసివ్ అవుట్‌లుక్ డిస్‌ప్లే చేసిన స్నేహితుడని మనవి చెస్తున్నాను చాలా చిన్న వయస్సులోనే పోయారు వారు 1911 లో జన్మించారు విరోధాల కారణంవల్లనో, ఏ కారణంవల్లనో కాని కొంతమంది వారిని ఆగస్టు 16వ తేదిన చంపడం జరిగింది వారిది అకాల మరణం నేను యీ సానుభూతి తీర్మానాన్ని ప్రవేశపెడుతున్నాను, ఏకగ్రీవంగా ఆమోదించాలని ప్రార్థిస్తున్నాను

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వరులు — ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ వారు వ్యక్తం చేసిన అభిప్రాయాలన్నిటితో ఏకీభవిస్తూ వారి మరణానికి విచారం తెలుపుతూ, వారి కుటుంబానికి మా పార్టీతరపున సానుభూతి తెలియజేస్తున్నాను

శ్రీ పి సుందరయ్య — శ్రీ కొండలరెడ్డిగారు తెలంగాణాలో ప్రజా ఉద్యమాలలో పాల్గొంటూ 52 లో అసెంబ్లీకి ఎన్నుకోబడినవారు మిగిలిన అనేక గుణగణాల గురించి ఎక్కువ పరిచయం వున్నావారు చెప్పవచ్చు కాని నాకు ప్రత్యేకంగా వారినిగురించి జ్ఞాపకం వున్న విషయం చెబుతున్నాను ఆంధ్రప్రదేశ్ నిర్మాణం కోసం శాసనసభలో చర్చలు జరుగుతున్నప్పుడు ఇది పనికిరాదనే వాదనలు ఖండిస్తూ సరైన వాదనలతో ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు చేయడానికి గట్టిగా కృషి చేసినవారిలో వారొకరు వారి ఆకస్మిక మరణానికి మా పార్టీతరపున సానుభూతి తెలియజెస్తూ యీ తీర్మానంతో ఏకీభవిస్తున్నాను

శ్రీ జి లచ్చన్న — శ్రీ కొండలరెడ్డిగారి అకాలమరణం పట్ల సభా నాయకులు ప్రవేశపెట్టిన సానుభూతి తీర్మానాన్ని మా పార్టీ తరపున హృదయ పూర్వకంగా బలపరుస్తూ వారి ఆత్మకు శాంతి కలుగజేయవలెనని భగవంతుని కోరుతున్నాను

శ్రీ సి బాలిరెడ్డి — శ్రీ కొండలరెడ్డిగారి అకాల మరణానికి మా పార్టీ తరఫున సానుభూతి తెలియజేస్తూ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానంతో ఏకీభవిస్తూ వారి ఆత్మకు శాంతి కలుగుగాక అని ప్రార్థిస్తున్నాను

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — అధ్యక్షా, కొండలరెడ్డిగారు ఒక సమావేశంలోమాత్రమే యీ అసెంబ్లీలో వుండడం జరిగింది ఆ తరువాత, తెలంగాణాలో జనరల్ ఎలక్షనులు రావడం జరిగింది, ఆయన రాజకీయ సేవాధురంధరుడే కాకుండ—సాహిత్యం విషయంలోకూడ ఎక్కువ ఉత్సాహంతో పని చేశారు మొట్ట మొదట ఆంధ్ర సారస్వత పరిషత్తు మహాసభ మంచిర్యాలలో జరిగినప్పుడు వారికి, నాకు పరిచయం ఏర్పడింది ఆ మనిషిది నిండు విగ్రహం వారి గడ్డం—వారిది సౌంమ్యైన విగ్రహం, వారికి 5—6 భాషలు అనర్గళంగా వచ్చు ఆయన సేవాతృష్ణతో జనాన్ని ముందుకు తీసుకుపోగలిగిన మనిషి హత్యకావింపబడడం చాల విషాదకరమైన విషయం వారి మరణానికి సానుభూతి తెలియజేస్తున్నాను

శ్రీ పి వి నరసింహారావు — అధ్యక్షా, గత హైదరాబాదు శాసనసభలో శ్రీ కొండలరెడ్డిగారు చాలా ప్రముఖులు అయనను ఎరుగనివారు లేరు ఆ కాలంలో పత్రికలలో ఆయనపేరు లేని రోజుకూడ లేదనుకుంటాను ఆనాడు పత్రికా విలేఖరులకు, ప్రజలకు కూడ ఆయనను గురించి చాలామంచి అభిప్రాయం వుండేది ముఖ్యంగా ప్రజా సమస్యలలో, ప్రజాహిత కార్యములలో ఆయన ఎప్పుడూ ముందు వుండేవాడు, వెనుక ఎన్నడూ వుండలేదు 30 సంవత్సరాలుగా ప్రజాసేవ చేశారు ఆర్య సమాజంలో నేమి, సాహిత్య క్షేత్రంలో నేమి, రాజకీయ క్షేత్రంలో నేమి—ఆయన రాజకీయాలలోకి రావడం, అసెంబ్లీకి ఎన్నిక కావడం యాదృచ్ఛకంగా జరిగింది ఆయనకు వచ్చిన సామెతలు, లోకోక్తులు వచ్చినవారు నాకు చాలా తక్కువమంది కనిపించారు ప్లాటుఫారంమీద ఆయన ఎక్కితే ఎటువంటి ఆడియన్సు నైనా

తలూగించ గలిగిన వ్యక్తిత్వం కలిగినవారు ఎంత ధీరుడు అంటె ప్రపంచం అంతా దండెత్తి వచ్చినా చలించని ధీరుడు అటువంటివారు కావడం వల్లనే స్థానికమైన విరోధాలవల్ల అయితే ఈనాడు ఆ విధంగా చంపబడడం జరిగింది అంతగా శత్రువులుకూడా ఉన్నమనిషి కాదు పట్టుదలగా ఉండడం వల్ల, తాను నిజంఅనుకున్న కార్యక్రమాన్ని ఎవరు ఏమి అన్నా ఎన్ని అడ్డంకులు ఉన్నా ముందుకు పోయేవారు కనుకనే ఈ ట్రాజెడీ ఈనాడు సంభవించింది ఆయన తెలిసినవారు కరీంనగర్ జిల్లాలోనే తెలంగాణాలోను చాలా మంది ఉన్నారు ఆయన పోవడం అతెలాబాము, కరీంనగర్ జిల్లాలకు తీరని లోటు అని భావిస్తున్నాను ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను

మిస్టర్ స్పీకర్ - ముఖ్యమంత్రిగారు, ప్రతిపక్షనాయకులు చెప్పిన విషయాలతో నేను సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాను కొండలరెడ్డిగారితో నాకు పరిచయం లేకకాదు, కొన్నిమాసాలక్రిందట వీరిహత్యను గురించి పేపరులో చదివాను వారు రైల్వేస్టేషన్ దిగి పోయేటప్పుడు కొంతమంది హంతకులు వారిపైపడి హత్య చేసినట్లు విన్నాను వారి జీవితచరిత్ర చూస్తే పలుభాషలలో ప్రవీణులుగా ఉన్నట్లు కనబడుతుంది అంతేకాదు, వేదాంతిగా కూడా ఉన్నట్లు తెలుస్తుంది చాలా రంగాలలో ప్రజాసేవ చేసినట్లు కనబడుతుంది ఇటువంటి ప్రజాసేవకులు ౬౦ సంవత్సరాలలోనే హత్యకు గురిఅయి మరణించినందుకు నేనుకూడా చాలా విచారపడుతున్నాను ఈ సందర్భంలో మరొక విషయం గురించి ప్రస్తావించదలచుకొన్నాను కాని భావ్యంకాదనే అభిప్రాయంతో విరమించుకొంటున్నాను గౌరవ సభ్యులందరు ఒక నిమిషంపాటు నిలబడాలని కోరుతున్నాను

The question is

"That this House places on record its deep sense of sorrow at the demise of Sri M Kondal Reddy, a former member of the Andhra Pradesh Legislative Assembly and conveyes its deep sense of sympathy to the members of the bereaved family"

The resolution was adopted Nem con all the members standing for a minute

## ANNOUNCEMENT

### re THE ARREST, DETENTION AND RELEASE OF ELEVEN MEMBERS OF THE ASSEMBLY

*Mr Speaker* —I have received complete reports about the arrest, detention and release of the following

1. Sri T Potharaju
2. ,, S R. Datla
3. ,, K B. Narasappa
4. ,, T Nagi Reddy
5. ,, K Nagayya.

6 Sri P Koteswararao

7 ,, Pillalamarri Venkateswarlu

8 Smt A Kamala Devi

9 ,, Ananda Devi

10 Sri Sultan Salauddin Owaisi

11 ,, Poola Subbayya

Full information will be placed on the table of the House after receipt

There is one matter in which Mr S Vemayya has given notice under Rule 74 calling the attention of the Minister for Medical and Public Health regarding the death of Sri Dharmaraju one of the persons in the Mental Hospital, Visakhapatnam on 19 10 1964

## CALLING ATTENTION TO A MATTER OF URGENT PUBLIC IMPORTANCE

## *re* THE DEATH OF SRI DHARMARAJU, ONE OF THE PERSONS IN THE MENTAL HOSPITAL, VISAKHAPATNAM ON 19—10—1964

శ్రీ ఎస్ వేమయ్య —అధ్యక్షా, విశాఖపట్టణం పిచ్చి ఆసుపత్రిలో చాలా ఘోరమైన హత్య జరిగింది పత్రికాముఖంగా తెలిసిన విషయాలనుబట్టి చూస్తే, 37 మందిని ఒకే గదిలో పెట్టి ఒక తాళం వేసినట్లు ఆ సందర్భంలో ఈ రోగులందరు ఒకరినొకరు కొట్టుకోడం జరిగిందని ఈ విధంగా చివరకు అయినవిని తెలుస్తోంది 37 మందిని ఒకే గదిలో ఎందుకు బంధించారు వేరువేరుగా వసతులు వారికి కలుగజేయడానికి ఎందుకు బాధ్యత తీసుకోలేదు అనేది చెప్పవలసిఉంది ధర్మరాజు అనే వ్యక్తి తెల్లవారకుండా చచ్చి రక్తపు మడుగులో ఉన్నట్లు తెలుస్తోంది బాధ్యతా రహితంగా జరిగినదానిపై దర్యాప్తు చేస్తారా ? ఏ చర్యలు తీసుకున్నారు ? ఇటువంటి హత్యలు మన ఆసుపత్రులలో జరుగకుండా చేయడానికి ఏమి చర్యలు తీసుకొన్నారు? ఈ విషయాలన్నీ మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను ఇకమీదట ఇటువంటివి జరగకుండా ఏమి చేసారని మంత్రిగారిని అడుగుతూ ఈ విషయం వారిదృష్టికి తెస్తున్నాను

Sri Y Sivarama Prasad Speaker Sir, the sanctioned bed strength of the Mental Hospital, Waltair is 300 but at present there are 334 patients which is more than the sanctioned strength A patient by name Shri A Dharma Raju was admitted into the hospital on 4-5-1964 for treatment of mental deficiency He was 18 years old Patients in this hospital are accommodated in the cottages built for the purpose Accordingly Shri A Dharma Raju along with 36 other patients were kept in the cottage which is 335 feet by 17½ feet with four doors, and 10 windows with iron bars and 12 ventilators Facilities like electric lamp and lavatory are provided inside the cottage and water pots for drinking are kept outside which the night watchman supplies to the patients These cottages are meant for Mental patients to be

accommodated and also locked up during night as per rules The patients under lock up are being checked up by hourly rounds by night watchman and nurse on duty On 19-10 1964 the evening lock up of the cottages where mental patients were lodged was done as usual by the night attendants at 5 00 P M

Similar number of mental patients were also accommodated in other cottages Since one of the cottages was taken up for repairs by the Public Works Department, a few days back, the patients in that cottage had to be adjusted in other cottages

During the unlocking time of patients in the early hours of 20-10 1964 at 5 A M , the above patient named Shri A Dharma Raju was found dead and the time of death is not known, it may probably be between 3 and 4 A M , on 20-10-1964 The matter was reported to the Resident Medical Officer who went and examined the body On receipt of the information the Superintendent of the Mental Hospital Waltair proceeded immediately to the scene and found that Sri A Dharma Raju was lying dead with broken left elbow with the bone protruding Immediately the matter was reported to the police for investigation The police came to the scene and took up the case which is under enquiry The body was sent to the King George Hospital, Visakhapatnam for postmortem examination The death of the said patient was due to shock and haemorrhage obviously caused by the injury

No member of staff is suspected to have injured or killed the patient It is the result of assault of some of his fellow mental patient or patients in the cottage during the night Since almost all of them are chronic mental patients, they are not in a position to tell about the incident or appreciate the situation An impulsive act by mental patients is not unknown

Necessary Departmental enquiry is being conducted as to the circumstances under which the said patient died in the cottage and appropriate action will be taken after due enquiry

Meanwhile the two attendants on night duty designated as Night Watchmen whose duty it is to make regular rounds and to watch the patients every hour are placed under suspension for negligence of duty, pending further enquiry Enquiry is also going on against the staff nurse on night duty

(*Mr Deputy Speaker in the Chair*)

## BUSINESS OF THE HOUSE

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — అధ్యక్షా, హైకోర్టుకి శాసనసభకి వైరుధ్యం సందర్భంలోను సుప్రీంకోర్టు యిచ్చిన జడ్జిమెంటు శాసనసభ హక్కులకు నష్టం గలిగిస్తున్నదా అనే విషయం పరిశీలించడానికి లంకాబు శాసనసభవారు ఒక కమిటీని వేశారు. U P. వారు ఒక కమిటీని వేసి విచారణచేశారు. మన ప్రభుత్వం ఏమి ఆలోచిస్తున్నదని ఒక Call attention notice యిచ్చాను అది ఈ రోజున రావలసినదని అడిగాను అది ఏమిఅయినదో తెలవిస్తారా,

[illegible] — [illegible]. I will get it examined.

## PAPERS LAID ON THE TABLE

### AMENDMENTS TO THE ANDHRA PRADESH PUBLIC SERVICE COMMISSION REGULATIONS, 1963

1 *Sri K Brahmananda Reddy* —I beg to lay on the Table a copy of Notification issued with G O Ms No 905, General Administration (Services A) dated 6-8-1964 making an amendment to the Andhra Pradesh Public Service Commission Regulations, 1963 in accordance with clause (5) of Article 320 of the Constitution

2 *Sri K Brahmananda Reddy* —I beg to lay on the Table a copy of Notification issued with G O Ms No 931, General Administration (Services-A) dated 11-8-1964 making an amendment to the Andhra Pradesh Public Service Commission Regulations, 1963 in accordance with clause (5) of Article 320 of the Constitution

3 *Sri K Brahmananda Reddy* — I beg to lay on the Table a copy of Notification issued with G O Ms No 1013, General Administration (Services-A) dated 5-9-1964 making an amendment to the Andhra Pradesh Public Service Commission Regulations, 1963 in accordance with clause (5) of Article 320 of the Constitution

### AMENDMENT TO RULE 10 OF A P (TELANGANA AREA) STATE AID OF (SMALL SCALE AND INDUSTRIES) INDUSTRIES RULES, 1956

4 *Dr M Channa Reddy* —I beg to lay on the Table a copy of the amendment to Rule 10 of Andhra Pradesh (Telangana Area) State Aid to (Small Scale and Cottage) Industries Rules 1956 made in exercise of the powers conferred by clause (1) of sub-section (2) of Section 23 of the Andhra Pradesh (Telangana Area) State Aid to (Small Scale and Cottage) Industries Act, and notified at page 2249 of Part-I of the Andhra Pradesh Gazette dated the 2nd July, 1964 as required by the Second Proviso to sub section (2) of the said Section 23

### RULES MADE UNDER THE ANDHRA PRADESH PANCHAYAT SAMITHIES AND ZILLA PARISHADS ACT 1959

5 *Dr M. N Laxminarsaiah* —I beg to lay on the Table under sub-section (2) of section 69 of the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads Act, 1959 a copy each of the following Notification with which certain rules made under sub-

section (1) of section 69 of the said Act, have been published in the Gazette

| Reference to the G O and date with which notifications have been published in the Gazette | | Reference to the Gazette and date |
|---|---|---|
| 1 | | 2 |
| 1 | G O Ms No 546, Panchayati Raj (Establishment III) Department dated the 21st May, 1964 | Rules Supplement to Part VII dated the 11th June, 1964 |
| 2 | G O Ms No 548, Panchayati Raj (Samiti III) dated 22-5-'64 | Rules Supplement to part VII dated 11-6-1964 |
| 3 | G O Ms No 591, Panchayati Raj (Establishment II) dated 23 6 64 | Rules Supplement to part VII dated 25 6-1964 |
| 4 | G O Ms No 665, Panchayati Raj (Accounts IV) dated 23-6-64 | Rules Supplement to part VII dated 9 7-64 |
| 5 | G O Ms No 689, Panchayati Raj (Accounts IV) dated 28-6-64 | Rules Supplement to part VII dated 9-7-1964 |
| 6 | G O Ms No 699, Panchayati Raj (Samithi III) dated 1 7-1964 | Rules Supplement to part VII dated the 23rd July, 1964 |

## AMENDMENT TO THE A P GRAMA PANCHAYATS (CONDUCT OF ELECTIONS) RULES, 1964.

6 *Dr M N Laxminarsiah, Minister for Panchayati Raj* -I beg to lay on the Table under sub-section (5) of section 217 of the Andhra Pradesh Gram Panchayats Act 1964, a copy of the amendment made to the Andhra Pradesh Gram Panchayats (Conduct of Elections) Rules, 1964 G O Ms No 590 P R, dated 30-5-64 and published in the Rules Supplement to Part VII, Extraordinary of the Andhra Pradesh Gazette, dated 31-5-1964

## G O Ms No 645, P R DATED 18-6 64 UNDER A P GRAM PANCHAYATS ACT, 1964

7 *Dr M N Laxminarsiah, Minister for Panchayati Raj* —I beg to lay on the Table a copy of the orders issued in G O Ms No 645, P R, dated 18-6-64 published in the Andhra Pradesh Gazette, Part VII Extraordinary dated 19-6-64 as required under sub section (2) of section 237 of the Andhra Pradesh Gram Panchayats Act, 1964

## RULES MADE UNDER THE HYDERABAD MUNICIPAL CORPORATIONS ACT, 1955.

8 *Sri Alapati Venkatramiah, Minister for Municipal Administration*:—I beg to lay on the Table a copy of the Rules regulating the appointment and payment of fees to the Counsels engaged by the Municipal Corporation, Hyderabad framed under sub-section (1) of section 585 of the Hyderabad Municipal Corporations Act, 1955 (Hyderabad Act II of 1956) as required under sub-section (3) of section 585 of the said Act.

*Mr. Deputy Speaker* :—Papers laid on the Table.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —శాసనసభ వేదిక మీద పెట్టిన వాటిపై చర్చించడానికి సభ్యులకు అధికారం వుంది నోటీసు యిచ్చాను కంటిన్యూ అవుతూంది చర్చకు అవకాశం లేకుండాపోతే formal గా దానికి ఏర్పాటు చేయకపోతే అవకాశాలు నష్టపడతాయని మరొకసారి తమ దృష్టికి తెస్తున్నాను

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ —అన్ని నోటిఫికేషన్సుపైననా ?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —వాటికి amendments కూడా యివ్వవచ్చును చర్చ చేయడానికి నోటీసు యిచ్చాము కనుక ప్రతికేఉంటుంది

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ —దానితోపాటు ఇదికూడా వస్తుంది

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —రూల్సుప్రకారం 14 రోజులలోపల నోటీసుయిస్తే చర్చ చేయాలి మేము నోటీసు యిచ్చినా చర్చకు రావడంలేదు నోటీసు యిచ్చినా ఉపయోగం లేకుండా ఉంది మా హక్కులను రక్షించవలసినదిగా కోరుతున్నాను

*Mr Deputy Speaker* —We will examine it

శ్రీ పి రాజగోపాలనాయుడు —ఒకటిన్నర సంవత్సరాలక్రితం నోటీసు యిచ్చాము అవి చర్చకు రావడంలేదు ఈ సెషనులోనైనా వచ్చేటట్లు చూస్తారా ?

*Mr Deputy Speaker* —We will examine it

## PRESENTATION OF THE REPORT OF THE REGIONAL COMMITTEE ON THE ANDHRA PRADESH IRRIGATION (CONSTRUCTION AND MAINTENANCE OF WATER COURSES) BILL, 1964

*Sri T Ranga Reddi* —On behalf of the Chairman, Regional Committee, under Rule 164 k of the Andhra Pradesh Legislative Assembly Rules, I beg to present the report of the Andhra Pradesh Regional Committee on the Andhra Pradesh Irrigation (Construction and Maintenance of Water Courses) Bill, 1964.

*Mr Deputy Speaker* —Report presented

## GOVERNMENT BILLS

## THE ANDHRA PRADESH (ANDHRA AREA) ESTATES (ABOLITION AND CONVERSION INTO RYOTWARI) AMENDMENT BILL, 1964

*Sri P V Narasimha Rao* —Sir, on behalf of the Revenue Minister, I beg to move that leave be granted to introduce the Andhra Pradesh (Andhra Area) Estates (Abolition and Coversion into Ryotwari) Amendment Bill, 1964

*Mr Deputy Speaker* —Motion moved

*Mr Deputy Speaker* The question is

"That leave be granted to introduce the Andhra Pradesh (Andhra area) Estates (Abolition and Conversion into Ryotwari) Amendment Bill, 1964

The motion was adopted

## THE ANDHRA PRADESH (ANDHRA AREA) PLACES OF PUBLIC RESORT (EXTENSION AND AMENDMENT) BILL, 1964

*Sri Y Sri rama Prasad* —Sir, I beg to move that leave be granted to introduce the Andhra Pradesh (Andhra Area) Places of Public Resort (Extension and Amendment) Bill, 1964

*Mr Deputy Speaker* —Motion moved

(Pause)

*Mr Deputy Speaker* —The question is

"That leave be granted to introduce the Andhra Pradesh (Andhra Area) Places of Public Resort (Extension and Amendment) Bill, 1964"

The motion was adopted

## THE ANDHRA PRADESH SHOPS AND ESTABLISHMENTS BILL, 1964

*Sri B V Gurumurthy* —Sir, I beg to move that leave be granted to introduce the Andhra Pradesh Shops and Establishments Bill, 1964

*Mr Deputy Speaker* —Motion moved

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —ఎనిమిది సంవత్సరాలక్రితం చేసిన ప్రామిస్ ఇప్పటికి అమలు జరిపినందుకు thanks చెబుతున్నాను ఈ సంవత్సరం లోగా ఆక్టు చేస్తారని ఆశిస్తున్నాను

*Mr Deputy Speaker* —The question is

"That leave be granted to introduce the Andhra Pradesh Shops and Establishments Bill, 1964"

The motion was adopted

## THE ANDHRA PRADESH BOOK PRODUCTION CORPORATION BILL, 1963

*Sri P V Narasimha Rao* —Sir, On behalf of the Chief Minister, I beg to move that the Andhra Pradesh Book Production Corporation Bill, 1963 be read a first time

*Mr. Deputy Speaker*:—Motion moved.

శ్రీ పి వి నరసింహారావు —అధ్యక్షా, ఇదివరకు నాలుగైదు సంవత్స రాలక్రితం మన రాష్ట్రంలో పాఠ్యపుస్తకాలకొరకు ఒక కమిటీని నిర్మించినట్లు గౌరవసభ్యులకు తెలుసుననుకుంటాను ఇప్పుడు ఆ కమిటీయొక్క కార్యక్రమం చాలా విస్తారంగా పొందింది కాబట్టి ఆ కార్యక్రమాన్ని బాగా కొనసాగించ డానికిగాను ఒక కార్పొరేషన్, అన్ని అధికారాలున్న autonomous corporate body with perpetual succession and common seal మామూలుగా corpora- tions [illegible] చేస్తున్నారో ఆ పద్ధతిలో ఈ కార్పొరేషను నిర్మాణం కొరకు ఈ బిల్లు ఉద్దేశింపబడినది. [illegible] కొన్ని మాటలలో మనవిచేస్తాను. దీని composition ఎట్లా ఉంటుంది అంటే

11 మంది సభ్యులుంటారు, ఒక చైర్మను 10 మంది సభ్యులు అందులో ముగ్గురు సభ్యులు వారియొక్క హోదాను అనుసరించి ఉంటారు ఆ తరువాత కార్పొరేషను యొక్క కార్యక్రమం ఇది writing, compilation, production, Publication, Sale, Distribution of text books and other books అంటే పాఠ్యపుస్తకాలేకాక విద్యార్థులకు అవసరమైన ఇతర పుస్తకాలనుకూడ ఈ కార్పొరేషన్ చేయవలసి వుంటుంది దీనికి కొన్ని అధికారాలను ఇవ్వడము జరిగింది తనయొక్క కర్మచారులను నియమించడము, తన నిధులను oparate చేయడానికి కావలసివస్తే open market నుంచి borrow చేయడానికి, budget preparation మొదలైన సామాన్య కార్యక్రమాలు చేయడానికి, ఈ కార్పొరేషనుకు అధికారాలను ఇవ్వడము జరిగింది ప్రభుత్వము అజమాయిషీ అధికారము ఉంచుకొనడము జరిగింది General direction ఇచ్చే అధికారము ప్రభుత్వము ఉంచుకొనడము జరిగినది ఈ text book press యొక్క ఆస్తిపాస్తులన్నీ కూడ ఈ బిల్లుద్వారా ఈ కార్పొరేషన్‌లోకి vest అవుతాయని ఒక provision పెట్టడము జరిగింది కార్పొరేషన్‌కు అవసరమైన మామూలు ప్రొవిజన్స్ అన్నీ దీనిలో వున్నవి. ఈ కార్పొరేషన్‌వల్ల పాఠ్యపుస్తకాల కార్యక్రమము బాగా, సమర్థవంతముగా కొనసాగుతుందని ప్రభుత్వము ఆశిస్తోంది కాబట్టి ఈ బిల్లును ఆమోదించవలసినదిగా మనవిచేస్తున్నాను

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —ప్రభుత్వము పాఠ్యపుస్తకాలన్నిటిని జాతీయముచేసి ప్రచురించాలనే అభిప్రాయము, ఆశయము చాల సంతోషమయినదే ఆంధ్రప్రభుత్వముకాలములో మొదట ఏర్పడిన కుప్పుస్వామి కమిటీ వారికాలములోవున్న వాచక పుస్తకాలే ముఖ్యముగా ప్రభుత్వము ప్రకటన చేయడము బాగావుంటుందని చెప్పారుకాని తరువాత పరిణామాలు చూసినపుడు ఆశయము ఎంత బాగావుందో అమలులో అంత అవకతవకలు జరుగుతున్నవని చెప్పకతప్పదు ఇది అటానమస్ బాడీ దీనినిగురించి ఎవరూ, ఏదీ అడగడానికి వీలులేదు ఏ పుస్తకాలు ఎవరికి పంపించారో, ఎంతడబ్బు వచ్చినదో [illegible] అవకాశాలులేవు ఏ పుస్తకాలు వేస్తారు ? దానిలో ఎన్నో [illegible] జరుగుతాయి దానిని దిద్దేది ఎవరు అని చెప్పే అవకాశం శాసన సభకుగాని, ప్రభుత్వానికిగాని లేదు ఏజన్సీస ఎవరికి ఇస్తారు, ఏ పుస్తకాలు వారికి టైముకు వెడతాయా ? సంబంధములేనివారి దగ్గర రహస్యముగా అమ్ముడుపోతాయా అని చెప్పే అవకాశములేదు Machinery ఏది తెస్తారు, ఏ విధముగా ఉపయోగపరుస్తారు, ఏ పుస్తకాలు ఎవరు వ్రాయాలని నిర్ణయిస్తారు అనేది లేదు పాలసీ అంతా నిర్ణయించేది ఎవరు. అటానమస్ బాడీకి అప్పగిస్తున్నారు జాతీయము చేస్తున్నాము అంటే మరొక ప్రత్యేక సంస్థను తీసుకొనివచ్చి చేయడమువల్ల జాతీయము అయినా తరువాత పుస్తకాలు కొనుక్కొనే పిల్లలకు పుస్తకాలు [illegible] ఒకవేళ పుస్తకాలుకనుక అందితే ప్రభుత్వము తరపున [illegible]దానిలో వైరుధ్యం వస్తున్నది ఒక చిన్న ఉదాహరణ యిస్తాను. [illegible] శాస్త్రము 118 పేజీలు రాయలు సింహాచల ప్రాంతమున జయస్థంభమును నాటెను ఆరవ తరగతి తెలుగు వాచకములో పొట్నూరు సమీపాన

జయస్థంభమును నాటెను అని వుంది ఇద్దరికీ ఒకటే idea ఇస్తే అర్థమవుతుంది కాని రోజుకొక పేరు యిస్తే ఎట్లా అర్థము చేసుకొంటారు? చెప్పిరి, అనిరి, నుడివిరి అని ఏదో కొత్త పదాలు వ్రాస్తే ఏమి అర్థమవుతుంది ఇక కృష్ణదేవ రాయల తండ్రి తుళువ నరసింహారాయలు, ముగ్గురు సోదరులు 1 వీరనరసింహ రాయలు, కృష్ణరాయలు, అచ్యుతరాయలు అని వుంది సాంఘిక శాస్త్రము 113 పేజీలో కృష్ణరాయల తండ్రి సాళువ నరసింహారాయలు అక్కడ తుళువ నరసింహారాయలు ఇక్కడ సాళువ నరసింహారాయలు అనివుంది అనుమానము రావడానికి ఆస్కారము వుంది నరసరాయని కొడుకులు ఇద్దరు 1 వీర నరసింహుడు, 2 కృష్ణరాయలు మనందరకు తెలుసు బుద్ధుని గురించి వ్రాసిన పుస్తకముపైన కౌన్సిల్‌లో ఎంత controversy వచ్చినదో శాసనసభ చర్చలు జ్ఞాపకము వున్నవారికి జ్ఞాపకము వుండివుంటుంది ఒక పద్ధతి, ఒక విధానము లేదు భాష గ్రామ్యమా, శిష్టగ్రామ్యమా, గ్రాంథికమా ఏది అనేది ప్రస్ఫుటము గాలేదు జటిలమైన సంస్కృత పదాలువాడి వ్రాస్తున్నారు ఇక 4th ఫారమ్‌లో నిర్ణయించవలసిన పుస్తకాలు 5వ తరగతికి నిర్ణయిస్తున్నారు పుస్తకాలు ఎవరికి వెడతాయో తెలియదు సెప్టెంబరు, అక్టోబరు, నవంబరు నెలలు అయిపోయి నప్పటికి ఇంతవరకు పుస్తకాలు అందలేదు Direct control గవర్నమెంటుకు లేకుండా, nationalisation అని చెప్పి అటానమస్ బాడీస్‌కి యిస్తే ఇంక దేమున్ది అడగాలి అటానమస్ బాడీగా ఏర్పడిన Electricity Board విషయము చెపుతాను, " మా గ్రామానికి electricity రాలేదని మంత్రిగారిని అడిగితే " వారు "నన్ను ఏమి చేయమంటారు అది అటానమస్ బాడీ" అని చెబుతారు, విద్యా మంత్రిగారు అట్లాగే చెబుతారు కనుక అటానమస్ బాడీ కాకుండా డిపార్టు మెంటులోనే పడితే చిక్కులు వుండవు డబ్బు, ఎంత ఎవరు తీసుకొని వస్తున్నారనేది అకౌంట్సు వున్నవా? ఆడిట్ వుందా అంటే ఆడిట్ వుందన్నారు. ఎవరు ఆడిట్ చేస్తారు ఎవరినైన ఒక ఆడిటర్‌ని వేయాలని అన్నారు పంచాయితీ సమితులు ఏర్పడిన తరువాత ఆడిట్ జరుగుతున్నది ఆ పుస్తకాలు అడిగేవారు లేరు, చూసేవారు లేరు ఇక్కడ మనము అడిగితే అటానమస్ బాడీ అంటున్నారు వచ్చిన డబ్బుకు అకౌంట్సు సరిగా వున్నవా? ఏజన్సీస్ సరిగా నిర్ణయిస్తున్నారా? ఒక రోజున private agencies కి ఇస్తామని అంటారు. ఒకరోజున సమితులకు యిస్తాము అని అంటారు సమితులు లేనిచోట మునిసిపాలిటీలువుంటే వాటికి యిస్తాము అని అంటారు ఎవరికి యిస్తారో తెలియదు పుస్తకాల విషయము ఎవరిని అడగాలో తెలియదు Text books nationalise అయినతరువాత అందరికి అందుతాయని ఆశతో వున్నాము. ఎందువల్ల రాలేదని నేను మంచిది అని చెప్పడముకాదు మహారాష్ట్ర గవర్నమెంటు కావలసిన మొత్తము పుస్తకాలన్నీ చూసుకొని 5 అణాలో, 6 అణాలో నిర్ణయించినది. కాని యిప్పుడు పిల్లలు కొనుక్కోలేని ధరకు పెరిగినవి భాషను దీనిలో ఇతిహంచ [illegible] సమ్మవల్ల సామాన్యులకు అర్థముకావడములేదు మరల గైడ్సు కొనుక్కోవలసిన [illegible]తి ఏర్పడుతున్నది మనము జాతీయము చేసినది ఎందుకల్లఅంటే వ్యాపారస్థులు [illegible] కాగితముపైన తప్పుడు లెక్కలతో వ్రాస్తున్నారు Nationalise

చేసి ఉన్నత ఆశయాలతో ఇవ్వాలని ఉద్దేశము కాని బ్రిటిష్ సామ్రాజ్యములో వున్న దొరల జీవిత కథలన్నీ దీనిలో వ్రాస్తారు ఆంధ్రరాష్ట్రము ఏర్పడిన తరువాత ఆంధ్ర అభ్యుదయముకోసం ఇవన్నీ నడుస్తున్నాయా ? content గాని, form గాని, expression గాని ఇదివరకు మాదిరిలేదు ధర అన్నింటికన్న అతీతముగా వుంది ఇదివరకు వ్యాపారస్థునివద్దకుపోయి కొనుక్కొంటే అతనికి వచ్చే కమీషన్ తగ్గించుకొని ఇచ్చేవారు ఇవాళ ఎవరూ ఇవ్వరు ఒక block కు వెడితే 8 గంటలే అయినది ఇంకా ఆఫీసు తెరవలేదు 11 గంటలు అయినది రసీదు పుస్తకములేదు 12 గంటలు అయినది టీకి వెళ్లాడు ఒంటిగంట అయినది లాభములేదు close చేశాము రేపురండి అంటారు ఒక పుస్తకము కావలసి వెడితే విద్యార్థులు, వారి తలిదండ్రులు పడుతున్న బాధ చూస్తే జాతీయము అని ఎక్కడకు పోయామా అని అనిపిస్తోంది Nationalisation కావాలని తీర్మానము చేసిన కమిటీలో నేనుకూడ వున్నానని గర్వముగా చెబుతున్నాను అనుభవములోమాత్రము ఈ మాదిరిగా వుంది Nationalisation అని చెప్పారే దీనికోసమేనా అని ప్రతివారు మమ్ములను అడుగుతున్నారు ఆ ఉన్నత ఆశయాన్ని ఇవాళకు విడిచిపెట్టడములేదు కాని అమలు జరుపవలసిన మెషినరీ సరిగా లేకపోతే దాని విలువ పోగొట్టి అపహాస్యంపాలు చేసిన వారమవుతాము కొత్తపద్ధతినితెచ్చి అటానమీ అంటున్నారు అంటే ఏమీలేని అభిప్రాయము అవుతున్నది ఆశయాలలో ఒకమాట వ్రాశారు టెక్స్టు బుక్స్ కాకుండా ఇతర పుస్తకాలనుకూడా అచ్చువేసి ప్రచారంచేయటానికి ఆలోచిస్తున్నామని వ్రాశారు కేంద్రప్రభుత్వంవారు వెంచర్‌గా తయారుచేసి సాహిత్య ప్రవర్తక కోపరేటివ్ సొసైటీ కొట్టయం కేరళకు సంబంధించి వ్రాసినదానినుండి కొంతభాగం ఉదహరణగా చదివి వినిపిస్తాను ఆవిధంగా మనంచేయగలమా అని నేను అడుగుతున్నాను

*Press Information Bureau,* Govt of India A Co-operative of Literary Workers-A Kerala Venture creates global record :

Today, the Society has blossomed out as the biggest publishing and book selling agency in Malayalam Upto April 1, 1963, it published 1442 books and its annual production is 130 which works out at the rate of one book released every third day In 1961-62, it sold books worth Rs 7 6 lakhs.

Stabilizing literary work as a profession is one of the major aims of the Society and this necessarily involves stepping up the emoluments of the writer from his profession The Society pays authors a royalty of 30 percent, which is higher than the standard royalty given to authors by publishing houses anywhere in the world Since it has become the biggest publisher in the language, it has also been able to raise the rate of royalty paid by private publishing houses For the latter find it difficult to attract good writers without paying at least 25 percent royalty Even this is higher than the standard rate offered elsewhere in India or abroad. అంత ఉన్నతంగా వారు తయారుచేసిన పద్ధతులలో మనం ఎంతవరకు పోయామని అడుగుతున్నాను దీనిలో మోనాపలి కేపటలిస్ట్సు ఎవరైతే కూర్చున్నారో వారిపుస్తకాలకు పర్మిట్సు ఇచ్చారు హిందిపుస్తకాలకు సంబంధించి ఒకరికి

ఒక పేరియా, మరొ రికి మరొక పేరియా ఏవిధంగా వున్నాయో ముఖ్యమంత్రి గారు చదివి వినిపించారు ఆవిధంగా పుస్తక జమీందారులను తయారుచేశారు బాగా బలంవున్నవారు ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు గొంతుపట్టుకొనే మనిషి అయితే అతని పుస్తకాలు ఈ సంవత్సరం అచ్చువేయరు వచ్చే సంవత్సరం, వచ్చేసంవత్సరం అంటూ పొడిగిస్తారు మేము వస్తామని చెబుతారు గాని పుస్తకంరాదు ఈవిధంగా గవర్నమెంటు అప్రదిష్టపాలు అవుతున్నదంటే నేషనలైజేషన్‌యొక్క వున్న తాశయం ఏవిధంగా దెబ్బతీయటానికి, ముక్కలు ముక్కలుచేయటానికి ఉపయోగపడుతున్నదని అర్థం అవుతున్నది అవిధంగా ముక్కలుచేయటానికి కొందరు స్వార్థపరులు తిరుగుతూవున్నారు దానిని కంట్రోల్ చేయకుండా, ఏ ఆర్డర్స్ లేకుండా ఏజన్సీసూదిరిగా పెడితే తక్కువ ప్రయోజనం కలుగుతుంది అంతమాత్రమున నేను ఆశయాన్ని వ్యతిరేకిస్తున్నానని అనుకోవద్దు అమలులో వస్తున్న ప్రమాదాలు చూస్తుంటే భయం వేస్తున్నది జబ్బుకన్న మందు ప్రమాదము ఎకువైనది అన్న పద్ధతిలో భయం వేస్తున్నది ఎడ్మినిస్ట్రేషన్‌కు కంట్రోలు చేలకాని గవర్నమెంటులో, కరప్షన్ పెరిగిపోతున్న గవర్నమెంటులో, గవర్నమెంటులోని ప్రతి భాగంలో-పుస్తకాల్లో, వ్యాపారంలో సలహాల్లో కాగితాల్లో, ప్రింటింగ్‌లో పాకేజ్‌లో ప్రొడక్షన్‌లో, ఆఫీసర్లవద్దకు ఎక్కడకుపోయినా వెంకటేశ్వరస్వామి ముడుపు చెల్లించుకోవలసిందే ఆ రకంగా ముడుపు చెల్లిస్తే కాని పనులు జరగని పద్ధతి పోవాలి ఇక, కమిటీ విషయం చెబుతాను

"Three members to be nominated by the three Universities in the State of Andhra Pradesh, one by each ,

Two members to be nominated by the Government from among persons who are educationists of repute " ఎడ్యుకేషనిస్ట్సు అంటే ఎవరన్న చిక్కు వస్తుంది ఎడ్యుకేషనిస్ట్సు పాత పద్ధతి లోని వారుండాలని కొందరు, కొత్త పద్ధతులలోని వారుండాలని మరికొందరు ఎడ్యుకేషనిస్ట్సు లేటెస్ట్ థాట్స్, సైకాలజీ, వరల్డ్‌లో వస్తున్న ఈవెంట్స్‌ను దృష్టిలో పెట్టుకొని ఆలోచించే మనుష్యులు మనకు దొరకరు ముసలివారు చావుకు సిద్ధమైనవారిని ఎవరో అని చూచి వారిని నామినేట్ చేయటానికి సిద్ధమవుతాము కాని new blossom of lifeలో క్రొత్తగా వచ్చినవారికి అవకాశం యివ్వటం లేదు "One member to be nominated by the Government from among persons who are industrialists or businessmen " అన్నారు దీనిలో బిజినెస్‌మెన్‌ను భాగాలు పంచుకోవడానికి వెతికి వేస్తున్నాము ఇక అధికారులు ఎంతమంది వస్తున్నారో మనవిచేస్తాను చైర్మన్ ఫుల్‌టైమ్ వర్కరో, ఆఫ్‌టైమ్ వర్కరో తెలియదు

"11 (1) The Corporation shall have a Secretary and a Superintendent of Printing appointed by the Government . . " సెక్రటరి, సూపరింటెండెంట్ ఇద్దరూ వుంటారు అవసరం అయితే ఒక మనిషే వుండవచ్చు. కండిషన్స్ ఏమిటో తరువాత [illegible] [illegible] అన్నారు [illegible] 12లో [illegible] అన్నారు. "12. (1) Subject

to the control of and the directions issued by the Government and to such rules as may be prescribed in this behalf, it shall be the duty of the Corporation to undertake the writing, compilation, production, publication, sale and distribution of text books and general reading books for use in the educational institutions and in the public libraries in the State of Andhra Pradesh." రైటింగ్— వీరే వ్రాయిస్తారు కంపైలేషన్— వీరే చేయిస్తారు ప్రొడక్షన్— వీరే ఉత్పత్తి చేస్తారు పబ్లికేషన్— వీరే చేస్తారు సేల్ అండ్ డిస్ట్రిబ్యూషన్— వీరే చేస్తారు జనరల్ రీడింగ్ బుక్స్ వీరు వేస్తారా, సేల్ వున్నచోట వీరు డిస్ట్రిబ్యూట్ చేస్తారా, అది బుక్ ఏజన్సీ అవుతుందా అంటే అలా అయినా నాకు భయం లేదు కాని వచ్చే ప్రమాదం ఏమిటంటే ఎవరెవరు ఎక్కడెక్కడ వున్నారో చూసుకొని పనికిరాని పుస్తకాలు అక్కడకు పంపి అది చివరకు లిక్విడేట్ అయిన తరువాత ఏమిచేద్దాం అనే పరిస్థితి వస్తుందేమోనని అలాంటిది రాకుండా చూడవలసివుంది ఆంధ్ర ప్రభుత్వం మొదటినుండి అలాంటి పరిస్థితి తీసుకువస్తున్నది ఆంధ్రా పేపర్ మిల్ కొన్నారు వ్యాపారస్థులు నష్టపడ్డారు కాబట్టి మనండబ్బు పెడదాం అనుకొని డబ్బు పెట్టారు నష్టం వస్తున్నది కనుక మద్రాసు ప్రభుత్వం అమ్ముదామన్నప్పుడు ఆంధ్ర రాష్ట్రానికి కావాలి కనుక ఆ నష్టం గవర్నమెంటు భరించి తీసుకోటానికి మూడుకోట్లు పెట్టాము మరల పెద్దల హస్తగతం చేశాము ఈ విధంగా గవర్నమెంటు డబ్బుపెట్టి వ్యాపారం అల్లకల్లోలం చేశాము గవర్నమెంటు రెస్పాన్సిబులిటితో ఆలోచించకపోతే ఏదీ సవ్యంగానడవదు ఈనాడు డిసెంబర్ వరకు పుస్తకాలు రాని పరిస్థితి వుంది అందువల్ల బజార్లలో అమ్మే గైడ్స్‌మీద విద్యార్థులు ఆధారపడవలసి వస్తుంది ఇతర రాష్ట్రాలలోని పరిస్థితి మన రాష్ట్రంలోని పరిస్థితి పోల్చిచూస్తే నేను మహారాష్ట్ర పరిస్థితి చెప్పగలను వారు బుక్ ప్రొడక్షన్ పెర్‌ఫెక్ట్ చేశారు మీరు దూరంగా వున్నారు కనుక అట్లా చెబుతున్నారు కాని అక్కడకూడా లోపాలు వున్నాయని ఎవరైనా అనవచ్చు లోపాలు లేవని నేను అనను కాని మనదానితో పోల్చిచూస్తే [illegible] అనుభవం బట్టి చూస్తే అక్కడ పుస్తకాలు ఫిబ్రవరి వరకు ప్రెస్ [illegible] వర్క్ అవుతుంది మే నెలకు ఏ ఏ స్కూల్స్‌కు ఎన్నెన్ని కావాలో క్రిందటి సంవత్సరం స్ట్రెంక్త్ ప్రకారం క్లాస్ బుక్స్ అక్కడకు పంపిస్తారు జూన్‌కు బుక్‌డిపోస్‌లో రెడీగా వుంటాయి మనం జులై నెలలో ఏ పుస్తకాలు పెట్టాలని ఆలోచించి, ఆగస్టు నెలలో ఆర్డర్ యిచ్చి, సెప్టెంబరు నెలలో అచ్చువేసి నవంబరు నెలలో పుస్తకాలు పంపుతున్నాము ఇంతకుముందు ముఖ్యమంత్రిగారు చెప్పారు వ్యాపారస్థులలో తగాదా వస్తుంది మొదట ఆర్డర్ యిచ్చిన పుస్తకాలు కాన్సిల్ చేస్తారు అచ్చు వేస్తున్నామంటారు చివరకు ఏ పుస్తకము రాదు పరీక్షలు మాత్రం ఆ సమయానికి వస్తాయి

ఇక, ఎకౌంట్స్ విషయం వస్తే ఎవరు ఆడిట్ చేయాలి ఆడిట్ చేయటం అకౌంటెంట్ జనరల్‌కు అప్పజెప్పండి అదే కొంతవరకు నయం అకౌంటెంట్ జనరల్ ఆఫీసులోనే గొడవలు వున్నయ్ అయినా అదే కొంత వరకు నయం అక్కడ ఒక మెథడ్ అఫ్ మాడ్‌నెస్ వుంది అసలు మెథడ్ పోయి

మాడ్ నెస్ వున్న చోట్ల చాలా కన్పిస్తున్నాయి ఎకౌంట్స్ తయారు చేసేటప్పుడు సరైన పద్ధతిలో తీసుకురావలసిన అవసరం వుంది

"18 (2) The accounts of the Corporation shall be audited at such times and in such manner as may prescribed by such Officer or person as the Government may appoint in this behalf and any expenditure incurred in connection with such audit shall be payable by the Corporation" తరువాత ఈ కార్పొరేషన్ తయారుచేసినటువంటిరిపోర్టు ఎక్కౌంట్సు ఇవ్వాలన్నారు వారు annual report ఇవ్వాలన్నారు ఇది ఎవరికి ఇవ్వాలి గవర్నమెంటుకు అప్ప మనకు కాదు ఆ obligation లేకపోయినట్లయితే శాసన సభకు కనీసం కాగితం పెట్టె అవకాశంకూడా లేదు ఇదివరకు ప్రతి డిపార్టుమెంటు ప్రతి ఇన్స్టిట్యూషన్ కూడను annual report విధిగా publish చేయవలసినటువంటి అవసరం ఉండాలి కాని ఈనాడు ఏమి అయినదంటే డబ్బు ఎక్కువ ఖర్చు పెడుతున్నాము Plan publicity మొదలైనవాటిలో డబ్బు ఎక్కువగా ఖర్చు పెడుతున్నాము కాగితాలకు ఎక్కువఖర్చు పెడుతున్నాము report మాత్రం లేకుండా చేసేసి Assemblyని publicను darkలో ఉంచడానికి ప్రయత్నంచేస్తున్నారు అందు చేత Corporation annual report, accounts ఇవన్నీకూడా శాసన సభ ముందు చర్చకువచ్చే అవకాశం కల్పించవలసి ఉంది ఆతరువాత ఇంకొకటి ఉంది No provision of any law relating to the winding up Companies or corporations shall apply to the Corporation, and the Corporation shall not be placed in liquidation save by order of the Government and save in such manner as may be directed by the Government అక్కడ ఉన్నటువంటి liquidation ఎప్పుడు చెయాలంటే మొత్తంకూడ మునిగిపోయినప్పుడు మీకందరకు తెలుసు ఇక్కడ హైదరాబాదు state bank Indian state bank లో కలపాలన్నపటకల్లా అంతా ఒప్పుకున్నారు కాని తీరాచూస్తే నష్టం అంతా పెట్టుకుంటే Indian state bank కూడా సరిపోయేటట్లుగా ఉంది అందుచేత ఇవన్నీ మేము పెట్టుకోము ఆ liabilities అన్నీ వదలేటంతవరకు అట్లాగాఉండని అని వారు చెప్పారు ఇక్కడఉన్నది గవర్నమెంటు liquidate చేస్తుందట, ఇంకెవరు చేయకూడదు కనుక ఇది corporation Act ప్రకారం వస్తుందా? Corporation Act కాకపోతే autonamous body ఎట్లా అవుతుంది కనుక దానికి ఉన్నటువంటి అవధులు ఎలాఉన్నాయో, రిపోర్టులు చూపించాలనేటటువంటి responsibility లేదు కాని శాసన సభకు ఉండవలసినటువంటి అధికారాలు మినహాయింపు ఇస్తున్నారు, అందువల్ల autonamous bodies యొక్క [illegible] ఆలోచించవలసినటువంటి అవసరం ఏర్పడుతున్నది. It is hereby declared that the office of member of the Corporation shall not disqualify its holder for being chosen as, or for being, a member of either House of the State Legislature ఎవరినో శాసనసభ్యులనుకూడా వేశామని [illegible] publish చేయడం [illegible] separate [illegible]

[illegible]

వేస్తున్నారని మరచిపోవద్దు మన standard ను మించినటువంటి భాషను వాడుతున్నామని మరచిపోకూడదు ఈ మూడింటిని మనం జ్ఞాపకం పెట్టుకున్నట్లయితే అసలు నిజమైన Book Production రావాలి ఇంకొకమాట అనేకమంది మంచి మంచి రచయితలు తమ పుస్తకాలను వ్రాసి అచ్చువేసుకొనే అవకాశంలేక బాధపడుతున్నారు వాళ్ళ అందరికి కూడా న్యాయం ఏమిఇస్తామని ఆలోచించవలసిఉంది ఎందువల్లనంటే Publication monopoly గవర్నమెంటు తీసుకుంటున్నది అప్పుడు ఇతరులకు ఇక ఎక్కడాకూడా పుస్తకాలు అచ్చువేసే ఆధారాలు లేకుండా పోతున్నాయి ఇంకా ఎవరూకొనుక్కోడానికి వీలులేదు అటువంటప్పుడు వారు వేసుకోడానికి అవకాశంలేదు ఈ పుస్తకాలు వేయకపోతే మనలో ఉన్నటువంటి new talent పెరగటానికి అవకాశం ఉండదు ఎవరైనా ఒక కొత్తపుస్తకం వ్రాస్తే అది గవర్నమెంటు పేర వ్రాస్తే వచ్చినట్లులేకపోతే లేనట్లు తగలపెట్టవలసినటువంటి స్థితివస్తుంది అందువల్ల కొత్తగావచ్చినటువంటి talent ను అంటూ ఉపయోగించుకొనే టటువంటి అవకాశం ఉండాలి కొంత basic understanding progressive development course of action చేతిలో కలిసిఉండ గలిగినటువంటి మనోభావం ఉన్నవాళ్లనే ఈ book selection లో వేయగలిగితే మంచిది ఇంతచేసి ఇంకొక అధికారంచేతిలో పెట్టుకున్నారు ఈ పుస్తకాలు అన్నీ ఎవరు select చేయాలి అనేది ఎవరని Text Book Committee గా declare చేస్తే వారుచేయాలి అంటే గవర్నమెంటు చేతిలో పెట్టుకున్నారు ఈ autonomy ఏమిటో అర్థంకావడంలేదు సర్వాధికారాలు తీసుకున్నారు మరొక చోట, పుస్తకాలు సెలెక్టుచేయవలసినది ఎవరంటే గవర్నమెంటు చేస్తుందని చెప్పారు దీనిని nepotism అనాలో, ఏమనాలో తెలియకుండా ఉన్నది ద్వంద్వ పరిపాలనా, త్రిపరిపాలనా లేకపోతే చతుర్ముఖ పరిపాలనా? అందువల్ల autonomous bodies యొక్క స్వాతంత్ర్యానికి భంగం వాటిల్లుతోంది ముందుపుస్తకాలు సరిగా అందుతాయా అనేటటువంటి responsibility ఎవరు తీసుకుంటారో చెప్పండి అదిలేకపోతే మాత్రం ఒప్పుకోవడానికి వీలులేదు. We are so frightened of nationalisation Nationalisation చేయడంలోనే సరిపోదు దాని implementation కు ఈ గవర్నమెంటు ఏమిచేస్తున్నది దానినివిధ్వంసంచేయడానికి ప్రయత్నం చేస్తున్నది ఉద్దేశపూర్వకంగా చేస్తున్నదేమో ననేమిరుద్దేశంమాకు కల్పించేటటువంటి పరిస్థితులు తయారుచేస్తున్నది అందువల్ల ఈ బిల్లును pass చేసేటప్పుడు ముందు వెనకలు చూడమని చెబుతున్నాను

శ్రీ వి. విశ్వేశ్వరరావు — అధ్యక్షా, ప్రభుత్వం ఈ బిల్లు తీసుకొని వచ్చింది Nationalisation కావాలని, public sector ను పెంచాలని దేశంలో చాల ఆందోళన జరుగుతున్నది. దానిని అవకాశంగా తీసుకొని ఈ పుస్తక ప్రచురణ కూడా తీసుకున్నారు. విద్యార్థులు, schools పెరగడంతో పుస్తకాల ప్రచురణ కూడా ప్రభుత్వం చేయాలనేది కుప్పుస్వామి కమిటీ చెప్పడం దానికి అనుగుణంగా ప్రభుత్వం ఈనాడు బిల్లు తీసుకొనిరావడం జరిగింది అయితే దానికి ఈ corporation పెడుతున్నారు ఈ corporations ను private

sector ను bypass చేయడానికి corporations ఏర్పడుతున్నాయి అనిపిస్తున్నది శాసనసభకు గాని Public Accounts Committee కి గాని లేకపోతే Estimates Committee కి గాని వాటన్నిటికీ అతీతంగా ప్రవర్తిస్తూ ఈ corporations ఎవరికి ఏమీ సమాధానం చెప్పలేని స్థితిలో corporations తయారవుతున్నాయి గత 2 లేక 3 సంవత్సరాలుగా చూచినప్పుడు, ఎలెక్ట్రిసిటీ సమస్య వచ్చినప్పుడు లేక ఇతర పరిశ్రమల సమస్య వచ్చినప్పుడు లేకపోతే R T C వచ్చినప్పుడు ఇవన్నీ కూడ corporations మాకు ఏమి సంబంధం లేదు మేము లోన్ మాత్రమె ఇస్తామని చెబుతున్నారు కాని వాటిలో జరిగే నిర్వహణ పద్ధతులు అన్నీ చూస్తే అసలు ఈ public sector కావాలని కోరినటువంటి వాళ్లను న్యూనత పరచడానికి ప్రభుత్వం ఈ public sector ను తయారు చేస్తున్నదా, వాటి నిర్వహణ ఆ విధంగా ఉన్నదా అని బోధపడుతుంది ఎక్కడకు వెళ్లినప్పటికి ప్రభుత్వం యొక్క నిర్వహణ అంటే శ్రీ గోపాలరావు చెప్పారు రోజూ చేయి తడిపితే తప్ప public sector లో పని జరగనటువంటి పరిస్థితి ఏర్పడుతున్నది ఆ విధంగా ఈ public sector అని చెప్పి తీసుకొచ్చి ఈ బుక్ డిపోను శాసనసభకు ఏమీ సంబంధము లేకుండా శాసన సభ్యులు దాని విషయంలో చర్చించె అవకాశం లేకుండా చేయడానికి కార్పొరేషన్ పెట్టి ప్రభుత్వం వారు ఏదైనా చెబితే, కార్పొరేషన్ అని చెప్పడానికి వీలుకలుగుతుంది ఇందులో మనకు చాల అనుభవం ఉన్నది ఈ croporations శాసనసభకు అతీతంగా ప్రవర్తించడం జరిగినది ఈ corporations వల్ల ఈ public sector ను మొత్తం అంతా కూడా ప్రభుత్వం తీసి వేసేటటువంటి పరిస్థితులకు దారితీస్తుందని చెప్పకతప్పదు ఇది నా మొదటి అభిప్రాయము దీనిలో కొన్ని కమిటీలను పెట్టారు ఈ committee లలో one member to be nominated by the Government from among the persons who are industrialists or businessmen అన్నారు ఈ corporation లో పరిశ్రమల యజమానులకు, వ్యాపారస్తులకు స్థానం ఇవ్వడం మిగిలిన వాళ్లకు దీనిలో స్థానం లేకుండా చేస్తున్నారేమోనని నా అభిప్రాయము ఇంకలో గవర్నమెంటు డిపార్టుమెంట్సు సెక్రటరీస్ ఉంటారని అన్నారు కాని శాసనసభ్యులకు అవకాశం లేదు మన ప్రజలకు సంబంధించినటువంటి కొన్ని లక్షల రూపాయలు, కోట్ల రూపాయలు ఈ corporation కు ప్రభుత్వం ఇస్తున్నది కాని దానిమీద ఈ శాసనసభకు మాత్రం ఎటువంటి అవకాశం లేకుండా చేయడం జరుగుతున్నది ఈ శాసనసభ్యులు ఎవరైనా ఉన్నారా దీనిలో అంటే వాళ్లుకూడా లేరు ఉండేవారు ఎవరంటే industrialists business people వాళ్లే ఉండడానికి అవకాశాలు కలుగజేస్తున్నారు. అయితే ప్రభుత్వం ఇంకొకటికూడా చెప్పవచ్చు ఈ కమిటీలలో educationists of repute అవకాశం ఉన్నదని చెప్పవచ్చు బాగానే ఉన్నది కాని కొన్ని పుస్తకాలు చూస్తే corporation ప్రకటించిన పుస్తకాలు, Text Book Committee approve చేసిన పుస్తకాలు చూస్తూ ఉంటే సిపాయి మ్యూటినీ అనే పదాలు వాడుతున్నారు ఒక ప్రక్కన అది భారత స్వాతంత్ర్య పోరాటంలో మొదటి పోరాటం అని మనం తలుచుకుంటూ, భారత చరిత్ర అంతా ఆ విధంగా

రాయాలని దానికోసం కమిటీలు వేస్తే ప్రభుత్వం ప్రకటించే పుస్తకాలలో sepoy mutiny అని బ్రిటిష్ సామ్రాజ్యవాదులు మనమీద ఏ మాటలైతే రుద్దారో వాటినే మన పుస్తకాలలో ప్రకటించడం, అది మన న్యూనతను ఇంకా ఎక్కువ చేసుకోవడమే తప్ప ఇంకొకటి కాదు అందుచేత corporation ఏర్పడినప్పటికి కూడ ఇది ప్రజలయొక్క భావాలకు అనుగుణంగా లేవని స్పష్టముగా చెప్పవలసిన అవసరం ఉన్నది అందుచేత ఈ corporation ను శాసనసభకు లోబడి ఉండే corporation గా తయారు చేయవలెనేగాని అతీతంగా ఉండె corporation ను తీసుకొని రావడం అంటే, ప్రజల డబ్బు ఏ విధంగా ఖర్చు అవుతున్నదో చూసే అవకాశం శాసనసభకు లేనటువంటి పరిస్థితులు వస్తాయి

రెండవది audit అనేదికూడ ఉంది ఈ audit ఎవరు చేస్తారు అంటే వారు ఒక auditor ను నియమిస్తారు అని ఉంది ఈ auditor ను నియమించవలెనని వారు ఎప్పుడు నిర్ణయించుకుంటారో audit ఎప్పుడు జరుగుతుంది, audit report ఎవరికి ఇవ్వాలి, దానిమీద ఎటువంటి చర్చ జరుగుతుంది, దానిమీద అజమాయిషీ ఎవరిది దీనిలో స్పష్టంగా లేదు అయితే వారు ప్రభుత్వానికి ఇవ్వవచ్చు ప్రభుత్వం దానిని శాసనసభ ముందు పెడుతుందా లేదా అనేటటువంటి సమస్య వచ్చినప్పుడు శాసనసభకు సంబంధం కానటువంటి పరిస్థితులు కలుగుతాయి అంటే ఈ corporation ప్రకటించే పుస్తకాలు కాని, వాటిలో వచ్చే మంచిచెడ్డలను, లేకపోతే శాసనసభ ఇచ్చినటువంటి డబ్బు సద్వినియోగం అవుతోందో దుర్వినియోగం అవుతోందో చూడడానికి శాసనసభకు ఎటువంటి సంబంధం లేనటువంటి పరిస్థితులు కలుగుతాయి ఈ శాసనసభకు సంబంధించిన వారు కార్పొరేషన్‌లో లేకపోవడం జరుగుతున్నది అంటే కార్పొరేషన్ public sector అనే పేరుతో మరొక కొత్త సంస్థ అవడం తప్ప వేరుకాదు ఎవరికో ఒకరికి managing Director అని పేరు పెడతారు ఆ Director యొక్క సామ్రాజ్యం క్రింద ఉండవలసిన పరిస్థితి మనం చూస్తాము ఖాదీ కమిషన్ ఒకటి చూస్తున్నాము అలాగే అనేక విషయాలలో ప్రభుత్వ డబ్బు వినియోగించే సంస్థలను చూస్తున్నాము Audit లేదని, అజమాయిషీ లేదని డబ్బు దుర్వినియోగం అవుతున్నదని అనేక ఫిర్యాదులు వస్తున్నాయి వాటి మీద ప్రభుత్వానికి అజమాయిషీ లేదు అటువంటి corporation కాబోతున్నదేమో అని మనవిచేస్తున్నాను

రెండవది ఇంకొకటికూడా చెప్పారు 12వ సెక్షన్‌లో corporation to undertake writing, compilation, production అని చెప్పారు Writing and compilation అన్నప్పుడు వారే నియమిస్తారన్నమాట ఎవరో? మూసిపోసేటటువంటివారిని కొంత మందినో లేకపోతే ప్రభుత్వం లిస్టులో వచ్చినటువంటివారు కొంతమందిని నియమించి వారిని పుస్తకాలు వ్రాయమని అంటారుకాని దేశంలో ఈనాడు అభివృద్ధి చెందేటటువంటి దానిని తీసుకొని దానిని ప్రోత్సహించడానికి అవకాశం దీనిలో లేదని స్పష్టంగా అభిప్రాయం కలుగుతున్నది దీని వలన జరిగే ఫలితం ఏమిటి? ఈ corporation వారు

కొంత మందిని నియమిస్తారు ఆ నియమించినవారు ఏమి వ్రాస్తే అదే మన పిల్లలు చదువుకోవాలి అని చెప్పే విషయానికి దారితీసే ప్రమాదం ఉన్నది కాని ఈనాడు వచ్చేటటువంటి talents ను ఉపయోగించుకోవాలనే అభిప్రాయం మాత్రం దానిలో లేదు వారు ఎవరిని నియమిస్తారు అంటే ఆ Estate లో వారికి అనుగుణంగా ఉంటారో వారికి ఎవరైతే అభిమానులుగా తోస్తారో వారిని నియమిస్తారని వారియొక్క అభిమానాల మీద ఇది ఉంటుందేమో నని కూడ దీనిని అనుమానించవలసినటువంటి అవసరం వస్తున్నది దీంట్లో ఇంకొకటి చెప్పారు — The Text Book Press would be much better than those of the other books in the field" అని కాని ఏ విధంగానో అర్థం కావడంలేదు ఇదివరకు అనుభవములో తీసుకొంటే, పుస్తకాలు రావు, రావు అని పిల్లలు, తండ్రులు ఎన్నో పర్యాయాలు చెప్పడం జరుగుతూ ఉంది ఇదివరకు అనేక experiments చేశారు పంచాయతీ సమితులద్వారా అమ్మిస్తామని, ఏదో profits వాళ్లకు కొంత ఇస్తామని లేకపోతే, no profit, no loss basis మీద అమ్మిస్తామని లేకపోతే, schools లో ఎంతమంది విద్యార్థులు ఉన్నారో Headmasters ద్వారా తెలుసుకొని, అన్ని పుస్తకాలు schools కు supply చేస్తామని experiments చేశారు కాని ఇన్ని experiments చేసినా, schools కు పుస్తకాలు రావు, పంచాయతీ సమితులకు రావు కాని, market లో ఎక్కువ ధరలకు పుస్తకాలు అమ్మబడుతూ ఉన్నాయి ఈ విధంగా ఎందువల్ల జరుగుతుందని అనేక పర్యాయాలు ఈ సభలో ప్రశ్నలు వేయడం జరిగింది కాని ప్రభుత్వము దానిపైన అజ్మాయిషీ తీసుకొనడం లేదు School Headmasters సరాసరి పుస్తకాలు పంపించాలి, సకాలంలో పిల్లలందరికి పుస్తకాలు అందించాలని అనేక పర్యాయాలు చెప్పడం జరిగింది పుస్తకాలు స్కూళ్లకుమాత్రం అందవుగాని ఎక్కువ ధరలకు market లో అమ్మబడడం జరుగుతున్న విషయం ప్రభుత్వ దృష్టికి అనేక పర్యాయాలు తెచ్చాము దీనివల్ల మంచి పద్ధతి అమలు జరుగుతుందని నాకు విశ్వాసం లేదు అందులో, నవంబరు డిసెంబరులోకూడా పుస్తకాలు అందలేనటువంటి పరిస్థితులు ఉన్నాయి గతములో కొన్ని పుస్తకాలు మాత్రం nationalise చేసి ప్రకటించాలని అన్నాము కాని, అన్ని పుస్తకాలు ప్రకటించినప్పటికి పిల్లలకుమాత్రం అందలేని పరిస్థితులు ఉన్నాయి చివరకు, డిసెంబరులోనో ఎప్పుడో రావడం అవి దొంతర్లుగా పెరిగిపోయి బెల్లం పొట్లాల క్రింద తయ్యారయ్యే పరిస్థితి వస్తున్నది ఆ విధంగా దీనివల్ల loss వస్తుంది అసలు ఎందుకు సరిఅయినటువంటి అవసరమైనటువంటి పుస్తకాలు సకాలంలో ప్రకటించి అందజేయుటకు చర్య తీసుకోవడం లేదో నాకు అర్థం కావడం లేదు. అదికూడా చూడవలసిన అవసరం ఉన్నది ఇవి supply చేసే విషయంలో సరియైన విధానంకూడా లేదు అది మార్చవలసిన అవసరం ఉన్నది కాబట్టి వీటన్నిటిని ప్రభుత్వ దృష్టికి తీసుకొనివస్తూ, వీటన్నింటిని సరి చేయడానికి ఈ Corporation Bill ఇంకా కొంత చూడవలసిన అవసరం ఉన్నది. కనుక అందులో సరియైనటువంటి సవరణ తీసుకురాకపోతే, ఇది ఉపయోగం లేనటువంటి Corporation గా తయారవుతుందని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ టి నాగిరెడ్డి — అధ్యక్షా, ఏవో కొత్త కొత్త Corporations form చేస్తున్నారంటే, భయమే ఎందుకు ఇవి form చేస్తున్నారు, అవి సక్రమంగా పనిచేస్తున్నాయా అనేటటువంటి ఆందోళన కలగకుండా మానదు Nationalise చేయాలనేటటువంటి ఆదుర్దా మాలో కొంతవరకు ఉన్నా Nationalise చేసిన తరువాత చూస్తే ఇదివరకు ఆ వచ్చినటువంటి అభండాలను చూస్తే, దీనిని మేము అంగీకరిస్తున్నాము అంటె కొంత భయము వేస్తుంది ఈనాడు ఈ Corporation లో ప్రత్యేకంగా writing, compilation, production, sale and distribution అని అన్నారు మంచిదే కాని-ఆ ఉద్దేశాలకు తగినటువంటి administrative functioning కావాలి ఆ efficiency, integrity కావాలి ఈ Corporation ఎందుకు పెడుతున్నావని, వీటన్నింటిమీద సరియైన ఆలోచనా విధానం ప్రభుత్వానికి ఉన్నట్లు, ఈ బిల్లు చదవడంలో నాకు అర్థం కావడంలేదు అటువంటి ఆలోచన వారికి ఉన్నదని అనిపించడంలేదు నేను లోతుకు వెళ్ళను కారణం ఏమిటంటె, ఈ Corporation 11 మందిచేత నడపబడుతుందని అన్నారు ఈ 11 మంది ఎవరు? ఈ Corporation యొక్క ఉద్దేశాలను నెరవేర్చడానికి ఈ 11 మంది తగువైన వాళ్ళను ఇందులో నిర్దేశిస్తున్నాము అనేటటువంటి విషయం ప్రభుత్వానికి బహుశా ఆలోచనే వచ్చిఉండదు ఏదో 11 మంది ఉండాలి కాబట్టి ఎవరినో 11 మందిని వేసి ఉంటుందని నా అభిప్రాయము చూడండి ఇందులో ఉండేదంతా ప్రభుత్వోద్యోగస్తులు ప్రభుత్వోద్యోగస్తులు ఉండకూడదని నా అభిప్రాయము కాదు కాని నేను దీనిని Text Books Preparation Committee గా నియమించేటప్పుడు, Text Books ప్రజలందరికి విద్యార్థులందరికి సక్రమంగా అందించేటటువంటి పద్ధతిలో మనం ఒక Text Book ను వ్రాయడం దానిని సక్రమంగా అచ్చువేయడం, సక్రమంగా పంచడం, ఇదంతా జరగవలసివస్తే ఇప్పుడున్నటువంటి Administrative Personnel తో సరిపోతుందా అంటె సరిపోదు Corporation సక్రమంగా పనిచేయకుండా ఉండడానికి ఏ పద్ధతి అయితే మంచిదని అనుకొన్నారో ఆ పద్ధతినే అమలు జరుపుతున్నారు తప్ప మరొకటికాదు ఇది ప్రజలందరికి సమ్మతంలేని Corporation గాను, ఈనాడు అవసరమైన విద్యావిధానాన్ని అసలు జరపలేనటువంటి Corporation గాను ఉంటుందని నా అభిప్రాయము ఇందులో Chairman ను ప్రభుత్వము nominate చేస్తుంది, Managing Director ను ప్రభుత్వము nominate చేస్తుంది దీనికి ఎవరయ్యా ఉండేది అంటె Director of Public Instruction ఆయన ఇందులో ఉండి ఏమి చేస్తాడో నాకు తెలియదు ఈ రోజున Directorsకు పని ఏమిటంటే, ప్రొద్దుననుంచి సాయంత్రం వరకు Committee meetings కు attend కావడం వారు కాగితాలు చూడరు నేను అప్పుడప్పుడు ఎప్పుడో 2 ఏళ్ళకొకసారి ఈ Directors దగ్గరకు పోతూఉంటాను నేను పోయినప్పుడు, నేను ఇప్పుడే ఒక Committee meeting కు పోతున్నానండి అంటాడు, మరి సాయంత్రం వస్తున్నా అంటె, సాయంత్రం ఇంకొక మీటింగు ఉన్నదంటాడు పోనీ, రేపు ప్రొద్దున అంటె, రేపు ప్రొద్దున ఇంకొకటి ఉన్నదని అంటాడు ఆ విధంగా ఈ administrative personnel meetings లో తిరుగుతు ఉంటారు తప్ప

మరేమీ కాదు అవసరమైనటువంటి విద్యావిధానాన్ని అమలు జరిపేందుకు మనము పంచవర్ష ప్రణాళికలు వేసుకొన్నాము. వాటికి అనుగుణ్యంగా విద్యావిధానాన్ని అమలుపరచడానికి అవసరమైన ఆలోచన వారికెవరికి చేయడానికి సమయం లేనటువంటి వాళ్ళను మనము ఈనాడు administrative personnel గా పెట్టుకొన్నాము. వాళ్ళే ప్రతి కమిటీలో ఉంటారు. వాళ్ళు ఈ విషయాలు ఆలోచించడానికి వారికి time ఎప్పుడు ఉంటుందో ఏమో బ్రహ్మదేవునికి కూడా తెలియదు. అయినప్పుడు, వారు ఎందుకు అని అడుగుతున్నాను. An officer from the Finance Department, an officer from the Education Department, and three personnel from the three Universities దానిలో తోడు, ఆ Universities లో నుంచి వచ్చేటువంటి educationists వాళ్ళు educationists అవునా కాదా అంటే, వాళ్ళు కాదనే ప్రభుత్వము యొక్క అభిప్రాయము అయి ఉండాలి. ఎందుకంటె దాని ప్రక్కనే, educationists of repute అని adjective ఒకటి పెట్టారు. Repute కలిగినటువంటి educationists ఇద్దరిని పెడతారు. Educationist అంటే ఏది [illegible] who is an educationist and who is not అనేది will they be able to tell me? Simply because one possesses a doctorate, is he an educationist, of course now a days any one can become a doctor of literature మనకు [illegible] Politicians అంతా డాక్టర్లు అవుతూ ఉంటారు. [illegible] concept ion is the most important factor especially in education. మనకు socialism అనేది ఒక సిద్ధాంతం. ఆ సిద్ధాంతాన్ని అమలుపరచడానికి ఈ నాడు పంచవర్ష ప్రణాళికలు వేసుకొన్నాము. దానికి అనుకూల్యమైనటువంటి విద్యా విధానాన్ని ప్రోత్సహించేటటువంటి ఆలోచనలు కలిగినటువంటి educationists ఎవరు అనేది ప్రభుత్వానికి తెలుసా? అటువంటి ఆలోచనలు ఎంత మంది educationists లో ఉన్నదో ప్రభుత్వము ఎన్నడైనా [illegible] అటువంటి ఆలోచనలు లేనటువంటి వాళ్ళను తీసుకువచ్చి పెట్టుతూ మనది Secular State అని అంటే, వాస్తవంగా ఇంకేమి నేర్పుతున్నారు [illegible] ఆలోచించిందా? దానికి కావలసినటువంటి గుణగణాలు educationists లో ఉన్నాయో అని దాన్ని గురించి ఒక నిమిషం నేనైనా have they given thought? మంత్రుల సంగతి మనకు తెలుసు. మంత్రులకు అటువంటివి [illegible] Educationists కైనా ఉండాలి కదా. మా అబ్బాయి V form వాళ్ళకు పెట్టిన పుస్తకాలు చూచాను. వాళ్ళకు economics కూడా నేర్పుతారు. [illegible] ఒక టేమిటి science economics, politics మొదలైన అన్ని subjects నేర్పుతారు. Every subject known in the world is said to be taught to the child. నేను ఇట్లా ఒక పుస్తకము త్రిప్పి చూచాను. అందులో భారీ పరిశ్రమలు అంటె పెద్ద పరిశ్రమలు అని వ్రాయబడి ఉన్నది. The most unfortunate definition. అసలు భారీ పరిశ్రమ అంటె ఏమిటని మంత్రిగారు గమనించవలెను [illegible] వేస్తే ఒకరి ముఖము ఒకరు చూడకుండా [illegible] రని నా భయము, (interruption). అదే నా point [illegible]

విద్య అనేటటువంటిది అభివృద్ధి అవుతున్నటువంటి ప్రపంచములో దీనికి అనుగుణమైనటువంటి విధానము ఉంటేనే విద్య అనేటటువంటిది, సంస్కృతి అనేటటువంటిది పెరుగుతుంది కాని doctorate చదివినంత మాత్రాన ఒక degree సంపాదించుకున్నంత మాత్రాన అతనిని educationist అని అనుకొంటె అదిచాలా పొరబాటు అనేటటువంటిది ప్రభుత్వము ఎనాడు గుర్తిస్తుందో నాకు తెలియదు భారీ పరిశ్రమలంటే ఏమిటి? ఇవి నేర్పిన తరువాత పంచవర్ష ప్రణాళికలంటే పిల్లలకు అర్థం చెప్పగలుగుతారా? కాలేజీలో నేర్పించగలరేమో కాబట్టి 'Educationist of repute' అని పెట్టడం అంటే ప్రభుత్వం తమ వారిని అందులో ఇరికించుకోవడానికి ఆ కార్పొరేషన్‌లో ఏమైనా జరిగితే అవన్నీ గూడుపుఠాణీగా లోలోపల ఉంచాలనుకుంటే ఇది ఎవరికి సంబంధం లేకుండ, ప్రపంచానికి ఏమీ తెలియకుండ Black House లో లా అందులో పెట్టితే పడిఉంటారు— unconnected with the world unconnected with the people, disassociated with the growing thought of the world, disassociated from the greatest movement that is available, of course talked of in words, the socialist movement that is yet to be developed in this country అది మన educational system లో ఈ నాటికి ఎక్కడా కనిపించడంలేదు అది కనిపించకుండా చేయుటకు అవసరమైన కార్పొరేషన్సు నిర్మిస్తున్నారు వాటిని ఏర్పాటు చేయుటవల్ల కలగబోయే ఫలితం You are not going to bring about any change in the thought of our educationists nor in the education of our children Therefore, I am not at all satisfied with the manner in which this Corporation is being formed That is my first contention Secondly, I want to know why there is an industrialist or businessman in this committee ఇప్పుడు ఇండస్ట్రియల్ కార్పొరేషన్స్ పెడుతున్నాము దీనిలో businessmen ఎవరు ఉంటారు? పనికిరానివారు ఉంటారు Business కొల్లలుపోతూనే ఉంటుంది Businessmen, industrialists ను తెచ్చి పెట్టకపోయినా కనీసం ఆ bent of mind ఉన్నవారినైనా పెట్టము Director of Agriculture ను తెచ్చి ఏదో Chemicals Factory లో పెట్టాము ఆయన అక్కడికే పోతాడా, సీడ్స్ కార్పొరేషన్‌కే పోతాడా కో-ఆపరేటివ్స్ మీటింగ్సుకే పోతాడా, ఆయనకు ఎన్నో ఉన్నవి He is everywhere and nowhere Here you want an industrialist What for? ఆయనకు education తెలుసా? ఆయనను పెట్టుటలో ఉద్దేశం ఏమిటి? కార్పొరేషన్ అనేటటువంటి ఈ బోర్డు ఎలాంటి పుస్తకాలు పబ్లిష్ చేయాలో నిర్దేశిస్తుంది కాబట్టి ఆ Industrialist ఇక్కడ కూర్చోవాలి, socialist mind అనేది ఆ కార్పొరేషన్‌లో ఎవరికైనా ఉంటే ఆ పురుగును ఏరి పారివేయడానికి ఆయన పనికివస్తాడు లేకపోతే ఈ set up లో ఆయన పని ఏమిటి? Why is he and what is he for? Socialist morality పెరగాలంటే, సోషలిష్టు నిర్మాణంలో economic and moral principles మన పిల్లలకు నేర్పించాలంటే — I do not believe in the economics or morals of the new businessman that has grown up and is growing in the country businessman of the type of Mundra Therefore I do not want a businessman in this committee Why is he there for

and what is his business? ఈ బిల్లుకు as a whole thought యివ్వకుండ, ఆలోచించకుండ, చర్చించకుండ తయారుచేసిన బిల్లు కాబట్టి, ఇందులో ఆలోచన విధానం కొరవడిందనే అభిప్రాయం ఉన్నది

తరువాత, ఈ కార్పొరేషన్ ఏమిచేస్తున్నదో ప్రతి సంవత్సరం ఒక రిపోర్టు తయారుచేసి ప్రభుత్వానికి ఇవ్వాలని ఉన్నది. అసెంబ్లీకి ఆ రిపోర్టును అందచేస్తారా? అది లేదు That is the important point మద్రాసులో ప్రతి డిపార్టుమెంటు ఒక రిపోర్టు ఇచ్చేది వెనక ఇక్కడకూడ ఆపద్ధతి ఉండేదట ప్రతి డిపార్టుమెంటు రిపోర్టు ఇవ్వడంవల్ల ఆ డిపార్టుమెంటు యొక్క స్థితిగతులు, పరిపాలనా విధానం అర్థం చేసుకొనుటకు వీలుండేది కాని ఇప్పుడు ఆపద్ధతి లేకుండ అసెంబ్లీ సభ్యులను మబ్బు తెరలో ఉంచడానికి డిపార్టుమెంట్సు రిపోర్ట్సు అసెంబ్లీకి ఇవ్వకుండ చేస్తున్నారు కారణం 'saving' ట! ఈనాడు ఎన్నో అనవసరమైన, దండుగమారి పనులు, దిక్కుమాలిన పనులు చేస్తూ, అసెంబ్లీకి రిపోర్ట్సు ఇవ్వడమనేది ఖాతరు చేయడం లేదు ఇందులో చెప్పారు

The Corporation shall prepare in such form and at such time as may be prescribed an annual report and copies thereof shall be forwarded to the Government, and not to the Assembly Why do you want to hide the facts from the Assembly members? I want every report prepared by every department to be presented to the Assembly every year as it is being done by the Central Government just at the time of the Budget session If, with umpteen departments, the Central Government can do it, why not this Government, which is but an atom in comparison to the Central Government, do it?

దానివల్ల inefficiency పెరిగింది, corruption పెరిగింది, administration rottenness అధికం అయింది ఈనాడు ఏ డిపార్టుమెంటులో ఏమిజరుగుతుందో అసెంబ్లీ సభ్యులకు తెలియదు

I do not agree to this fact that it shall be presented to the Government It should be that every copy of the annual report of every year must be presented to the members of the Assembly That is the most important thing that should be done

ఇక ఆడిట్ సంగతి ఉన్నది ఎవరు ఆడిట్ చేస్తారు

Who is to audit? I want to know why the audit department which is independent of the Government and which is now functioning should not be given this job of auditing this Corporation?

వారికి ఎందుకు ఇవ్వకూడదు దీనికి separate auditor ను ఎందుకు పెట్టాలి. గవర్నమెంటు అప్పాయింట్ చేసిన ఆడిటర్ సక్రమంగా పని చేస్తాడా? ఈనాడు Local Boards కు దిక్కులేనంత డబ్బు ఇస్తున్నాము సక్రమంగా ఆడిట్ జరుగుతోందా?

No audit is being properly done by that particular institution. Everybody knows it. We do not receive any report as to what is happening Not of the audit department which is bringing forth annual reports I am speaking- I am talking about the local audit. Does the Assembly know about it? Do the Ministers know any thing about it?

No Therefore, I want this Corporation should be audited by the audit department which produces reports every year so that the Assembly may have the knowledge and may be in the know of things happening in this Corporation I want an independent body no unconnected with the Assembly members but connected with the Assembly- I should say, it should not be connected with the Government— to audit the accounts of this Corporation Government should have nothing to do with that particular audit department

కాబట్టి ఇక్కడ సూచినాకూడ దీనికి అసెంబ్లీకి దూరంగా ఉంచేట్లు, ప్రభుత్వానికి దగ్గరగా ఉంచేట్లు కనబడుతో ఎ ఇందులో ఆడిట్ గురించి ఏమిచెప్పారు "by such officer or person as the Government may appoint in this behalf" అన్నారు

Why should the audit be done on behalf of the Government? I want an independent auditor and that can be done only by the audit that is being done to the other Government works I want an independent audit department— not connected with the Government, and copies of the annual reports of such audit should be placed in the Assembly

These are the few suggestions that I can make

Finally, I would say at least now it is already late and we are 17 years late— at least even now-

కనీసం రాబోయే పిల్లల పుస్తకాల్లో అయినాసరే మనం అమలు జరుప దలచుకొన్న సోషలిజమో, సోషలిస్టుతరహా సమాజమో దాన్ని గురించి చెప్పాలి

Let it be Bhuvaneshwar socialism or Jaipore socialism I do not know what definition of socialism Government has given Let the children be taught of that socialism which is for the common good of the man, not for the good of growth of monopolies Let there be rancour that shall be produced in the minds of the children against the present business that is being conducted which has begun to give a good foundation for the monopolies and to the biggest blackmarketing atmosphere in the country

అసలు ఇవన్నీ జరుగుతుంటే దానిమీద కనీసం ఒక విధానం తహతహా లేదు అది పోయింది అది మన పిల్లలలో నయినా కలుగజేస్తే మన తర్వాతైనా వారు ఈ దేశాన్ని సక్రమ మార్గంలో పెట్టుటకు ప్రయత్నాలు జరుగుతాయి అలాంటిది జరగటానికి Corporation పెట్టితే మంచిదిగాని ఇందులో industrialists ను తెచ్చి, big business mind, ఆ kind of thought తెచ్చి మన పిల్లలకు ఎక్కించడానికి ప్రయత్నం చేస్తే హర్షించజాలము కనుక ఈ కార్పొరేషన్ సక్రమంగా పనిచేస్తుందని ఇసుమంతైన ఆశ చేయదు— అని నాఅభిప్రాయం ఈ మాట అంటున్నాను కాబట్టి సక్రమంగా పనిచేయించడానికి ప్రభుత్వం శ్రద్ధ వహిస్తుందేమో వేచి చూడాలి

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు —అధ్యక్షా, ఇప్పుడు శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్యగారు యీ బిల్లుపైన మాట్లాడుతూ, యీనాడు యీ పబ్లికేషన్‌లో ఉన్నటువంటి అవకతవకలు ప్రభుత్వ దృష్టికితీసుకువచ్చారు మన విద్యావిధానం

గురించి ప్రభుత్వం ఏ మాత్రం శ్రద్ధగా ఆలోచిస్తున్నది అన్నది మనం తెలుసుకొన్నప్పుడు మనకు ఒక విషయం తెలుస్తున్నది మనకు విద్యాశాఖా మంత్రిగారు ఉంటారు ముఖ్యమంత్రిగారు ప్రత్యేకంగా విద్యాశాఖ చూస్తూ ఉంటారు ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ ఉంటుంది, ఒక డైరక్టరేట్ ఉంటుంది అన్నీ ఉంటాయి కాని పబ్లికేషన్స్‌లో అవకతవకలు అట్లాగే కొనసాగుతూ ఉన్నాయి విద్యావిధానానికి పుస్తకాలు అచ్చువేయటానికి, అమ్మించటానికి కూడా ఒక కార్పొరేషన్ తీసుకువచ్చి పెట్టటంలో అసలు ఉద్దేశ్యం ఏమిటో నాకు ఇంతవరకు బోధపడటంలేదు ఇక పుస్తకాలు అచ్చువేయించటాని కూడ ఒక కార్పొరేషన్ పెడితే, ఇక కార్పొరేషన్ పెట్టకూడనిది ఏమీ ఉన్నదో నాకు ఏమీ బోధపడటంలేదు చివరకు మంత్రులకు ఒక కార్పొరేషన్, సెక్రటరీలకు ఒక కార్పొరేషన్— యీ విధంగా ఆఫీసర్సుకు తలొక కార్పొరేషన్ పెట్టి యీ అసెంబ్లీ బాధ వదలించుకొంటే సరిపోతుందని విధంగా యీ ప్రభుత్వం ఏమైనా ఆలోచిస్తున్నారేమో, మనం తెలుసుకోవలసి ఉన్నది అసలు యీ కార్పొరేషన్‌యొక్క ఉద్దేశ్యం ఏమిటి ? పుస్తకాలు అచ్చువేయటం పంచిపెట్టటం, యీ మాత్రం పని డిపార్ట్‌మెంట్ చేయలేకపోయిందా ? అందుకు స్టాఫ్ సరిపోకపోతే, ఆ డిపార్ట్‌మెంట్‌లో స్టాఫ్‌ను పెంచవచ్చును, అంతేగాని ఇందుకు ప్రత్యేకంగా కార్పొరేషన్ పెట్టటంవల్ల వచ్చేలాభం ఏమిటో యీ బిల్లు ప్రవేశపెట్టిన మంత్రిగారు ఏమీ తెలియజేయలేదు ఈ కార్పొరేషన్ పనిచేసే పద్ధతిచూస్తే, యీ కార్పొరేషన్ ఉండాలని ఎవరూ కోరుకోరు మనం మన రాష్ట్రంలో అనేక కార్పొరేషన్స్ ఏర్పాటు చేశాము మైనింగ్ కార్పొరేషన్ ఏర్పాటుచేశాము, మైనింగ్ కార్పొరేషన్ పైన ఎస్టిమేట్స్ కమిటీ ఒక రిపోర్టు ఇస్తూ, ఆ కార్పొరేషన్ మేనేజింగ్ డైరక్టరుగా ఉన్నవానిని తీవ్రంగా సెన్సర్ చేసింది కాని ప్రభుత్వం అతనిని ఇంకోదానికికూడ మేనేజింగ్ డైరెక్టర్‌గా వేయటం జరిగింది అసెంబ్లీ కంట్రోలు లేకుండా, అసెంబ్లీ చేసే విమర్శలను ప్రభుత్వం దాటివేయటానికి వీలుగా యీ కార్పొరేషన్స్‌ను సృష్టించింది తప్ప, వాటియొక్క ఉద్దేశ్యంగాని, ఫలితంగాని ఏమీ ఉండదని నేను ముఖ్యంగా మంత్రిగారిదృష్టికి తెస్తున్నాను పైగా, యీ కార్పొరేషన్స్ రావటంవల్ల, మన శాసన సభ్యులకు కావలసిన సమాచారం అందకుండా పోతున్నదనే విషయంకూడ ప్రభుత్వదృష్టికి తీసుకురావాలి ఈ మధ్య కో-ఆపరేటివ్ సెక్టార్‌లో కొన్ని సుగర్ ఫ్యాక్టరీస్ పెట్టారు మనం వాటికి కోట్లకొలది రూపాయలు ఖర్చుపెట్టటం, హామీ ఉండటం చేసే—10 లక్షలో 15 లక్షలో పెట్టారు కదా అని వారికి మేనేజింగ్ డైరక్టర్ పదవులు ఇవ్వటం జరిగింది వారు లెక్కలు చూపించింది ఏమిటి ? గత సంవత్సరంకంటె యీ సంవత్సరం దేశంలోని సుగర్ ఫ్యాక్టరీస్ అన్నింటికి 30 కోట్ల రు ఆదాయం వచ్చి ఉంటే, కో-ఆపరేటివ్ సెక్టార్‌లో ఉన్న ఫ్యాక్టరీలలో నష్టం వచ్చిందని ప్రకటించారు ఈ కార్పొరేషన్స్‌తో లాభాలు వస్తాయనిగాని, వాటివల్ల ప్రభుత్వానికి ఆదాయం మిగుల్నుతుందనిగాని, అవి సమర్థవంతంగా నడపబడతాయనిగాని అనుకోవడానికి అవకాశం లేదు అసలు యీ కార్పొరేషన్‌యొక్క ఐడియా ఎందుకు వచ్చిందో నాకేమీ అర్థం కావటం లేదు. పుస్తకాలు అచ్చువేసి అమ్మించటానికి, పంచిపెట్టటానికి ఒక

ప్రత్యేకమైన కార్పొరేషన్—సంస్థ—ఉండవలసిన అవసరం లేదు ఆ పని డిపార్ట్‌మెంట్ ద్వారా చేయించటానికి అన్ని అవకాశాలు ఉన్నవి ఇంకా ఏ రాష్ట్రంలో అయినా యీ విధంగా పుస్తకాలు అచ్చువేయించటానికి కార్పొరేషన్ పెట్టి వేశారా? అని అడుగుతున్నాను బొంబాయిలో యీ కార్పొరేషన్ లేకుండానే చక్కటి పుస్తకాలు అచ్చువేసి, మంచి నైపుణ్యం సంపాదించిన పరిస్థితి మనకు తెలుసు, మద్రాసులో కూడ అదేవిధంగా జరిగింది అయితే, ఇక్కడ మన చేతగానితనాన్ని కప్పిపుచ్చుకోటానికి, దీనిమీద విమర్శ అనేది రాకుండా చేసుకోటానికి యీ విధంగా కార్పొరేషన్ తీసుకువచ్చి పెడుతున్నారు ఈ కార్పొరేషన్‌లో డైరక్టర్స్‌లో ఒకరుగా పెద్దపెద్ద పారిశ్రామిక వేత్తలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు విద్యాభివృద్ధికి కృషిచేసి, సంస్కరించాలనుకొనే మన శాసన సభ్యులుకొందరికి యీ కార్పొరేషన్‌లో స్థానం కలుగజేశారా అంటే లేదు ఈ కార్పొరేషన్‌లో ఒక అసెంబ్లీ సభ్యులయినా ఉండాలనే ఆలోచన యీ బిల్లు తయారుచేసినవారికినిగాని, యీ బిల్లుప్రవేశపెట్టిన మంత్రిగారికిగాని కలగక పోవటం చాలా విచారకరమైన విషయము ఈ కార్పొరేషన్‌లో పెద్దవారి శ్రామిక వేత్తలను తీసుకువచ్చి పెట్టినందువల్ల ప్రయోజనం ఏమిటో దేవుడికికూడ తెలియదు వారు ఏమి చేయబోతారో, కార్పొరేషన్‌లో వారు ఏ రకమైన సలహాలు ఇస్తారో, వారిని ఎందుకు పెట్టారో కూడ నాకు అర్థము కావటం లేదు పోనీ యీ కార్పొరేషన్ ప్రభుత్వఉద్యోగస్థులతో సంబంధంలేకుండా, ప్రభుత్వంతో సంబంధంలేకుండా నడిచేటట్లు ఏర్పాటు చేస్తున్నారా అంటే అదీగాదు ఇప్పుడు డైరక్టరేట్‌లో డైరక్టర్ అలాగే ఉంటూ, యీ కార్పొరేషన్‌కు చైర్‌మన్‌ను గవర్నమెంట్ యే నామినేట్ చేస్తారట ఏ రిటైర్ అయినవారినో, ఎవరికైనా మంత్రిపదవులు ఇవ్వలేకపోతే, వారినో, యీ కార్పొరేషన్స్ చైర్‌మన్‌గా ప్రభుత్వం నామినేట్ చేస్తున్న సంగతి మనం చూస్తూనే ఉన్నాము ఓడిపోయిన మంత్రిని ఎలక్ట్రిసిటీబోర్డు చైర్‌మన్‌గా నామినేట్ చేశారు దాంట్లో జరుగుతున్నది ఏమిటి? అందులో ఎస్టిమేట్స్ చాలా హెచ్చుగా ఉన్నాయంటే దానిని కంట్రోలుచేసే అధికారం మంత్రివర్గానికిలేదు ఎంత దురదృష్టకరమైన విషయమంటే—యీ కార్పొరేషన్స్ పెట్టిన తర్వాత ప్రభుత్వం డబ్బు దుర్వినియోగమవుతున్నాసరే, మంత్రివర్గం చేతులు కట్టుకొని కూర్చోనవలసినదేకాని, అంతకన్నా చేయగలిగిన పరిస్థితిలేదు ప్రభుత్వం ఇష్టం వచ్చినట్లు వారికి మూడు సంవత్సరాలు, ఐదు సంవత్సరాలు ఎస్టేట్స్‌లాగా ఏర్పాటుచేస్తున్నారు జమిందార్లను తీసిపారివేసినా, కొత్తరకం జమిందార్లను సృష్టించటానికి ఇవి ఉపయోగపడుతున్నవిగాని ఇంకెందుకూ ఉపయోగపడటంలేదని మనవిచేయవలసి ఉన్నది ఈ కార్పొరేషన్స్ నడుస్తున్న తీరు విధానం మైనింగ్ కార్పొరేషన్‌లో ఎలక్ట్రిసిటీ బోర్డులో మనం స్పష్టంగా చూస్తున్నాము వీటిని ఎస్టేట్స్‌గా సృష్టించారు వాటిల్లో జరుగుతున్న కుంభకోణం, పెరిగిపోతున్న అవినీతిని ప్రభుత్వం ప్రతిఘటించలేకపోతున్నారు, దానిని ఆపుచేయలేకపోతున్నారు, ఇప్పుడు యీ కార్పొరేషన్ తీసుకవచ్చి మనముందు పెడుతున్నారు దీనియొక్క అవసరం ఏ మాత్రం కనబడలేదు. పుస్తకాలు అచ్చువేయించటం, అమ్మించటం—యీ పనిచేసే

సమర్థత డిపార్ట్‌మెంట్‌కు లేదా ? ఆ డిపార్ట్‌మెంటులో ఉన్నవారు అసమర్థులైతే అందులో సమర్థులైనవారినెవరినైనా పెట్టండి ఆ డిపార్ట్‌మెంట్‌లో స్టాఫ్ తక్కువ ఉంటే, పెంచండి ఇప్పటికే ఏ రాష్ట్రంలోను పెంచనంత స్టాఫ్ మనరాష్ట్రంలోని డిపార్ట్‌మెంట్స్‌లో పెంచాము ఒకవైపున డిపార్ట్‌మెంట్స్‌లో స్టాఫ్‌ను ఎపరీతంగా పెంచుతూ, మళ్లీ ఎన్నో కార్పొరేషన్స్ పెడుతున్నాము బ్రహ్మానంద రెడ్డిగారు ఎన్ని కోట్ల రూపాయలు రైతులను, ప్రజానీకాన్ని పీల్చి పిప్పిచేసి పన్ను వసూలు చేసినప్పటికీ, యీ అవినీతి పద్ధతుల విధానం అంత మొందించనిదే, వారు మన రాష్ట్రానికి ఏమీ చేయలేరు అసలు యీ కార్పొరేషన ప్రయోజనం ఏమిటి ? యీ కార్పొరేషన్ లేకపోతే అసలు పుస్తకాలు అచ్చుకావా ? గవర్నమెంట్ టెక్స్‌బుక్స్ ప్రింటింగ్ ప్రెస్ పెట్టారు దానికి ఒక డైరక్టర్ ఉన్నాడు ఆ పని ఆయన చేస్తున్నాడు ఆ డైరక్టర్ రేపు అట్లాగే ఉంటాడు రేపు అచ్చుచేయవలసింది అతనే రేపు టెండర్స్ ఇవ్వవలసినది అతనే అతనివల్ల కాకపోతే "నా ప్రెస్‌లో ఎక్కువ వర్క్ ఉంది, ఇంకో ప్రెస్ చేత చేయిస్తాను" అనిచెప్పి, హెచ్చుధర్యతో ప్రింటు చేయించవలసినది అతనే ఇప్పుడు యీ కార్పొరేషన్ పెట్టటంవల్ల జరిగేది ఏమిటి ? యీ కార్పొరేషన్ పుస్తకాలు వ్రాయించటానికా ? డిపార్ట్‌మెంట్ పుస్తకాలు వ్రాయించలేరా ? డైరెక్టర్ వ్రాయించలేరా ? వారు ప్రత్యేకంగా కొంతమందిని పెట్టి పరిశీలించి వ్రాయించటానికి అవకాశాలు ఉన్నాయి అట్లా చేయకుండా ఈ అవకతవకలు ఇట్లాగే కొనసాగటానికి యీ కార్పొరేషన్ పెడుతున్నట్లు కనబడుతున్నది ఇందుకు కార్పొరేషన్ ఉండాలనే ఐడియా సవ్యంగా లేదు పెద్ద పెద్ద పరిశ్రమలు అభివృద్ధి చేయటానికి కార్పొరేషన్ ఉంటే ఉండవచ్చును అంతేగాని, పుస్తకాలు అచ్చువేయుటంకూడ చాతకాకపోతే మీరు(ప్రభుత్వం) ఎందుకు పరిపాలన చేస్తున్నారో నాకు బోధపడటంలేదు ఈ విధంగా ప్రతిదానికి కార్పొరేషన్ ఏర్పాటు చేయటం సవ్యంగా లేదని నేను అభిప్రాయపడుతున్నాను పోనీ యీ కార్పొరేషన్‌లో ప్రభుత్వ జోక్యం తక్కువ ఉంటుందా అంటే అదిలేదు క్లాజు 12లో యీ విధంగా చెప్పారు గవర్నమెంట్ యే రూల్సు వగైరా అన్నీ తయారుచేసి పెడుతుంది దానిని అమలు జరపటానికి పైనుండి రిటైర్ అయినవారినో లేక ఎక్కడా ఏ పాట లేకుండా ఉన్నవారు ఎవరైన ఉంటే వారినో తీసుకువచ్చి ఆ కార్పొరేషన్‌లో వేసి, వాళ్ల పబ్బం గడుపుకోవటానికి వీలైన పద్ధతులలో కార్పొరేషన్ పెడతామంటున్నారు ఆ కార్పొరేషన్ ప్రభుత్వ కంట్రోలులోనే, ప్రభుత్వ డైరక్టర్ క్రిందనే ఉండాలని అనుకొన్నప్పుడు, ఆ పుస్తకాలు వ్రాసేవారినే, ఆ కమిటీనే ప్రభుత్వ కంట్రోలులో పెట్టుకొంటే వచ్చే నష్టం ఏమిటి ? కార్పొరేషన్ ప్రత్యేకంగా ఉండవలసిన అవసరంలేదు అయితే యీ బిల్లులో యీ క్లాజు ఉన్న తరువాత కార్పొరేషన్ ప్రత్యేకంగా ఉండవలసిన అవసరంలేదు.

Subject to the control of, and the directions issued by the Government and to such rules as may be prescribed in this behalf, it shall be the duty of the Corporation, to undertake the writing, compilation production, publication, sale and distribution [illegible]

ఇదికూడా డిపార్ట్‌మెంట్ మాదిరే ఉంటుంది అయితే శాసన [illegible]

మీద నోరెత్తి మాట్లాడేదానికి వీల్లేకుండా, శాసనసభ్యులు విమర్శించే అవకాశం లేకుండా, అక్కడ ఏవైనా అవకతవకలు జరిగినా మాదేమీ (ప్రభుత్వానిదేమీ) లేదు, అది అటానమస్ బాడీ అని చెప్పటానికి వీలుగా చేస్తున్నారు. మునిసిపాలిటీస్‌కు పెట్టే రూల్సు అన్నీ యీ కార్పొరేషన్‌కుకూడ పెట్టి, ఒక మునిసిపాలిటీలాగానే దీనినికూడా చూడటానికి ప్రభుత్వం సర్వాధికారాలు అట్టే పెట్టుకొని మనకుమాత్రం దానిని కార్పొరేషన్‌గా చెప్పటంలో ఉద్దేశ్యం — శాసనసభకు ఉన్నటువంటి అధికారాలు కొన్ని తీసివేయటానికే ఇది ఉపయోగపడుతుందితప్ప, ఇంతకన్నా వేరే ఏమీలేదని అభిప్రాయపడుతున్నాము.

ఇందాక ఆడిట్ గురించి చెప్పారు. ఎ. జి. ఆఫీసుఉంది. వారు ఇండిపెండెంట్‌గా చేస్తున్నారు. ఇప్పుడు ప్రత్యేకంగా దీనికి ఇంకో ఆడిటర్‌ను ఏర్పాటు చేయవలసిన అవసరంలేదు. ఈ కార్పొరేషన్స్‌కు కో-ఆపరేటివ్ సుగర్ మిల్స్‌కు ఎ. జి. ఆఫీసే ఆడిటర్స్‌గా ఉంటారు, వారే ఆడిట్ చేస్తారు అని చెబితే, కనీసం అక్కడ జరిగే అవకతవకలను చెక్ చేయటానికైనా అవకాశం ఉంటుంది.

కాబట్టి ఇప్పుడు ఈ కార్పొరేషన్ ఉండవలసిన అవసరమే లేదు. ఇప్పుడు ప్రభుత్వం యీ బిల్లు ప్రవేశపెట్టిన తర్వాత-ఇక దీనిని ఉపసంహరించుకొనే విషయంలో ప్రెస్టేజ్ ఇమిడి వుంటుంది కనుక, ఇప్పుడు ప్రవేశపెట్టిన బిల్లు ఉపసంహరించుకోవటంగాని, శాసన సభ్యులుచేసే విమర్శలు స్వీకరించటం గాని యీ ప్రభుత్వానికి ఎప్పుడూ అలవాటు లేదు. ఆ విధంగా చేస్తారని మేము అనుకోవటం కూడ చాల పెద్దవిషయంగా ఉంటుంది. దానిలో industrialist ఉన్నాడు. ఆయన ఉండాల్సిన పనిలేదు. శాసనసభా సభ్యులలో అనుభవంఉన్నటువంటి వారు దానిలో ఉత్సాహం ఉన్నటువంటి వారు, విద్యావిషయాలు ఎక్కువ తెలిసినవారు, నరసింహారావు గారి వంటివారు అనేకమంది ఉన్నారు. అలాంటి వారిని అయిదుగురో, పదిమందో దీనిలో ఉంచేటే నష్టం ఏమిటో నాకు బోధపడడంలేదు. Audit ను మాత్రం తపకుండా A. G. Office కు అప్పచెప్పాల్సిందే. ప్రత్యేకంగా గవర్నమెంటు ఎవరినో auditor ను వేస్తే, ఆ auditor వెడతాడు, అక్కడ కూర్చుంటాడు భోజనం చేస్తాడు. వస్తాడు, తప్పుడు report వ్రాయడం యిది జరిగేటటువంటి పరిస్థితి. అందువల్ల వీటన్నిటిని ఓరిగి ఆలోచించాల్సిన అవసరం వున్నది. కాని దీనిని చూసేటట్లయితే ఈ నాటికి ఎక్కడా కూడ అవుపడడం లేదు. అనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నాను.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :—అధ్యక్షా, ఈ బిల్లు రీజనల్ కమిటీకి వెడుతుందని మంత్రిగారు చెప్పినట్లుగా ఉన్నది. తరువాత సెలెక్టుకమిటీకి పంపిస్తారా?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—వావిలాల గోపాలకృష్ణయ్య గారి amendment ఉన్నది. అది ఎట్లా అయితే అట్లా అవుతుంది.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :—చాలసంతోషం. ఆ amendment ను గట్టిగా support చేస్తున్నాను. ఈ బిల్లు విషయంలో ఈ ప్రక్కనుంచి వచ్చిన ఉపన్యాసాలు విన్నట్లయితే ఈ బిల్లులో ఉన్న ఆంతర్యం చాల మటుకు బోధపడుతుంది.

మొట్టమొదట నేను మాట్లాడ డానికి చాల అనుమానించాను మేము ఒకరితో ఒకరు మాట్లాడుకోలేదు ఇప్పుడే Business Advisory Committee లో ఈ బిల్లు చూశాము ఎవరి అభిప్రాయము ఎలావుంటుందో అనుకున్నాము కాని ఏదైతే నేను మాట్లాడ దలచుకొన్నానో అదే వావిలాల గోపాలకృష్ణయ్యగారు మాట్లాడారు నాగిరెడ్డిగారు మాట్లాడినారు వెంకటేశ్వర్లుగారు మాట్లాడినారు బహుశః రాజగోపాల నాయుడుగారు కూడ గట్టిగా మాట్లాడతారు కొన్నాళ్ళ క్రిందట మేము ఏదో ఒక అభిప్రాయంలో ఉండేవాళ్ళం స్వరాజ్యం వచ్చింది గదా! ప్రజలంతా ప్రతినిధులను శాసనసభలకు పంపిస్తున్నారు కాబట్టి వీలైనంత మటుకు లాభం వచ్చేవ్యవహారాలన్నీ గవర్నమెంటు వారు తీసుకొంటే మంచిదని అనుకొనే వాడిని దానినే క్లుప్తంగా మాట్లాడితే nationalisation అనే proposition ను మేము చాలమందిమి accept చేస్తూ ఉండేవాళ్ళం అయితే nationalisation ఏ ప్రాతిపదికపైన కోరాము అంటే-నడుస్తున్నటువంటి గవర్నమెంటు efficient గా ఉంటుందని ఎప్పుడూ కూడ corruption లేకుండా ఉండే గవర్నమెంటు ఉంటుందనే basis పైన nationalisation మంచిది మంచిది అని మేము ఎప్పుడూ argue చేస్తూ ఉండేవాళ్ళం ఇప్పుడు కూడ theory వచ్చినట్లయితే అలాగే argue చేయడానికి అవకాశం ఉంటుంది కాని ఎవరైతే ముఖ్యమైన పార్టీలు ఉన్నాయో వారంతమందీ ఈ రోజున ఈ బిల్లు వద్దని అంటున్నారు. ఎందుచేతనంటే-ఏ theory అయినప్పటికీ అనుభవాన్ని బట్టి modify చేసుకోవలసివస్తూ ఉంటుంది అందులో ముఖ్యంగా యిది ఒకటి చాల చూస్తున్నాము Public Undertakings ఉన్నచో ల్గా-దేశంలో ఉన్న డబ్బు, అందులో ప్రజలను పీడించి తీసిన డబ్బు, పన్నులు హెచ్చుగా వేసి తీసిన డబ్బు పైదేశాలనుంచి హెచ్చు వడ్డీమీద అప్పుతీసుకు వచ్చినడబ్బు ఏవిధంగా దుర్వినియోగం అయిపోతున్నదో, ఏ విధంగా ఈ public undertakings అన్నీ నష్టంగా నడుస్తున్నాయో మీ అందరికీ తెలిసినవిషయమే Central Government లో 46 undertakings ఉన్నాయి అందులో 36 undertakings లో లాభం చూపిస్తారు మిగిలిన 12 లో వచ్చేది నష్టం మొత్తంమీద Central Government public undertakings అన్నిటికీ కూడ 12 కోట్ల రూపాయలు నష్టం అని Last Year Auditor General వ్రాశాడు గవర్నమెంటు ఈ మోస్తరుగా నడుస్తున్నది కాని అది కేవలం bonafide mistake అయితే పరవాలేదు. ఏదో కొంతవరకు దిద్దుకొనేందుకు అవకాశం ఉంటుంది కాని ఇప్పుడు రాజ్యంలో జరుగుతున్న వ్యవహారాలు, nominations అయితే ఏమి, selections అయితే ఏమి, మిగిలిన contracts అయితే ఏమి ఇందాక ప్రశ్నోత్తరాల సమయంలో వచ్చిన హిందీ text books విషయం ఆలోచించినా జరుగుతున్న వ్యవహారాలు, అక్కడ ఉన్నటువంటి మనస్తత్వాన్ని బట్టి చూసినట్లయితే, ఏ nationalisation అయితే మేము మంచిది అని అనుకొనే వాళ్ళమో ఆ nationalisation ఇటువంటి గవర్నమెంటు ఉన్నంత కాలం postpone చేస్తే చాల బాగా ఉంటుందని మాకు అందరికీ తోస్తున్నది.

Nationalisation మంచిది? ఎప్పుడు? మంత్రివర్గం బాగా efficient గా ఉండి

ఎక్కడా corruption కుచోటు యివ్వకుండా ఉండి, ఎక్కడా wastage అనేది ఒప్పుకోకుండా ఉన్నట్లయితే nationalisation చాల మంచిది. ఇందులో corporation పెడుతున్నారు. ఇది corporation కాదు, autonomous body కాదు Government body కాదు. ఇది ఏమిటో? Neither fish, nor flesh, neither goose nor herring అన్న మోస్తరుగా ఉన్నది. ఇప్పుడే చదివి వినిపించారు. ఎన్నెన్ని directions ఎన్నెన్ని rules ఎన్నెన్ని ఏర్పాట్లు అన్నీ కూడ గవర్నమెంటు దగ్గరకు వెడుతూ ఉంటాయి. అది మాత్రం corporation It shall be a Corporation aggregate, or it shall be a Corporation sole అందులో మాత్రం వ్రాస్తారు. ఇది ఎందుకు పనికివస్తుంది? మా మిత్రులు అంతా చెప్పిన మోస్తరుగా inconvenient అయిన ప్రశ్నలు ఏవైన వచ్చినట్లయితే అది autonomous, Corporation ఆ విషయం చర్చించడానికి వీలులేదు అంటారు. ఈ మధ్య వస్తున్నటువంటి యిబ్బంది అంతా ఏమిటంటే Legislative control లో నుండి Government expenditure ఎంత తగ్గించివేయాలి, ఎంత exclude చేయాలి అనే ఒక wave వచ్చింది. గత 5, 6 సంవత్సరాల నుంచి కూడ దేశం మొత్తం మీద చాల కోట్ల వస్తున్నటువంటి wave ఏమిటంటే వీలైనంతమటుకు legislative control లో నుంచి public expenditure యొక్క scrutiny తగ్గించి వేయాలి అనే భావం మంత్రిగారికి సరిగా నేను చెప్పినటువంటిది ఆయన ఉద్దేశ్యంలో లేకపోవచ్చు. కాని atmosphere లో యిదంతా ఉన్నది. Government atmosphere అనేసరికి Delhi అనండి, Hyderabad అనండి తగ్గించి వేయాలి అనే భావం, పూర్వకాలంలో మీరు అన్నారు గదా nationalisation అని పూర్వ కాలంలో కార్పొరేషన్స్ బాగా పని చేస్తాయి అన్నారు గదా! కాబట్టి మీ మొహం మీద పెడుతున్నాము అని ఈ corporations అన్నీ తీసుకువస్తున్నారు. మిత్రులు చెప్పిన మోస్తరుగా మిగిలిన corporations ఏ విధంగా జరుగుతున్నాయో ఎంతెంత నష్టం వస్తున్నాయో, అందులో అన్నిటికన్నా out standing example మన R T C ఏ విధంగా నడుస్తున్నదో, మిగిలిన mining [illegible] development corporation ఒకటి పెట్టినట్లు ఉన్నది. వాటి [illegible] విధంగా నడుస్తున్నాయో మీకు అందరికి గుర్తు ఉన్నది. అటువంటి వాతావరణంలో, corruption అవుతున్నటువంటి వాతావరణంలో, favouritism హెచ్చు అయిపోతున్నటువంటి వాతావరణంలో ఈ రోజున మేము monopoly తీసుకుంటాము అని, ఒక corporation create చేస్తాము అన్నట్లయితే పోని corporation కైనా యిది యిచ్చేస్తారా అంటే యివ్వండి. ప్రభుత్వం యిప్పుడు పెట్టిన డబ్బు అంతా అప్పుగా యిచ్చి corporation కు సంపూర్ణంగా అప్పజెప్పండి. పూర్వకాలంలో మొట్టమొదట railway board East India Company ఎలా form చేశారో ఆ మోస్తరుగా చేయండి. చేసి complete గా దానికి యివ్వండి. ఇచ్చినట్లయితే వాళ్ళు Educationists అందరినీ వేసుకొని దేశానికి ఏదైతే పనికివస్తుందో Government policies ఎలా ఉన్నాయో అవన్నీ ఆలోచించి పిల్లల దగ్గరనుంచి పెద్దవాళ్ళు అయ్యేవరకు ఎటువంటి పుస్తకాలు వ్రాయాలి, ఎటువంటి పుస్తకాలు అమ్మాలి, ఏ విధంగా అమ్మాలి, ప్రజలకు అందుబాటులో ఎలా ఉండాలి అనేది వారు

ఆలోచిస్తారు, ఇప్పుడు యిది అటువంటిది కూడా కాదు గవర్నమెంటు దగ్గరనుంచి రోజూకూడ telephone లో తాఖీదులు వెళ్లడానికి ఇవి వ్రాస్తున్నారు Accounts యిప్పుడే వెంకటేశ్వర్లుగారు చెప్పారు Accountant General చేతిలోకి వెళ్ళడానికి ఏమి వీలులేదు ఉద్యోగస్థులను వేస్తున్నారు మేము అనేక పర్యాయము committees లో చెపుతున్నాము Ex officio అని corporations లో గాని public undertakings లో గాని officers ను ఎప్పుడూ వేయకండి ఈ ex officio లో ఉన్నటువంటి వారు అక్కడ number fill చెయడానికి పనికివస్తున్నారు తప్ప ఆ వ్యవహారాలు అన్నీ చూడడానికి వారికి అవకాశం ఉండదు ఇప్పుడు దీని composition లో finance department ex officio, education department ex-officio Universities వారు nominate చేసినవారు ex-officio Director of Public Instruction ex officio Director of Public Instruction కి ఏమి పనిలేదు అని చెప్పండి చెపితే ex officio గా వేయండి Administrative functions ఏమిలేవు ఆయనకు బహుశః 24 గంటలలో 23 గంటలు leisure లో ఉన్నాడేమో ఆ ఉద్దేశ్యంతో వేశారా? D P I ని ex officio గా? Finance Department లో అంతమంది మనుష్యులు ఖాళీగా ఉన్నారా? మేము అన్నిచోట్ల కూడ చూస్తున్నాము మీరు ex-officio గా మీ department వాళ్లను ఎప్పుడూ కూడ వేయకండి వేసినట్లైతే పనికూడ జరగదు ఇక్కడ కమిటి పనికూడ సరిగా జరగదు ఇంతా అయిన తరువాత కమిటివారు ఏదైన తప్పు జరిగినట్లయితే గవర్నమెంటువార మళ్ళీ తప్పుకుంటూ ఉంటారు అది కమిటి decision మేము ఒప్పుకోవడం లేదు అని మళ్ళీ ఉన్నదంతా వారే వీరే ఈ మోస్తరుగా అంటున్నది అందుచేత దీని compositionకూడ ఏమి బాగలేదు అని మనవిచేస్తున్నాను

నేషనలైజేషన్ మంచిదా, చెడ్డదా? అనిలేదు కంప్లీట్‌గా ఒక స్టాట్యుటరీ కార్పొరేషన్ వీటి పబ్లికేషన్‌కొరకు మేము క్రియేట్ చేశామని చెప్పండి, మేము సపోర్ట్ చేస్తాం అంతేగాని, ఇప్పుడున్న డిపార్టుమెంటుకు యింకొక డిపార్టుమెంటుగా దానిని ఏర్పాటుచేసి, దానికి కార్పొరేషన్ పేరుపెట్టి మీరు ఆత్మవంచన చేసుకుని, మమ్మల్ని వంచించడం వల్ల లాభం లేదని మనవిచేస్తున్నాను ఇందులో ఎన్నిపొరబాట్లు వున్నవో అన్ని పొరబాట్లను సభ్యులు చెప్పారు ఇందులో ఇండస్ట్రియలిస్టును చివర వ్రాశారు నా అనుమానం యీ బిల్లు ఆరిజిన్, వారే, ఆ ఇండస్ట్రియలిస్టే పెట్టి వుంటాడు. ముందే వచ్చినట్లయితే చాలా అల్లరి అవుతుందని చివరిలో పెట్టారు నాలుగైదు ఏళ్లు అయిన తర్వాత తప్పకుండా నష్టం వస్తుంది కాబట్టి యిదికూడా ఆంధ్ర పేపర్ మిల్లు, ఆజంజాహి మిల్లు మొదలైనవాటి మోస్తరుగానే నష్టం వస్తుందని ఆ ఇండస్ట్రియలిస్టుకు కూడా అప్పచెప్పడం జరుగుతుంది ఆ మోస్తరుగా యిది కనబడుతున్నది. [illegible] మెమొరాండంలో చూపిన విధంగా దాదాపు అరవై లక్షలు [illegible], Text Books Printing కొరకు అంతా తయారుచేసి మీకెవరికి [illegible] [illegible] లెజిస్లేచర్ శాంక్షన్ [illegible] తీసుకుని, [illegible] [illegible] [illegible]

నష్టం వస్తున్నది కాబట్టి, ఆ ఇండస్ట్రియలిస్టుకు యిచ్చేస్తున్నామని చెప్పడానికి యిది long ranged plan తప్ప మరొకటి లేదని మనవిచేస్తున్నాను

దోమతెరలో దూరిన దోమ మోస్తరుగా ఆ ఇండస్ట్రియలిస్టు ప్రవర్తిస్తాడు మరి లేకపోతే, ప్రతి సెక్షనులోను అడుగడుగునా గవర్నమెంటు కంట్రోలు వున్న యీ కార్పొరేషన్‌కు ఆ ఇండస్ట్రియలిస్టు ఎందుకు ఒప్పుకుంటాడు? వారికి ఫోర్‌సైట్ ఎక్కువ గవర్నమెంటుయొక్క లక్షణం క్షుణ్ణంగా తెలిసినవారు గనుక, ఇంతకు పూర్వం ఇండస్ట్రియల్ ఎంటర్‌ప్రయిసెస్‌లో గవర్నమెంటు ఏ విధంగా చేసినదో తెలిసినవారు గనుక వీటన్నింటికి ఒప్పుకుంటున్నారు ఈ కార్పొరేషన్ గనుక మనచేతిలో వుండాలంటే Arab and the Camel లాగా ప్రవర్తించకండి ఒకవేళ మంత్రిగారికి యింటిలో వచ్చే సాంకేతిక బాధకాలు తెలియకపోవచ్చు ఆ విధంగా జరుగుతుందని ఊహ చేయకపోవచ్చు ఇంకో ఉద్దేశం ఉండకపోవచ్చును ఎందుకంటే- వారు ఎక్కడా బయటపడకుండా చివర వస్తారు అందుచేత- ఇందులో యిటువంటి యిబ్బందులన్నీ వున్నాయని మనవిచేస్తున్నాను లేదా నేను యింతకుముందు చెప్పినట్లుగా కంప్లీట్‌గా ఒక కార్పొరేషన్‌గా చెయ్యండి కార్పొరేషన్‌గా యిచ్చెయ్యండి ఇచ్చేదంతా లోన్ క్రింద యివ్వండి అంతేగాక, ఇందులో ఇంగ్లీషు వ్రాయడం కూడా రెండర్థాలు వచ్చేట్లుగా వ్రాశారు పన్నెండవ క్లాజ్‌లో వారికి ఏమేమి పవర్సు వున్నాయో చూడండి టెక్స్ట్ బుక్స్ వ్రాయించడానికి, కంపైల్ చేయించడానికి, అన్ని పవర్సు వున్నాయి వారందులో చెప్పినమాట ప్రకారం అందులోకి జనరల్ రీడింగ్ బుక్సుకూడా వస్తాయా? రెండర్థం రావాలని యీ మోస్తరుగా వ్రాశారు? అసలు వారి ఉద్దేశం ఏమిటి? ఎటువంటిపుస్తకాలు అచ్చువేయాలని అనుకుని యీవిధంగా వ్రాశారు? దీనినొక ప్రాపగండాగా ఉపయోగించుకొనడానికి చేసే మార్గం తప్ప మరొకటి కాదని మనవిచేస్తున్నాను అన్నీ నేషనలైజ్ చేస్తున్నాముగదా యిదివరకు టెస్టుబుక్స్ నేషనలైజ్ చేశాముగదా [illegible] యిది కూడా చేస్తున్నామని చెప్పుకోవడం, వాదించడం తప్ప మరొకటి [illegible] కాని, అక్టోబర్ 25 పర్వదినం వచ్చినప్పటికి యింకా పుస్తకాలను సమయానికి అందివ్వలేకపోతున్నారు ఇటువంటి యిబ్బందులను తొలగించడానికి గాను కార్పొరేషన్‌ను ఏర్పాటు చేస్తున్నామని చెప్పగలరా? ఆ ఉద్దేశాలు దీని ద్వారా నెరవేరతాయా? నెరవేరే ఆశ యిందులో కనిపిస్తున్నదా? ఆ ఆశ ఏమీ కనిపించదు వారు ఆశించేవి, పైకి చెప్పేవి ఏవీ కూడా దీని ద్వారా సాధింపబడతాయనే ఆశ కనబడడంలేదు అందుకు అనుగుణమైన ప్రాతిపదిక ఏమీ యిందులో కనబడడంలేదు ఎందుకంటే-యింతకుముందు గవర్నమెంటు నిర్వహించిన ఎంటర్‌ప్రైసెస్‌లో దేనిని గమనించినా యీ ఆశ కనబడదని మనవిచేస్తున్నాను నేషనలైజేషన్ కావాలని కోరే వారికికూడా సంతృప్తి కలగని విధానాలను వారు అవలంబిస్తున్నారు అందువలన రీజినల్ కమిటీకి వెళ్ళిన తరువాత సెలెక్టు కమిటీకి పంపించాలంటే అదేమీ కష్టమైనదికాదు తొందరపడకుండా, సెలెక్టకమిటీకి పంపించి, మళ్ళీ కూర్చుని, ఇందులోని మంచి చెడ్డలను పూర్తిగా ఆలోచించి, అవసరమైతే

కొన్నింటిని మార్చుకొనే అవకాశం వస్తుంది కాబట్టి సెలెక్టుకమిటీకి పంపించే ప్రపోజల్‌ను నేను హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను

శ్రీ పి రాజగోపాలనాయుడు - అధ్యక్షా ఎన్నిక ప్రభుత్వం శరణార్థులకు పునరావాసం కల్పించడానికి ఏర్పాటు చేసే పథకాలలో యీ పుస్తకాల కార్పొరేషన్ పథకం ఒకటి ఎవరయితే మంత్రులుగావుండి, శాసనసభ్యులుగా ప్రజలచేత ఎన్నుకోబడకుండా వారి విశ్వాసరాహిత్యాన్ని పొందినారో అలాంటివారికి పదవులు కల్పించడానికి యిలాంటి వాటిని తీసుకువస్తున్నారు ఇదివరకు ఏర్పాటు చేసిన అటానమస్ బాడీస్ ఖాదీ బోర్డు, ఎలక్ట్రిసిటీ బోర్డు, లేక ఇండస్ట్రియల్ కార్పొరేషన్, మొదలైన యితర కార్పొరేషన్స్ ఇటువంటి వాటిని గమనించితే వారికి పదవులు కల్పించడానికి ఏర్పాటు చేసినవనే విషయం ఖచ్చితంగా తెలుస్తుంది ఇదివరకు వున్న అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని నేనీ విషయాన్ని చెబుతున్నాను దానిని ప్రభుత్వం కాదనగలదా? అని నేను అడుగుతున్నాను అలాంటి పద్ధతి అవలంబించకూడదని నేను మనస్ఫూర్తిగా కోరుతున్నాను ఇప్పుడు నేషనలైజేషన్ కొశ్చెన్ వచ్చినది దీనిని శ్రీ పట్టాభిరామారావు గారు మంత్రిగా వున్నప్పుడు తీసుకువచ్చారు అప్పుడె మా పార్టీ దీనిని వ్యతిరేకించినది కాని, కమ్యూనిస్టుపార్టీ దీనిని సమర్థించినది కమ్యూనిస్టుపార్టీకి, కాంగ్రెసుకు సిద్ధాంతాలలో ఏమీ భేదంలేదు వారూ నేషనలైజేషన్ కావాలనే వారే

శ్రీ టి నాగిరెడ్డి — కమ్యూనిస్టు పార్టీకి, కాంగ్రెసుకు సిద్ధాంతాలలోను, ఆచరణలోను, విధానాలలోను అన్నింటిలోను తేడా వున్నది

శ్రీ పి రాజగోపాలనాయుడు — వారు అలా అంటున్నారు కాని ఇద్దరూ కూడా నేషనలైజేషన్ అనేదానిని ఒప్పుకుంటున్నారు అనాడు పట్టాభి రామారావు గారిని కమ్యూనిస్టుపార్టీ సమర్థించింది అందుకు వారానాడు ఓటు చేశారు కూడా ఇందులో వచ్చే చిక్కులన్నీ ఆనాడు మేము చెప్పాము ఇందులోచాలా లోపాలున్నాయని చాలా నష్టం రాబోతున్నదని, మేము చెప్పినప్పుడు అందుకు వారప్పుడు అంగీకరించలేదు మమ్మల్ని విమర్శించారు పట్టాభి రామారావుగారు విమర్శచేస్తుంటె అందులో వీరుకూడా భాగం పంచుకున్నారు అలాగే రేపు ఫుడ్ కంట్రోలు కూడా రాబోతున్నది దానినికూడా కమ్యూనిస్టు పార్టీ సమర్థించబోతున్నది (Interruption) ఎప్పుడైనా చెప్పగలను కాదని వారిని చెప్పమనండి సామాన్య ప్రజలయొక్క జీవన పరిస్థితులను తన గ్రిప్‌లో పెట్టుకొనడానికి ప్రభుత్వం ఏ కార్యక్రమాన్ని అనుసరిస్తుందో దానినంత కమ్యూనిస్టు పార్టీ తప్పనిసరిగా సపోర్టుచేస్తుంది కమ్యూనిస్టుపార్టీ సపోర్టుతో కాంగ్రెసువారు యీ విధానాన్ని అనుసరిస్తున్నారు అలాగే వారి సహాయంకూడా వీరికివున్నది ఇదివరకు ఆర్. టి సి మొదలైన విషయాలు వచ్చినప్పుడు ఉపన్యాసాలలో మాత్రం విమర్శచేయడం చివరకు సపోర్టు చేయడం జరిగింది రేపు వచ్చే ఫుడ్ కంట్రోల్ మొదలైన విషయాలలో కూడా వారు అలాగే ప్రవర్తిస్తారు వారికి మాకూ అన్నింటిలో విభేదమున్నదంటూ చివరికి సపోర్టుచేస్తూ వుంటారు. ఈ కాంగ్రెసు గవర్నమెంటులో నెపోటిజం ఎక్కువగా వున్నది. అందువల్ల వారు

ఫెయిల్ అవుతున్నారు నేషనలై జేషను ఆ నేదానిని పూర్తిగా విధ్వంసం చేయడానికి ప్రయత్నం చేస్తున్నారా అనేరీతిగా ఒకవిధమైన థీరీ బిల్డ్ అప్ చేస్తున్నారు నేను వారికి చెప్పేదేమంటే - యీ రెండింటిలో వారు ఏదో ఒకటి తేల్చుకోవాలి నేషనలైజేషను అనేది అసలు తప్పు అందువల్ల యిలాంటి చిక్కులు వస్తున్నవి కాబట్టి నేషనలైజేషను మీరు సపోర్టు చేయవద్దు అని వారికి మనవి చేస్తున్నాను

శ్రీ వి విశ్వేశ్వరరావు —నేషనలైజేషను అ-తా చెడ్డదికాదు అది అమలు చేయడంలో చెడ్డతనం చాలా వున్నది కాబట్టి దానిని విమర్శించవలసిన అవసరం వున్నది కాని, నేషనలైజేషనే తప్పు అంటే ఎట్లా? అదే కమ్యూనిస్టు పార్టీకి, స్వతంత్రపార్టీకి వున్న తేడా?

*Mr Deputy Speaker*—Let us not make a symposium Let us go on with the Bill

శ్రీ పి రాజగోపాలనాయుడు —ఇప్పుడు వారొక అభిప్రాయానికివచ్చారు ఈ గవర్నమెంటు వున్నంతవరకు నేషనలైజేషను అంటే భయంగావుంది అంటున్నారు ప్రభుత్వం నేషనలైజేషన్ అనే ప్రాతిపదిక తెచ్చి, అధికారం హస్తగతం చేసుకోవాలనుకుంటున్నప్పుడు అయినాసరె ప్రతి మెజరునుకూడ కమ్యూనిస్టు పార్టీ వ్యతిరేకించాలని నేను వారిని కోరుతున్నాను ఆవిధంగా అయితే కనీసం కాంగ్రెసు గవర్నమెంటు వున్నంతవరకు అయినాసరె ప్రజలను రక్షించడానికి వీలుంటుందని నేను విశ్వశిస్తున్నాను. మొట్టమొదట కాంగ్రెసువారు తీసుకు రాబోయేవిధానాల్లో ప్రజల జీవనపరిస్థితులను కిగింపు చేయడానికి, యిబ్బందులలో పెట్టడానికి కారణభూతం కాబోతున్న వాటన్నిటినీ ఎదిరించాలని కోరుతున్నాను ఇక్కడ, ఫినాన్షియల్ మెమొరాండం యిచ్చారు ఇందులో టెక్స్ట్ బుక్ ప్రెస్‌కు ఏ అడ్వాన్సులు యిచ్చారో అవి మాత్రమే యిచ్చారు అధ్యక్షా, సాధారణంగా అసెంబ్లీ సభ్యులకు, వారిద్వారా ప్రజలకు మొత్తం సమాచారం యివ్వాలి నేషనలైజేషన్ ఆఫ్ టెక్స్ట్‌బుక్స్ పూర్తిగ విఫలమయిందనడానికి రెండు మూడు కారణాలు అపొజిషనువారు చెప్పారు ఒకటి, విద్యార్థులకు పుస్తకాలు సప్లయిచేయడం లేదనేది, అప్పుడు మంత్రిగావున్న పట్టాభి రామారావు గారు మేముయిప్పుడే తెచ్చాము కనుక వెనువెంటనే ఏమీ చేయలేక పోతున్నాము. తప్పనిసరిగా అభివృద్ధిచేస్తాము అన్నారు. ఈనాడు ముఖ్యమంత్రిగారి తరఫున మాట్లాడబోతున్న లా మంత్రిగారు కూడ చెప్పబోయేదేమంటే లోపాలు వుండనేవుంటాయి. వాటిని సవరిస్తామని, కాంగ్రెసు గవర్నమెంటు వచ్చిన తరువాత సుమారు 12 సంవత్సరాలుగా మంత్రులు చెప్పిన ఉపన్యాసాలు తిరిగిచూస్తే తెలుస్తుంది లోపాలున్నాయి, వాటిని సరిదిద్దుకుంటూ పోవాలి గాని ఎగ్జాగరేట్ చేసి దానిమీదనే ఎక్కువ కాన్‌సెంట్రేట్ చేయడం మంచిది కాదు అంటారు లోపాలుంటే, స్పెసిఫిక్ కెస్ వుంటే చెప్పండి, సరిదిద్దుకుంటామని చెప్పారు దానినే యిప్పుడుకూడ చిలుకపలుకుగా, స్టీరోటైప్డ్ ఆన్సరుగా చెప్పబోతున్నారని నేను ముందుగానే చెప్పగలను పుస్తకాలు సప్లయి కావడంలేదు నేను కొంతమందిని ప్రోగ్రెస్ రిపోర్టులడిగి చూచాను కొంతమందికి సున్నలు చుట్టి వున్నాయి మీరు బాగా చదివేవారేకదా, సున్నలు

ఎందుకు వచ్చాయి అంటే యీ సంవత్సరం పుస్తకాలు రాలేదు మేము వాటి ముఖమే చూడలేము అంటున్నారు ఎలిమెంటరీ ఎడ్యుకేషనుకు సంబంధించిన పుస్తకాలు నేషనలైజ్ చేస్తున్నారు అసలు పుస్తకాలు లేక ప్రాతిపదిక చదువే లేకుండా వున్నట్లయితే రేపు హైస్కూలు ఎడ్యుకేషనుతో స్టాండర్డు ఎట్లా వుంటుంది? ఎస్ ఎస్ ఎల్ సి లో స్టాండర్డ్సు ఎందుకు తగ్గాయో రేపు మళ్లా అంచనాలు వేయాలి, కమిటీలు వేసి ఎంక్వయిరీ చేయించాలి కాని, దానికి ప్రభుత్వమే ఒక కారణంగా వుంటోంది పుస్తకాల ధర విపరీతంగా పెంచారు అన్నారు ఎందువల్ల పెంచవలసి వచ్చింది? ఇంతకు ముందు వేస్తున్న పుస్తకాల కంటె ఎక్కువ అభివృద్ధి చేసినదేమిటి? పేజీలు ఎక్కువ పెంచారా? గెటప్ పెంచామంటున్నారు ఈ ధర పెట్టినట్లయితే దీనికి 200 రెట్ల గెటప్ ప్రయివేటువారే తెచ్చేవారు ప్రయివేటువారు లాభాలు సంపాదించుకుంటున్నారని ప్రభుత్వానికి మనసుకు కష్టము అసలు నేషనలైజేషను అనేసూత్రం ఎందుకు వచ్చిందంటే ఎవరో లాభాలు పొందుతున్నారు వారెందుకు ఆ లాభాలు పొందాలి అని వారు ఎంత శ్రమ చేస్తున్నారు, ఎంత లాభాలు పొందుతున్నారు శ్రమకు తగిన ఫలితం అనుభవిస్తున్నారా లేదా అనేది చూడకుండా అసలు ప్రవేటు ఓనర్ షిప్ అంటే వున్న విద్వేషం యిది ఎవరైన సరే చిల్లర అంగడి పెట్టుకొని దోసెలు పోసి అమ్ముకుంటుంటే రేపు ప్రభుత్వమే ఆ దోసెలు పోసి అమ్మడానికి ప్రయత్నం చేస్తుందేమోననుకుంటున్నారు అట్లాగే చేస్తారని పెద్దలు శ్రీ విశ్వనాథం గారు కూడ చెబుతున్నారు కాబట్టి, దోసెలు పోయడం సెనగలు అమ్మడం వంటి స్థితికి యీ ప్రభుత్వం వస్తుందని నేను అనుకొంటున్నాను టెక్స్టుబుక్ ప్రెస్ వుంది ప్రెస్‌లో వున్న వారికిగాని, పుస్తకాలు తీసుకుంటున్న తలిదండ్రులకు గాని ఏవిధమైన సౌకర్యం కలిగించారు? ఏ సెక్షనుకు సౌకర్యం కలిగించారు? ఉన్నవారిని ఊడ్చినారు

*( Mr Speaker in the Chair )*

వారి స్థానంలో ప్రభుత్వం ఏమీ చేయలేకుండా పోయింది అందువల్ల, ఎవరైనా జీవనభృతి కలిగివుంటే దానిని తీసేయడమే వారి పనిగా వుంది కొంతమంది కాంగ్రెసు ఎం పి లను జపాన్ పంపించారు వెళ్లి వచ్చిన ఒక ఎం పీ గారు ఒక పుస్తకం వ్రాశారు అది మన లైబ్రరీలో కూడ వుంది జపానులో గవర్నమెంటు ఒక చిన్న పరిశ్రమను పెట్టుతుంది అది లాభం వచ్చేట్లు చేస్తుంది మొట్టమొదట నష్టం ప్రభుత్వమే భరించి లాభం వచ్చిన తరువాత ప్రజలకు అమ్ముతుంది అని వారు వ్రాశారు మన దేశంలో దానికి తలక్రిందులుగా జరుగుతోంది ఎవరైనా కష్టపడి ప్రెస్ పెట్టుకొని మొదట్లో నష్టం పొంది ఆ తరువాత కొంత్తో కూంత్తో లాభం సంపాదించబోయేటప్పటికి ఎటుతిరిగి లాభాలున్నాయి కాబట్టి దానిని ప్రభుత్వం తీసుకోవాలంటున్నారు ఎవరైనా ఒక చిన్న పరిశ్రమ పెట్టారనుకోండి ఉత్పత్తి చేసిన దానిని అమ్మడానికి చాలా కష్టం దానికి ఎక్కడెక్కడ మార్కెటు వున్నది ఎక్కడెక్కడ రా మెటీరియల్ దొరకుతుంది అన్నీ తెలుసుకొని [illegible] లాభం వస్తున్నది. కాబట్టి నేను [illegible]

ప్రభుత్వం జపానులోని పద్ధతికి పూర్తిగా తల్లక్రిందులుగా మన ప్రభుత్వం వ్యవహారం చేస్తోంది ప్రక్కవారు పచ్చగా వుంటే కడుపుబ్బుతుంది అని రైతులలో ఒక సామెత వుంది అందువల్ల, ఎవరైనా ఎచ్చుగా నడచితే వారిని క్రిందకు తేవడమే పని దానిని కంట్రోలు చేస్తాము, మేమే నడిపిస్తాము అనే పద్ధతిలో ప్రభుత్వం పోతోంది ఇందులో అడ్వాన్సెస్ యిచ్చారు కాని, ఎంత ఆదాయం వచ్చింది, ప్రైసెస్ ఎంత, ఎన్ని పుస్తకాలు అమ్ముడుపోయాయి, ఎంతమంది విద్యార్థులున్నారు, ఎంతమందికి అమ్మారు, ప్రెస్‌లో ఎన్ని ముద్రవేశారు, ప్రయివేటు ఏజన్సీలకు ఎంత యిచ్చారు కెపాసిటీ ఏమిటి, ఏవిధంగా రూపొందించబోతున్నారు అనేవేమీ మంత్రిగారి ఉపన్యాసంలో లేవు ఇక్కడ బిల్లు ప్రవేశపెట్టినప్పుడు ఆబ్జక్ట్స్ అండ్ రీజన్స్ చదువుకోండి యీ విధంగా చేయబోతున్నాము కాబట్టి ఆమోదించండి అంటున్నారు అసలు దాని వివరాలు ఏమిటి, నివేదిక ఏమైనా యిక్కడ పెట్టారా? ఎన్ని ఏండ్లనుంచి యీ పని చేస్తున్నారు యిన్నేళ్లనుంచి సాధించిన అభివృద్ధి ఏమిటి అనేది మా ముందు పెట్టకుండా, చర్చ లేకుండా, యీ నాడు ప్రభుత్వంలో ఒక డిపార్టుమెంటు వున్నది, దానిని కార్పొరేషనుగా మార్చబోతున్నాము దానికి ఒప్పుకోండి, ఇదివరకు చేస్తున్న దానినే యింకొక సంస్థకు అప్పగిస్తున్నాము, ఇందులో వున్న చిక్కేమిటి అంటారు తప్ప ఇట్లా చేస్తున్నాము, యీ అభివృద్ధి సాధించాము భవిష్యత్తులో కూడ యీ అభివృద్ధి సాధించబోతున్నాము అని యిక్కడవున్న శాసన సభ్యులనేకాక ప్రజలందరినీకూడ మన ప్రభుత్వం కన్విన్స్ చేయగలిగి వుండాలి అట్లాగాక సందేహాలన్నీ అట్లాగే వుంచి, అసెంబ్లీకి కావలసిన సమాచారం యివ్వకుండా, యిష్టం వచ్చినట్లు చేసుకొనిపోతామంటే కష్టంగా వుంటుంది రెండవది ఇంతకు ముందు అసెంబ్లీలో నాగేశ్వరరావుగారు స్పీకరుగా వున్నప్పుడు ఆర్ టి సి ఏన్యువల్ రిపోర్టు అసెంబ్లీ ముందు పెట్టాలా లేదా అనేది పెద్ద ప్రశ్నగా వచ్చింది ప్రభుత్వం పెట్టడానికి వీలు లేదన్నారు అప్పుడు శ్రీ పట్టాభిరామారావుగారు మంత్రిగా వున్నారు అది అటానమస్ బాడీ కాబట్టి అసెంబ్లీ ముందు పెట్టవలసిన అవసరం లేదన్నారు దానిమీద అసెంబ్లీలో రెండుదినాలు చర్చ జరిగింది అప్పుడు, అటానమస్ బాడీ అయినా డెయిలీ కంట్రోలు అసెంబ్లీకి లేకపోయినా అసెంబ్లీకి ఓవరాల్ కంట్రోలు వుండితీరాలి, పార్లమెంటులో అట్లా జరుగుతోంది, ఇక్కడ కూడ అట్లాగే జరగాలి, ప్రభుత్వం డబ్బు, ప్రజలకు సంబంధించిన డబ్బు అటానమస్ బాడీస్‌కు యిస్తున్నాము కనుక ఆ డబ్బు మీద కంట్రోలు—లెజిస్లేటివ్ కంట్రోలు వుండి తీరాలని నిర్ణయానికి ఆ స్పీకరుగారు వచ్చారు ఆ విధంగా జరుగుతోంది. దానికి వ్యతిరేకంగా ఈ బిల్లులో ప్రభుత్వానికి మాత్రమే సంవత్సర నివేదిక ఇవ్వాలని శాసనసభకు ఇవ్వవలసిన అవసరం లేనట్లుగా రూపొందించారు ఏ మాత్రం శాసనసభకు కంట్రోలు లేకుండా చేసి మీరు ఏమి చేసినా ఇక్కడ చేతులు ఎత్తాలనే రీతిగా చేయడం సరియైనపద్ధతి కాదని మనవి చేస్తున్నాను ఒక్క విషయం చెప్పి ముగిస్తాను, ఆడిటింగ్ విషయంలో ప్రభుత్వం పునరాలోచించాలి, ఇపుడు Accountant General అనే ఆయన ఉన్నారు. ఆయన

ఆడిట్ చేస్తున్నారు, లోకల్ ఫండు ఆడిట్‌కు ప్రత్యేకంగాను కార్పొరేషన్లకు ప్రత్యేకంగాను ఆడిటింగ్‌కు ఏర్పాటు చేస్తున్నారు ప్రతిపక్షం వారు ఆడిటింగ్ విషయంలో చాలా అసంతృప్తులుగా ఉన్నారు ఆయా సంస్థలకు Accountant General మూలంగానే ఆడిట్ జరగడానికి వీలుగా Accountant General ఆఫీసులో ప్రత్యేకమైన సెక్షన్లు పెట్టి Accountant General చేతనే ఆడిట్ చేయించి ఆ ఆడిట్ రిపోర్టులు శాసనసభ ముందు పెట్టిస్తే శాసనసభకు లోకల్ బోర్డులను గురించి అన్ని కార్పొరేషన్ల గురించి పూర్తిగా వివరాలు తెలుసుకునే దానికి వీలు ఉండడమే కాకుండా పబ్లిక్ అక్కౌంట్స్ కమిటీ అక్కౌంట్సులో సౌకర్యం కల్పించుకుని సక్రమంగా లేవని చెప్పడానికి కాని ఇట్లా ఉండాలని చెప్పడానికికాని వీలుంటుంది కాబట్టి వీటిని Accountant General క్రిందకు తీసుకురావాలని కోరుతూ విరమిస్తున్నాను

*Sri P V Narasimha Rao* —In order to cut short the debate on one point, viz, the allegation that the accounts and report of the Corporation is not being allowed to be placed on the Table of the House and it is only being called by the Government according to the provisions of the Bill, I would like to say that there is no such intention and we are prepared to bring an amendment to the effect that the annual report of the Corporation will be placed on the Table of the House To that extent the debate need not be repeated Sir

*Sri Pillalamarri Venkateswarlu* —What about the Accounts?

*Sri P V Narasimha Rao* —Regarding the accounts, I will make a detailed submission at the end, Sir Even there the intention is not that we are going to shut the A G but there are some other things which I would submit and in the light of which I am sure the hon members will be satisfied

శ్రీ ఏ బాలిరెడ్డి —అధ్యక్షా, మిగతా మిత్రులందరు కార్పొరేషన్ల విషయమై ఒకే మాటగా చెప్పారు ఎవరో కొందరికి పదవులు కల్పించడానికి తప్ప మరేమి కాదనడంలో వాస్తవం ఉంది ఎవరూ కాదనలేరు దానితో నేను ఏకీభవిస్తున్నాను కార్పొరేషన్లవల్ల ఏ విధంగా లాభం ఉంటుందనుకుంటున్నారో నాకు అర్థం కావడం లేదు 1957 నుండి ప్రభుత్వం పుస్తకాలను ప్రచురిస్తున్నది ఆ విషయమై ఇ సమయం శాసనసభలో అనేకసార్లు చర్చ జరిగింది ఇంత కాలంగా ప్రభుత్వం పుస్తకాలు ప్రచురిస్తూ ఉంటే ఎంత మంది పిల్లలకు అందుతున్నాయని చూస్తే పరీక్షలు దగ్గరపడుతున్న సమయానికి అందుతున్నాయి తమకుకూడా తెలుసు సరిగా పుస్తకాలు అందడం లేదని, చాలా చర్చ జరిగింది మరల ఈ కార్పొరేషన్ అంటూ పెట్టి ఈవిధంగా పుస్తకాలు అందకుండా చేస్తారని నాకు భయంగా ఉంది చాలా కార్పొరేషన్లు పెట్టారు గవర్నమెంటు concern అనే దానిలో ఎక్కడా లాభం వచ్చినట్లు చూపలేదు. ఎలక్ట్రిసిటీ బోర్డు ఉన్నది ఎక్కడైనా extension కావాలని అడిగితే మా వద్ద డబ్బులేదు అంటున్నారు పిల్లకాయలు ఎక్కువమంది ఉన్నారు కొన్ని పుస్తకాలనే ప్రింటు చేస్తే, ఇంకా ఎక్కువ పుస్తకాలు కావాలంటే కార్పొరేషన్‌లో డబ్బు లేదని అంటే పిల్లకాయలందరికీ చాలా కష్టం [illegible]

దని నేను భావిస్తున్నాను ప్రభుత్వమే ఇవన్నీ చేస్తుందని చెబితే అది వేరే విషయం ఇన్ని లక్షలు అక్కడ పెట్టారుకదా, ఏమైనా లాభం వస్తున్నదా అనేది కూడా చూడాలి మిగతా మిత్రులందరు చెప్పారు, వారు డబ్బు లేదు అంటారు శాసనసభలో అడిగితే అవి అటానమస్ అంటారు, మిగతా కార్పొరేషన్లలో ఇటువంటివి జరుగుతున్నాయి కాబట్టి చెప్పవలసి వస్తోంది పుస్తకాలనేవి చాలా ముఖ్యం భావిపౌరుల భవిష్యత్తు అంతా దానిపై ఆధారపడి ఉంది సామ్యవాదం కావాలని అంటున్నాము కాని ముందుగా అవినీతి పరులు నీతిపరులు కావాలన్నా కూడా పుస్తకాలు చాలా ముఖ్యం మన భవిష్యత్తు అంతా వాటిపై ఆధారపడి ఉంది అందుచేత ఈ విషయం సక్రమంగా ఆలోచించాలి ఎడ్యుకేషనిస్టులుగా ఉండేవారిని ఇద్దరు సభ్యులను మాత్రమే ఇందులో వేసుకున్నారు అనుభవం ఉన్నవారు, ఎడ్యుకేషనిస్టులు అంటే విద్య బాగుంటుంది పుస్తకాలు ఎట్లా ఉండాలనేది వారికి తెలుస్తుంది కాబట్టి నలుగురిని వేసుకుంటే బాగుంటుందని మనవి చేస్తున్నాను శాసనసభకు రిపోర్టు ఇవ్వాలని అంగరూ చెప్పారు శాసనసభకు రిపోర్టు వచ్చినపుడే మంచి, చెడ్డ ఆలోచన చేయడానికి వీలుంటుంది కాబట్టి ప్రతీది ఇక్కడకు వచ్చేదానికి ఏర్పాటుచేస్తే మాకు కొంతవరకు వీలుగా ఉంటుంది కార్పొరేషను చేసేటపుడు డబ్బు విషయం తప్పకుండా చూడాలని మనవి చేస్తున్నాను ఈ మధ్య పుస్తకాలకై టీచర్లు పిల్లలనుంచి డబ్బు వసూలు చేస్తున్నారు కాని పరీక్షల వరకు పుస్తకాలు సప్లై కావడంలేదు ఈ కార్పొరేషన్ పద్ధతికి నేను విరోధిని ఇది సరిగా జరుగదని మీకు మాకు అందరికి తెలుసు ఎందుకో పెడుతున్నాము అంటున్నారు నేషనలైజేషన్ అంటున్నారు దానిని సరిగా నడిపించి అందరికి సదుపాయాలు కలుగజేస్తారని ఆశిస్తూ విరమిస్తున్నాను

(శ్రీ) పి సుబ్బయ్య —అధ్యక్షా, గౌరవనీయులైన రాజగోపాలనాయుడు గారు మాట్లాడుతూ వారి పార్టీవిధానాన్ని ప్రతిబింబింపచేసారు అనుకుంటాను, వారు కూడా కోరినది ఏమంటే ఈ కార్పొరేషన్ ఏ ఉద్దేశంతో స్థాపనచేస్తున్నారో ఆలోచనచేయండి, దాని పర్యవసానం ఏమిటో కూడా చూడండి అన్నారు దానినిబట్టి కాంగ్రెసుపార్టీ కమ్యూనిస్టుపార్టీ ఎక్కడ బేధిస్తున్నదో కూడా ఆలోచనచేయాలని కోరుతున్నాను పాఠ్యగ్రంథాలు నాణ్యతగా ఉండాలని తయారైన పుస్తకాలను సక్రమమైన రేటును చదువుకునేవారికి అందజెయాలనేది కార్పొరేషన్ స్థాపించడంలోని ఉద్దేశం ఇది ప్రధాన ఉద్దేశ్యం అయినప్పుడు ఈ ఉద్దేశ్యాన్ని బలపరచనివారెవరు ? అందరూ బలపరస్తారు దానిని కమ్యూనిస్టుపార్టీ కూడా బలపరుస్తుంది అయితే వచ్చినతేడా ఎక్కడంటే నేషనలైజేషన్ అంటున్నాం నేషనలైజేషన్ ఎప్పుడు ఎఫెక్టివుగా జరుగుతుందంటే సోషలిస్టు ఎకానమీ అమలుజరిగినప్పుడే అది ఎఫెక్టివుగా అమలుజరుగుతుంది అంటే ఈ ప్రభుత్వం సోషలిస్టిక్ ఎకానమీ అమలుజరపడంలేదు వారు మిక్సెడ్ ఎకానమీ అంటున్నారు మేము దానిని కేపిటలిస్టు ఎకానమీ అని చెబుతున్నాము కేపిటలిస్టు ఎకానమీ అనుసరిస్తూ నేషనలైజేషను సక్రమంగా అమలు జరుపుతుందంటే ఎవరూ నమ్మలేరు అక్కడనే నేను గౌరవసభ్యులు రాజగోపాల నాయుడు

గారిని ఆలోచించమని కోరుతున్నాను కమ్యూనిస్టుపార్టీకి కాంగ్రెసుకు సిద్ధాంత ఆచరణ విధానంలో పూర్తిగా భేదం ఉండి మేము చెప్పే విషయమే వాళ్లూ చెబుతున్నారు నేషనలైజేషను చేయాలని చెబుతున్నాం నేషనలైజేషను చేస్తామనే ఆశయాన్ని సపోర్టుచేస్తున్నాం కాని ఆ ఆశయంతోబాటు వచ్చినటువంటి అవరోధాలనుకూడా అధిగమించండి అని మా నిర్మాణయుతమైన చక్కని సూచనలను చేస్తున్నాం అట్లాచేయడం తప్పంటారా? అలా అయితే ఒక మంచి జరిగినా కళ్లుమూసుకునే తత్వానికి పోతుంది అది సరియైన విధానం కాదని మేము నమ్ముతున్నాము ఇప్పుడు ఈ కార్పొరేషను నిర్మాణం ఉంది దానిలో కేపిటలిస్టిక్ ట్రెండ్స్ ఉన్నాయి చివరిలో ఒక businessman ను కేపిటలిస్టును చేర్చారు దానిని వ్యతిరేకిస్తున్నాం దీనివల్ల ప్రమాదం ఉందని చెబుతున్నాము అదేవిధముగా దీనికి funds వనరులు ఎక్కడనుంచి వచ్చినవి? కార్పొరేషన్ అనేది మోడల్ కమర్షియల్ కన్సర్న్‌గా ఉండాలి on no profit and no loss basis ఆవిధముగా ఉంటే పాఠ్యగ్రంథాలన్నీకూడా చదువుకునే పిల్లలకు సక్రమంగా అందజేయబడతాయి అలా కావాలంటే ఆర్థిక వనరులు ఆలోచించుకోవాలి ఆర్థికవనరులకు fund ఉంటుందని చెప్పారు Fund ఎంత ఉంటుంది, దాని స్వయంపోషకత్వానికి సరిపోయేరీతిగా ఉంటుందా, ఉండదా అనేదానికి సమాధానంలేదు రెండవ విషయం The corporation may with the approval of the Government borrow money in the open market or otherwise for carrying out its functions under this Act అన్నారు ఇలా ఆ మాటవచ్చేసరికి గుండె అవిసిపోకతప్పదు ఎందుకంటె ప్రభుత్వం ఓపెన్ మార్కెట్టులో లోన్సు ఫ్లోటుచేస్తున్నప్పుడు ఆ లోన్సు ఎవరికిపోతున్నాయి? బాగా పెట్టుబడిదారు ఎవరైతే ఉన్నారో ఈ ఆర్థికవనరులు వసూలుచేసి వారికి అప్పచెప్పడం జరుగుతున్నది ఆవిధముగా యిక్కడ borrow money in the open market అనేసరికి యిక్కడకూడా capitalist monopolist ప్రవేశించే పరిస్థితి ఉంది అప్పుడు ఈ కార్పొరేషనుని ఏవిధముగా చెడగొట్టాలో తప్పుడు మార్గంలో పట్టించడానికి కార్పొరేషను సభ్యులు ఒకరున్నారు డబ్బు open market లో వస్తుంది దీనిని చెడగొట్టడానికి capitalist economy చొరబడేటట్లుగా కార్పొరేషను తయారైనది దానిని మేము వ్యతిరేకిస్తున్నాం దానిని ఆలోచనచేయాలని మేము స్వతంత్రపార్టీవారిని కోరుతున్నాము అదేవిధముగా మార్కెట్టు మోడల్ కమర్షియల్ కన్సర్న్ అయినప్పుడు మార్కెట్టు కూడా ఉండాలి ఏ పద్ధతులలో ఉండాలి అనేటటువంటిది దీనిలో లేదు ఇప్పుడు ఉండే పరిస్థితి అయితే బ్లాక్సుకి అప్పచెప్పడం బ్లాక్సుకి అప్పచెప్పడం మార్కెట్టు విధానం అనిపించుకుంటుందా? అదికాదు. బ్లాకుల S E O బాధ్యత వహించినవారు ఉండరు తల్లిదండ్రులు అక్కడికి పోతారు పుస్తకాలు అడుగుతారు ఆఫీసరు ఉండరు తిరిగి తిరిగి అవస్థపడి, పాఠాలు మొదలుపెట్టిన ఎన్నో నెలలకు కూడా చిక్కక బాధపడుతున్నారు అది మార్కెటింగు ఫెసిలిటి అనిపించు కుంటుందా? ఎప్పుడైతే కార్పొరేషను అన్నామో, మోడల్ కమర్షియల్ కన్సర్న్ అని ఎప్పుడైతే ఒక అవగాహన వచ్చిందో దానికి

అనుగుణంగా మార్కెటింగు పాలిటి విధానం ఉండాలి అలా కాకపోతే కార్పొరేషను తలక్రిందులుగా మారుతుంది ప్రభుత్వం మార్కెట్లు ఓపెన్ చేసి దాని ఆధ్వర్యాన ఆవిధముగా చేస్తే తప్ప రేటులు విలువగా అందువల్ల మార్కెటింగు ఫెసిలిటీస్ కూడా చూడాలని కోరుచున్నాను మూడవ విషయం అడ్మినిస్ట్రేటివు సెటప్ అక్కడనే నేను మరల ఈ విషయం చెప్పుతున్నాను ఒక మనిషి గాంభీర్యంగా ఉండి, digestive system సక్రమంగా లేదు ప్రభుత్వం కార్పొరేషను మంచిఉద్దేశంతో చేస్తున్నదని భ్రమించేట్లు చేస్తున్నది దానికి ఉండే సిస్టం నడచే యంత్రాంగవిధానం చాల లోపభూయిష్టంగా ఉంటె కాబట్టి సక్రమముగా అయిపోతుంది ఈరోజు సర్దుబాటు చేస్తుంటారు సక్రమంగా నడుంచవనే ఉద్దేశ్యంతో అనుకుంటే దానిలో ఎప్పుడైతే లోపభూయిష్టమైన విధానం ఉందో, నడిచే మెషినరీ సక్రమంగాలేక అవినీతిపాలై సక్రమంగా నిర్వహించకుండా తూట్లుపొడిచేవిధానం తయారైన బ్యూరాక్రటిక్ సెటప్ వదియుతే ఉంటో అవి సోషలిస్టిక్ ఎకానమీకి అనుకూలంగా ఉండవు అటువంటి సెటప్‌లో నేషనలైజేషను ఫలితాలు సక్రమంగారావు అందువల్ల అడ్మినిస్ట్రేటివు సెటప్ కూడా మనం ఉద్దేశించినటువంటి కార్పొరేషను అనుకూలంగా తయారు కావాలి ఆవిధముగా తయారైతే కార్పొరేషను సక్రమంగా ఫలితాలకు యిస్తుంది లేకపోతే ఫలితాలు దెబ్బతింటాయి, ఇదే మేము గౌరవనీయులైన రాజగోపాలనాయుడుగారిని సక్రమంగా ఆలోచనచేయాలని చెబుతున్నాము నేషనలైజేషనుని బలపరుస్తున్నాం అంటే main content ని objective ని బలపరుస్తున్నాం కాని దాని లోపాలను బలపరచటంలేదు అవరోధాలను అధిగమించాలని చెబుతున్నాము నిర్మాణయుతమైన సలహాయి చెబుతున్నాము గుడిబండలా ఉన్న capitalist economy లో అది సాధ్యంకాదని చెబుతున్నాం అంతేకాని main content and policy ని వ్యతిరేకించం అది మంచిదని చెబుతూ లోపాలను చూపిస్తున్నాం గౌరవనీయులైన మంత్రిగారు ఆడిట్ పద్ధతిని సవరించుకుంటామని చెప్పడం చాలా సంతోషం దేనికది ఆడిట్‌కు విడిచిపెడితే తప్పనిసరిగా తప్పులు దొర్లుచున్నాయి తప్పులు దొర్లకుండా ఉండాలంటే ఆడిటర్ జనరల్ క్రింద ఉండాలి, ఉన్నప్పటికీ లోపాలు ఉన్నాయి అది అలా ఉంచండి కార్పొరేషను ప్రత్యేకమైన ఆడిటుకి వదిలితే తప్పుదారిన పడవచ్చు అడిటువ్యవహారం గనుక జాగ్రత్తగా చూడవలసిన విషయమే సవరిస్తామనిచెప్పడం చాలాసంతోషదాయమైన విషయం, టెక్స్టుబుక్కులు అయినా వాస్తవానికి మన ఉండే పరిస్థితులకు అనుగుణంగా ఉండాలి అప్పుడే practical way of doing things అనిపించుకుంటుంది అలా కాకుండా Text books తయారవుతున్నాయి విద్యార్థియొక్క అవగాహన, understanding power ఎంత ఉంది పరిస్థితులు ఏమిటి అని చూడకుండా పాత భావాలను తీసుకుని వచ్చి, నూతన భావిపౌరులయిన విద్యార్థులకు ప్రవేశపెట్టాలా? లేకుంటే వాస్తవంగా దేశంలో ఉండే యదార్థ పరిస్థితులకు అనుగుణంగా మనదేశం socialistic economy కి పోయే path యొక్క content వారి బుర్రల్లో జొరపాలంటే ఆ విధమైన విద్య వుండాలి అనేటటువంటి మీమాంస తలెత్తినది దానికి కార్పొరేషనులో ఉండే కార్య

నిర్వాహకులు అనుగుణంగా ఉండాలి దానిలో educationists of repute అన్నారు, మనకు తెలుసును ఎంత పెద్దవారైనా educationists of repute పరిస్థితులకు అనుకూలంగా ఉన్నవారే కావాలి అటువంటప్పుడు మన పరిస్థితులను స్వయంగా అవగాహన చేసుకొని జీర్ణించుకుని పరిస్థితులను అర్థం చేసుకుని సులభమైన శైలిలో పెట్టే రచయితలకు ఎందుకు దానిలో స్థానం యివ్వలేదని అడుగుతున్నాను అదే విధముగా ఇప్పుడుండే ప్రజల మనస్తత్వాన్ని అర్థం చేసుకొని ఉద్యమాలను నడిపిన రాజకీయ ధురంధరులను దీనిలో ఎందుకు చేర్చుకోలేదని అడుగుతున్నాను అటువంటివారు లేకుండా అధికారులతో నింపేసి వారిని ex-officio హోదాతో మెంబర్సుగా పెట్టి దానిని నడిపాలంటే ఎంత మందిని ప్రోత్సహిస్తూ తీసుకొనిపోతుంది, విద్యార్థులను ముందుకు తీసుకొనిపోయి socialist content socialist views పెంపొందించే విధంగా ఆలోచన చేయాలి అలా కాకుండా మనం ఇవంతా బాగుంది కాబట్టి కార్పొరేషను పెట్టాం కాబట్టి అంతా సరిపోతుందనే విధానానికి పంపాలనా యంత్రాంగం రాకూడదని చెబుతున్నాను ఒక గౌరవ సభ్యులు చెప్పారు కార్పొరేషను అంటే మాకు ఏమిటంటే State monopoly అని చెప్పారు లోపాలు చూసినప్పుడు industrial corporations అయితేనేం Motor విషయంలో అయితేనేం కార్పొరేషనులన్నీ తీసుకున్నప్పుడు పరిపాలన లోపభూయిష్టంగా ఉందని చూపించినప్పుడు State monopoly అయిపోతుందని భ్రమకూడా తప్పకుండా కలుగుతుంది అందువల్ల state monopoly వైపు పోతుంది అనే వాదనకు భిన్నంగా ఉండాలంటే అది పరిపాలించేటువంటి వారి చేతుల్లో ఉంది ఈ యంత్రాంగము సక్రమముగా set right చేసుకోడానికి, దానిననుసరించి socialistic economic వైపు పోవడానికి, State monopoly కి తిరుగు జవాబుగా వుండాలంటే దీనిని redraft చేసి దీని లోవున్న లోపాలను సరి చేసి స్వయం సమృద్ధిగా వుండే విధముగా ప్రభుత్వం ఆలోచించాలని all that glitters is not gold అనే దానికి అనుకూలముగా వుండకుండా all that is good అనే దానికి అనుకూలముగా వుండాలని, ఆ విధముగా కార్పొరేషన్ వుండాలని కోరుతూ విరమిస్తున్నాను

శ్రీ పి వి నరసింహారావు —అధ్యక్షా, గౌరవ సభ్యులు ఇచ్చిన సూచనలన్నీ రేపు ఈ కార్పొరేషన్ వచ్చిన తరువాత వారి దృష్టిలో పెట్టుకోవలసినవి చాల వున్నవి అది తప్పక పెట్టుకొంటారని నా నమ్మకము ముఖ్యముగా రెండు సూచనలు వచ్చినవి రెండు అభ్యంతరాలు వచ్చినవి 1 శాసన సభ యొక్క అజమాయిషీ పూర్తిగా తీసివేస్తున్నారు కార్పొరేషన్ యొక్క నివేదికగాని, లెక్కలు గాని శాసన సభ దృష్టికి రాకుండా ప్రభుత్వము పన్నాగము పన్నినదని కొందరు సభ్యులు దాదాపు అందరు సభ్యులు విమర్శించారు అలాంటి ఉద్దేశము ఏమి లేదని ఇప్పుడే మనవి చేశాను, ఈ బిల్లులోని పదజాలము వల్ల అటువంటి అపోహ కలగడానికి అవకాశము వుండుందేమో కనుక సరియైన సమయాన ఒక సవరణ తెచ్చి శాసన సభ ముందుకు దానికి సంబంధించిన ఫోట్టా అంతా వచ్చేటట్లు చూస్తామని మనవి చేస్తున్నాను

ఇక audit గురించి ఆక్షేపణవుంది ఈ విషయాన్ని గౌరవసభ్యులు గమనించలేదేమో అని మనవి చేస్తున్నాను ఈ కార్పొరేషన్ యొక్క audit ఎవరు చేస్తారనే ప్రశ్న ఉద్భవించినపుడు కార్పొరేషన్ మాత్రము చేయదు అని స్పష్టము చేయబడినది The audit will be independent of the Corporation Whether it will be independent of the corporation అనేది మనము Accountant General చేయవలుగుతాడు అని మనము pass చేసే ఈ బిల్లులో పెట్టడానికి అవకాశము వుంటుందా అనేది చూడాలి Accountant General మన legislature jurisdiction లో వున్నవారు కారు The audit of the corporation shall be done by the Accountant General of Andhra Pradesh అని కాని under the supervision of the Auditor General of India అని కాని మనము చెప్పడము బహుశా ultra vires అవుతుంది కాబట్టి ఆ విధముగా చెప్పలేదు అంత మాత్రాన The Government is not debarred from entrusting this audit to Accountant General if he agrees to do so కాబట్టి కార్పొరేషన్ లెక్కలు తామే చేయించుకొంటుంది లేక పోతే ఎవరితో అయినా పరిశీలింప చేయిస్తారు అనేమాట లేకుండా కార్పొరేషన్ కు అతీతమైన ఒక agency ద్వారా ప్రభుత్వము చెయిస్తుందని చెప్పడము జరిగింది Accountant General పేరు ఇందులో తీసుకొని వచ్చి పెట్టడానికి constitutionalగా వీలుండదు కాబట్టి ఆ విధముగా పెట్టడం జరగ లేదు కాని ఇప్పుడు Accountant General చేత చెయించడములో ప్రభుత్వానికి ఎలాంటి అభ్యంతరము వుండదు అయితే it is a matter of convenience మనము వారిని అడగవలసి వుంటుంది ఈ కార్పొరేషన్ లెక్కలు audit చేస్తారా, చేయడానికి అవకాశము వుందా ? Staff వుందా లేదా అనేది తెలుసుకొని తప్పకుండా వారికి ఇవ్వడానికి అవకాశము వుంటుందని మనవి చేస్తున్నాను

*Mr Speaker* —Can't you provide it in the Rules ?

*Sri P V Narasimha Rao* —Rules will be framed My difficulty is that the Accountant General and the Auditor General of India they are not amenable to our legislative jurisdiction Under the rules also we cannot say that they shall do it We will certainly issue instructions that are necessary, but it cannot form part of this Bill.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —If you allow, I will give precedent Direct గా Accountant General చేయవచ్చునా లేదా అనేది మన ఇష్టము ఆ పేరు పెట్టవచ్చునా లేదా అనేది వారు doubt చేస్తున్నారు Food Corporation Bill 1964 Clause 34 (8) లో వున్నది చదివి వినిపిస్తాను

"The Auditors shall be appointed annually by the Food Corporation from among the list of auditors apporved by the Central Government on the advice of the Comptroller and Auditor Gentral of India" The Food Corporation Bill, 1964 was introduced in the Parliament అని వున్నపుడు directగా మనము Auditor General ని వుంచడానికి అభ్యంతరం ఏమివుంది ?

శ్రీ పి వి నరసింహారావు — అది ఎ యాక్టు కలిపిస్తారా ?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — ఏదివాడు Food Corporation Bill 1964

*Sri P V Narasimha Rao* — It is introduced in the Parliament That is why the Auditor General is amenable to legislative powers of the Parliament They can say, but we cannot say

*Mr Speaker* — I am asking the Minister to consider whether a provision can be made in the Rules

*Sri P V Narasimha Rao* — That we shall examine

*Sri Vavilala Gopalakrishnayya* — When we cannot legislate in the Act, we cannot have subordinate legislation also

*Sri P V Narasimha Rao* — My own impression prima facie is that we can neither bring it in the body of the Act nor can we bring it in the subordinate legislation All we can say is that there is no intention on the part of the Government to shut out the Accountant General The Accountant General as a matter of fact is in charge of auditing some of our corporations at the moment, but not all That is a matter of convenience to be decided between State Government and the Accountant General

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు — అధ్యక్షా, మిగిలిన కార్పొరేషన్సులో Accountant General ద్వారా audit చేయించడము లేదు అందువల్ల అనుమానము కలుగుతోంది

శ్రీ పి వి నరసింహారావు — అనుమానము కలుగుతోందని చెప్పుతున్నారు కాని నాకు legislative way out వారు చూపించడము లేదు Constitutionally we cannot bring it as an amendment or as a provision under this Bill

శ్రీ పి రాజగోపాలనాయుడు — అధ్యక్షా, గోపాలకృష్ణయ్యగారు చెప్పినట్లు ఆ బిల్లులో తెచ్చినప్పుడు ఈ బిల్లులో ఆడిటర్ జనరల్ అని ఎందుకు తీసుకొని రాకూడదు?

శ్రీ పి వి నరసింహారావు — అది Central Act అని మనవి చేస్తున్నాను ఆడిటర్ జనరల్ సెంట్రల్ గవర్నమెంటు కంట్రోల్‌లో వున్నారు The Auditor General is appointed by the Central Government —President of India

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — వారు గవర్నమెంటు కంట్రోల్‌లో లేరు He has got his own statutory body, he is himself independent He is not under Government control

*Sri P V Narasimha Rao* — He is appointed by the President of India, in any case he is not amenable to our legislative jurisdiction

*Sri Vavilala Gopalakrishnayya* — He is not subordinate to Government

*Sri P V Narasimha Rao* — He is not subordinate, but we cannot say that the Auditor General of India shall audit the accounts

of the Corporation That would be absolutely ultra vires of this Legislature

*Mr Speaker* — There are a number of other Acts under which number of autonomous bodies have come into existence Is there any provision in those Acts for audit or anything like that. Let us have an idea so that we can follow it

*Sri Vavilala Gopalakrishnayya* — If you give me time, I will show

*Mr Speaker* — Tomorrow you can show

*Sri Vavilala Gopalakrishnayya* — That is too short a period

*Mr Speaker* — Now it shall go to the Regional Committee When clause by clause discussion is taken up you can convince the Government

*Sri Vavilala Gopalakrishnayya* — There is no question of convincing the Government because they are not going to be convinced at all

(శ్రీ) పి రాజగోపాలనాయుడు — Accountant General అని పెట్టడానికి ఎందుకు legislative competence లేదని అడుగుతున్నాను

*Mr Speaker* — Please show some other instance where such a provision has been made

(శ్రీ) పి రాజగోపాలనాయుడు — పెట్టి గొ స్టుపోరేషన్ జనరల్ పేరు తీసుకొని వచ్చారు పార్లమెంటు legislative competence వుంది అలాగే Accountant General అని ఇక్కడ పెట్టినంతే ఏమిటి అభ్యంతరము?
Here is a precedent shown by Sri Vavilala Gopalakrishnayya

మిస్టర్ స్పీకర్ — తొందర పడవద్దు Please get the position examined

(శ్రీ) పి వి నరసింహారావు — పైన మెంబర్లు Ex-officio members గా కొందరు అధికారులను పెట్టాము విద్యాశాఖ డైరెక్టరు ఫైనాన్సు డిపార్టుమెంటు ప్రతినిధి ఈ విధముగా ముగ్గురిని పెట్టడం జరిగింది అయితే విద్యాశాఖ డైరెక్టరు చాల కమిటీలలో వున్నారు ఇన్ని కమిటీలలో ఆయన పని చేయడమనేది నామమాత్రముగా జరుగుతోంది ఆయన ఏమీ effective గా తన పాత్రను నిర్వహించలేదని, ఈ విధంగా పెట్టడం కేవలం నిరుపయోగంగా వుంటుందని ఒక ఆక్షేపణ వచ్చింది

అధ్యక్షా, ఈ విషయాన్ని అనేక సందర్భాలలో క్షుణ్ణంగా ఆలోచించటం జరిగింది దీని గురించి నేను ప్రస్తుతం మనవి చేసేది ఏమిటంటే డి పి ఐ స్వయముగా కాని, లేక ఆయన నామినేట్ చేసె ఆ డిపార్టుమెంటుకు సంబంధించిన ఒక ప్రతినిధి అయినా ఆ మాత్రం లాటిట్యూడ్ ఇవ్వటానికి అభ్యంతరం వుండకూడదని నేను అనుకొంటున్నాను దానిని కూడా సరైన సమయంలో ఆలోచించి సరిచేయటానికి ప్రయత్నిస్తాము ఈ రూపేణ ఆక్షేపణలను డిస్పోజాఫ్ చేసిన తరువాత-ఇక సిద్ధాంత చర్చ జరిగింది రాజగోపాలనాయుడుగారు కాని, పూల సుబ్బయ్యగారు చేసిన చర్చలను గురించి నేను చర్చించవలసిన అవసరంలేదు.

చర్చలో మూడు అభిప్రాయాలు వచ్చాయి నేషనలైజేషన్ మంచిదే కాని ఈ ప్రభుత్వం వున్నంతవరకు దానిని వాయిదా వేస్తే బాగుంటుంది. ప్రైమ్ ఫాక్టర్ ఎలా వుంటుందో చెప్పలేవు. ఈ ప్రభుత్వం నేషనలైజేషన్ కావాలని కోరుతున్నది దానిని నమ్ముతున్నప్పుడు ఈ ప్రభుత్వం వున్నంతవరకు మీరు వున్నంతవరకు వాయిదా వేయండన్న సూచనను అంగీకరించలేక పోతున్నందుకు విచారిస్తున్నాను

ఇక, ఈ కార్పొరేషన్‌లో వున్నవారంతా అధికారులే నని మిత్రులు నాగిరెడ్డిగారు చెప్పారు అది సరైనది కాదు ముగ్గురు మాత్రము అధికారులు వున్నారు తక్కినవారు అధికారులు కావాలనే నియమంలేదు ఎడ్యుకేషనలిష్ట్ ఎవరు, విశ్వవిద్యాలయాల నుండి వచ్చిన వారే ఎడ్యుకేషనిస్ట్సు అవుతారా, డిగ్రీలు వున్నవారే విద్యావేత్తలు అవుతారా అని విశ్వవిద్యాలయాలకు ప్రాతినిధ్యం ఇవ్వాలనే దృష్టి వున్నప్పటికీ విద్యావేత్తలు కావటం నెసిసిటీ కాదు అనే స్పష్టితో వారు వుండగా అదనంగా ఇద్దరు విద్యావేత్తలు వుండాలని చెప్పటానికి అదే కారణం డిగ్రీలు వుండవచ్చు పి హెచ్ డి డి లిట్ కావచ్చు బాగా చదువు చెబితే చెప్పవచ్చు విద్య గురించి పూర్ణంగా తెలిసినవారు తెలిసివుండాలని లేదు కాని అట్లా తెలిసినవారు ఇద్దరు వుండాలని వారు ఆక్షేపణలోనే సమాధానం వుందని మనవిచేస్తున్నాను ఇక, బిగ్ బిజినెస్ మెన్ అన్న వాడి మీద పడ్డాయి కేపటలిస్ట్సు పై తీవ్రమైన వ్యాఖ్యానాలు చేయటం జరిగింది ముద్రా పేరు వచ్చింది బిజినెస్ మెన్ అను పెద్ద ఇదిగా అయినది, ముద్రాను తీసుకురావాలని కాని, కేపటలిస్టును తీసుకురావాలని కాని, సోషలిస్ట్ విధానాన్ని పూర్తిగా వమ్ముచేసే ప్రతినిధిని తీసుకురావాలనే ఉద్దేశంకాని లేదు అది ఒక కార్పొరేషన్, దానికిలాభ నష్టాలు దానికి వ్యవహారము, వ్యాపార వరళివుంటాయి కాబట్టి ఆ యాస్పెక్ట్ తెలిసినవారు తెలుసుకోన్న వారు అక్కడ వుంటేలాభసాటిగా వుంటుందని, అక్కడ వైనందిన వ్యాపార పద్ధతులు అవగాహన చేసుకొని గైడెన్సు ఇవ్వటానికి వ్యాపారంలో ప్రవేశం వున్న ఒక వ్యక్తి దీనిలో వుండాలని చెప్పటం జరిగింది నామినేషన్ జరిగిన తర్వాత వారిని వేశామో చూడవచ్చు, మహా మహా పెట్టుబడిదార్లని పెట్టటం జరగదు అటువంటి ఉద్దేశం ప్రభుత్వానికి లేదని మనవి చేస్తున్నాను కేవలం ఒక యాస్పెక్ట్‌ను చూడటానికి కార్పొరేషన్‌లో అలాంటి మనిషి అవసరం అని పెట్టటం జరిగింది కాని అంత కంటేవేరే దురుద్దేశం ప్రభుత్వానికి లేదని మనవిచేస్తున్నాను

ఇక, పాఠ్యపుస్తకాలు వ్రాయటం అనేది వ్రాయించటం అనేది నిపుణతతో కూడిన కార్యం, అది అందరకూ సాధ్యపడదు అది ప్రైవేటు ఎంటర్‌ప్రైజ్ వల్ల జరగటం అనేది కొంత కాలం చేశాము గాలిలో ఎన్నో అవకతవకలు జర్గటం, విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎన్నో ఇబ్బందులకు గురికావటం అందరకూ తెలుసు, రాజగోపాలనాయుడు గారు మొట్టమొదటే తాము సిద్ధాంత రీత్యా నేషనలైజేషన్‌కు వ్యతిరేకి అని, పన్నెండు సంవత్సరాల నుండి మంత్రులు, ఉప న్యాసాలు వింటున్నాము, లోపాలు వుంటే ఇండివిడ్యువల్ కేసెస్ మా దృష్టికు తీసుకురండి, ముఖ్యమంత్రిగారి తరఫున ఈ మంత్రిగారూ అదే చెబుతారని జోస్యం చెప్పారు. వారి జోస్యాన్ని నేను ఈసారి సమర్థించదలచుకో లేదు, అది సరైన

జోస్యం అని నిర్ధారణ అయ్యేటట్లు నేను మాట్లాడలేదు కనుక ఆయన మాట నేను వినదలచుకోలేదు ప్రైవేటు మెంబర్ ప్రైస్ వున్న కాలంలో ఒక్కటి కాదు, అనేక అవకతవకలు జరిగాయి అవినీతి జరిగింది కోఆర్డినేషన్ లేకుండా పోయింది ఒక పుస్తకంలో వున్న టెర్మినాలజి మరొక పుస్తకంలో లేకుండావుంది ఒక స్కూల్లో ఒక పుస్తకం ఫాలో అయితే ఇంకో స్కూల్లో ఇంకో పుస్తకం ఫాలో అయ్యారు ఈవిధంగా అంతా కీకారణ్యంగా తయారైన విషయం మనకు తెలుసు అవన్నీ చూసి అది లాభంలేదు, మన విద్యా విధానం మన Social ends కు సంబంధించినటువంటి వుద్దేశాలకు గాఢమైన నమ్మకంతో ఈ నేషనలైజేషన్ పెట్టటం జరిగింది సోషలిజం మీద పాఠాలు వ్రాయడం అనే కేవలం బ్రెయిన్ వాషింగ్ పద్ధతి చేయదలచుకోలేదు కాని మనకు కొన్ని ఫండమెంటల్స్ వున్నాయి వాటిని వారిలో ఇన్‌స్టిల్ చేయాలి [illegible] ప్రయోజనాలకు సంబంధించి చేయటానికి ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం తీసుకోవలసివచ్చింది అంతమాత్రాన కేవలం బ్రెయిన్ వాషింగ్ చేయదలచుకోలేదు ప్రభుత్వం తీసుకొన్న తరువాతకూడా అన్ని లోపాలు పోలేదు కొన్ని లోపాలు పోయాయి, కొన్ని మిగిలివున్నాయి

శ్రీ టి నాగిరెడ్డి —ఏవి పోయాయో, ఏవి మిగిలాయో ఒక దృష్టాంతం చెబుతారా?

శ్రీ పి వి నరసింహారావు —నేను ఖచ్చితంగా చెప్పలను అధ్యక్షా, అవినీతి గురించి మనం ఆనాడు విన్నటువంటి ఆయొక్క కథలను ఈనాడు వినడం లేదు జాప్యం జరుగుతున్నది ఈ జాప్యం చిన్నమేరా ఉన్నది ప్రయత్నము చేస్తూఉన్నాము It is a very simple thing ఇంకొకరు పుస్తకాలు ఫిబ్రవరిలో వేస్తున్నారు జూన్‌లో అందిస్తున్నారు అన్నారు నిజమే జూన్‌లో చేయడానికి సమర్థులైన వారు 4 నెలలు ముందుగా మొదలుపెట్టి ఫిబ్రవరి వరకు మార్చివరకు పుస్తకాలు అందించడం అనేది దుర్భరమైన విషయంకాదు అసంభవమైన విషయం కాదు Administrative గా కొన్ని కొన్ని మార్పులుచేసి కొంత పకడ్బందీగా పనిచేసినట్లయితే అది చాలా simple విషయం అందులో ఏమికష్టంలేదు అది చేయడానికి అవకాశంఉంది అయితే ప్రభుత్వమనేది హైరార్కికల్ tendency కలిగి ఉంటుంది ఒక మనిషి బాధ్యతను తనమీద వేసుకోవడానికి సిద్ధంగాఉండడు ఏమన్నా వచ్చిందంటే పైకి వ్రాసి మీ orders అని అడుగుతాడు ఆయన తనపైవాడికి రాస్తాడు ఆయన తనపైవాడికి రాస్తాడు ఈ విధంగా it is handed from one to the other అందువల్ల ఎక్కడకూడా ప్రభుత్వం జరిగినవంటి పద్ధతిలో responsibility తీసుకోవడానికి ఏ ఉద్యోగుడు కాదు సాధారణంగా కాబట్టి ఈ కార్యక్రమాన్ని ఒక department వాళ్ళు చేయడమనేది కూడదు అనే ఉద్దేశంతో కూడ ఇందులో ఇంత వ్యాప్తి చెందిన ఈ కార్యక్రమాన్ని department కింద పెడితే మరి ఇంత జాప్యం ఏర్పడుతుందేమోనని దీనిని ఒక autonomous body గా చేయాలనేది third stage ఏదో 12 సంవత్సరాలనుంచి ముద్రకులు చెబుతున్నారని చెప్పడంలేదు historical గా ఇది ఎట్లా వచ్చినదనేది నేను trace చేస్తున్నాను Private enterprises నుంచి

గవర్నమెంటు చేతికిరావడం, గవర్నమెంటు చేతినుంచి ఈ నాడు corporation చేతికిరావడం అనేది ఇది ఒక క్రమవికాసం అని చెప్పి నేను మనవి చేస్తున్నాను ఈ క్రమ వికాసంలో దినదినము వికాసము కలుగుతూఉన్నది development కలుగుతూ ఉన్నది, Improvement కలుగుతూ ఉన్నది అనే ఉద్దేశంతోనే ఈ బిల్లు తేవడం జరుగుతుంది తప్పకుండా కలుగుతుందని efficieency తప్పకుండా పెరుగుతుందని కూడా ఈనాడు చెప్పడానికి అవకాశం ఉన్నది సరే యింకా సిద్ధాంతానికి సంబంధించిన వాటిని నేను చర్చించవలసిన అవసరంలేదు మొత్తానికి ఒక్క రాజగోపాలనాయుడు గారు తప్ప తక్కిన వారు అంతా nationalisation అనే సిద్ధాంతాన్ని వ్యతిరేకించడంలేదు Corporation వద్దు అనిచెప్పి ఏదోగోపాన వెంకటేశ్వర్లు గారు అన్నారు కాని వారుకూడ వద్దు అంటారని నేను అనుకోను గోపాలకృష్ణయ్య గారు కూడ చాల ఆలోచించాలని చెప్పారేకాని ఈ బిల్లును మీరు తిరిగి తీసుకోండి ఇక రద్దు చేయండి అని చెప్పలేదు కాబట్టి మొత్తానికి ఉద్దేశంతో ఎవరికీ ఏమి తగాదాలేదు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—Nationalisation అంటే inevitable గా corporation ఉంటేనే nationalisation అనా మీఉద్దేశం

శ్రీ పి వి నరసింహారావు :—Corporation అంటే nationalisation యొక్క ఒక పద్ధతి అని

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—Nationalisation వేరే corporation లేకుండా కూడా Nationalisation అమలు జరపవచ్చు

శ్రీ పి వి నరసింహారావు :—అది వారు సెలవివ్వలేదు అధ్యక్షా, వద్దులన్నారు మొత్తంమీద ఇందులో అభిప్రాయభేదం అంత పెద్దగా ఉన్నట్లు నాకు కనుపించదు ఏదో అమలుచేయడంలో పొరపాట్లు ఉన్నాయని ఎవరు ఎంత గట్టిగా చెప్పజాలితే అంత గట్టిగా చెప్పారు దానిపైన మనం అంతగా ఆలోచించవలసిన అవసరం లేదు వారు చెప్పిన సూచనలనుకూడా రెపు రాబోయే కార్పొరేషన్‌వారు తప్పకుండా దృష్టిలో ఉంచుకుంటారని కూడా అంటున్నాను ఆ విధంగా చేయాలని ప్రభుత్వానికి ఉన్నదని చెప్పి మనవిచేస్తూ ఈ బిల్లు reading ను ఆమోదించవలసినదిగా కోరుతున్నాను

శ్రీ ఎ సర్వేశ్వరరావు :—Industrialist businessman అని అన్నారు పుస్తకాల వ్యాపారిని పెట్టే ఆలోచన ఏమన్నా ఉన్నదాండి ?

శ్రీ పి వి నరసింహారావు :—Objectives లో sale అని ఉన్నది స్పష్టంగా చెప్పడం జరిగింది sale అన్నప్పుడు దానియొక్క costing ఎట్లా, లాభనష్టాలు ఎట్లా అని ఇవన్నీ కూడా చూడవలసి ఉంటుందికదా ?

శ్రీ ఎ సర్వేశ్వరరావు :—పుస్తకాల వ్యాపారిని తిరిగి nominate చేసే అధికారం ఉన్నదా అని నా ప్రశ్న

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి :—అధ్యక్షా, మన opposition సభ్యులకు మన Text Book Press చేసినటువంటి advance గురించి కొన్ని అపోహాలుండవచ్చు.

ఈ session లోపల తమ ఇష్టమైతే ఒకరోజు వారందరు అక్కడకు వెళ్లి చూడడానికి అక్కడ జరుగుతున్నటువంటి అభివృద్ధిని చూడడానికి, మొత్తం Text Book Press ను చూడడానికి నేను ఏర్పాటు చేస్తాను So that everyone of them might know

శ్రీ పి రాజగోపాలనాయుడు —ఇప్పుడు మమ్ములను తీసుకొనిపోయి press చూపించినట్లయితే మంచిదే అయితే ఇలాంటి బిల్సు తీసుకొనివచ్చినప్పుడు దానికి సంబంధించి నటువంటి వివరాలు, ఇలాంటి అభివృద్ధి ఈ విధంగా చేశామనిచెప్పి మనముందు నివేదిక పెట్టాలి అది బాగా ఉంటుంది అపోహాలు కలిగించడానికి కారణం గవర్నమెంటే అని చెబుతున్నాను Material ఎప్పుడైతే పెడతారో అప్పుడు సరైనటువంటి disscussion correct discussion జరిగే దానికి వీలుంటుంది We can help the Government

Mr Speaker —By the time it comes up for second reading you can go and see it working

Sri T Nagi Reddy —We can see My fundamental criticism stands as it is It helps to mitigate some of the criticisms

Sri K Brahmananda Reddy —Many of them go and see I saw three months ago You can know what machinery is given, how the books come, how they are printed and all that If they have suggestions to make, they will be considered

Sri T Nagi Reddy —That of course should be done

శ్రీ ఎ రామచంద్రారెడ్డి —అధ్యక్షా, ఈ autonomous bodies corporation efficiency గా నడుస్తాయని మంత్రిగారు చెప్పారు 3 4 సంవత్సరాల క్రింద Road Transport Corporation అనే autonomous body కి buses వప్పగించారు దానియొక్క స్థితి ఏ విధంగా ఉన్నదో అనేక సందర్భాలలో Assembly ద్వారా కూడా మనం చెప్పుకుంటున్నాము 3 రోజుల క్రింద గుంటూరు నుంచివచ్చే deluxe bus లో మేము వస్తూఉంటే Conductor లేడు మధ్యన జగ్గయ్యపేటకు వచ్చిన తరువాత burst అయిపోయింది మేము అంతాదిగి గాలికొట్టడంచేసి దాదాపు 3 గంటలు అవస్థపడి ఇక్కడకు 5 గంటలకు చేరుకున్నాము ఉదయం అక్కడ బయలుదేరినది autonomous bodyకి అప్పచెప్పితే effeciency గా నడుపుతామని మంత్రిగారు ఏధీమాతో ఈ విధంగా చెబుతున్నారో సెలవిస్తారా ?

శ్రీ పి వి నరసింహారావు —టైర్ బర్స్ట్ అవడానికికూడ nationalisation అంటే ఇక ఏమి చెప్పాలి

శ్రీ ఎ రామచంద్రారెడ్డి —Conductor లేని బస్‌లు నడుస్తున్నాయి

Mr Speaker —Address the Minister for Transport

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి —అవి accidents. Ministers కూడ వాళ్ల కార్లు తోసుకున్న రోజులున్నాయి

శ్రీ వంకా సత్యనారాయణ —మంత్రిగారు సమాధానం చెబుతూ ఇందులో వ్యాపారస్థులను, business లో అనుభవం ఉన్నవారిని ఏర్పాటు చేస్తామన్నారు వారి దగ్గర అనుభవం నేర్చుకుంటామని అన్నారు అంటే

ఇప్పుడు private వ్యాపారంలో నైపుణ్యం కలిగినటువంటి వారిని పెట్టుకుంటేనే గాని అసలు ఈ autonomous bodies చేత వ్యాపారం చేయించి నష్టం లేకుండా చూడలేమనే పరిస్థితికి వచ్చారండి అయితే ఇప్పుడు ఒక విషయం వచ్చింది వారు ఉంటే ఏమిచేస్తారంటే మనఅనుభవం ఈ జాతీయం అనేటి సిద్ధాంతరీత్యా వారికి వ్యతిరేకం అందుచేత దీనిని ఎట్లాగా తూట్లు పొడవడం అనేది వారు చేస్తూఉంటారు ఈ సోషలిస్టు సిద్ధాంతానికి అనుగుణ్యంగా వారి minds రాలేదు వారి self-interest ఎక్కువగా ఉండడంచేత దీనికి తూట్లు పొడవడం కోసం దీని ఆచరణ పాడుచేయడం కోసం చూస్తూ ఉంటారు అటువంటి వారిని తీసుకున్నట్టి వారి దగ్గర పాఠాలు తీసుకొంటారు అంటే దీనియొక్క ఉద్దేశం నెరవేరదని మా అభిప్రాయం అందుచేత వారి దగ్గర తీసుకుంటేనే కాని experience దొరకదా మనకు

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — ముఖ్యమంత్రిగారు press అంతా చూపిస్తామన్నారు చాలా సంతోషం Press progress కావడంలేదని నాకు అనుమానంలేదు కాని దానిలో పుస్తకాలు జనానికి రావడానికి మాత్రం చాల delay అవుతున్నది Black marketing కి పోతున్నాయి మనకు ఇప్పుడు news print కూడా వస్తున్నది స్వీడన్‌వారు పెద్ద కన్‌సైన్‌మెంట్ ఇచ్చారు దానిలో free గా text books ఇవ్వాలనే అభిప్రాయం ఉన్నది వాళ్లు ఎంత కాంతం ఇస్తారో అంత ధర గుళ్లీ పుస్తకాల మీద పెరుగుతోంది అందువల్ల ఇవ్వవలసినటువంటి student ఎవరైతే ఉన్నారో అతనికి మాత్రం న్యాయం అయిన ధరకు ఇవ్వడం లేదు Printing పెంచుతున్నాము అంటున్నారు సంతోషమే కాని సరైన standards లో పుస్తకాలు, సరైన పద్ధతిలో వ్రాసే వాళ్లను తీసుకొచ్చి వ్రాయించాలి అది ఒకటి, క్లాసులు ప్రారంభించేటప్పటికి వాళ్లకు పుస్తకాలు అందించడం ఇంకొకటి న్యాయం అయిన ధరకు అందించటం వేరొకటి దానికి ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలి ఇదివరకు నరసింహారావుగారు చెప్పారు వారు Law Minister గారు ఏదైనా తగాదావస్తే law point గురించి చెబుతారే కాని ఈ press ఎట్లా నడుస్తుందని Education Minister గారు చెప్పాలి ఇప్పటివరకు చెప్పినవి sweet words అసలు wording Act లో ఉన్నవి దీనిలో straighten అయిపోయింది దీనిని గురించి ప్రభుత్వం ఆలోచించాలి

శ్రీ పి వి నరసింహారావు —This text book preparation is becoming more and more specialised every day For instance a gentleman who was very much fitted to write Physics 10 years ago is out of date He will have to take into consideration the modern trends, atomic energy and so on అందుకని ప్రభుత్వానికి ఈ అధికారం ఈయబడింది It is going to be a specialised change and this is going to be an ample specialisation for writing this ఒక చిన్న పిల్లవాడికి ఒక I Reader చదివితే పిల్లవాడి మనస్తత్వం బాగా అర్థం చేసుకొని ఒక Text-Book రాయాలంటే దానికి చాల మనస్తత్వ జ్ఞానం కావలసిన అవసరం ఉంటుంది అది ఎవరు పడితే వారు వ్రాయడం అనేది అంత సులభమైన విషయం కాదు. ఈ నాడు కందుకూరి

వీరేశలింగంగారు వ్రాసినటువంటి Text Books ఏవైతే ఉన్నాయో ఆ వాచకములు అలాంటి వాచకాలు ఇంతవరకు ఎవరు వ్రాయలేరు అంటే అతిశయోక్తి కాదు అందులో ఏవో కొన్ని జాగ్గి మహారాజు ఉంటే ఉండవచ్చును కాని వాటిని మినహాయిస్తే ఏ దృష్టిలో చూచినప్పటికి భాష దృష్టిలో చూచినప్పటికి పరిజ్ఞానం దృష్టిలో చూచినప్పటికి ఆ gradation, వీరేశలింగం పంతులుగారు చేసినటువంటి gradation ఈ నాటి వరకు దానిని మనం better చేయలేకపోయినాము అని చెప్పి ఒప్పుకోవడానికి నా వరకు అంటే personal గా ఎలాంటి సందేహము లేదు కాబట్టి ఇవన్నీ కూడా social [illegible] అటువంటి పనులు కనుక అయితే పూర్తిగా వారికి వదిలివేయడం అంటే [illegible] పడదు Social aids అనేవి మనకు ఉన్నవి వాటికి మనం తప్పకుండా guidance ఇవ్వవలసి ఉంటుంది అంతే కాదు ఫలానా పుస్తకాలు మీరు వ్రాయాలి అనే అవసరం లేదు, మనకు సంతృప్తికరంగా లేవు అని చెప్పడానికి లేదా మీరు వ్రాసినటువంటివి మొట్టమొదలు మాకు చూపండి, అని కోరంగా చెప్పడానికి అధికారం పెట్టుకోడానికి ఇదే కారణం ఈ నాడు Text Books అంటె బాగా భాషా జ్ఞానం గలవారు మాత్రమే రాయవలసినవి కావు భాషా జ్ఞానంతో బాటు మన దేశం ఎటు పోతున్నది ప్రభుత్వం యొక్క social aids ఏవి అని తెలుసుకొని వ్రాయవలసిన అవసరం ఉన్నది కాబట్టి మేము ఆ మాత్రం అజమాయిషి పెట్టుకోవడం జరిగినదని మనవి చేస్తున్నాను

Mr Speaker —Anyhow the Members seem to be having some misgivings about the position of the businessmen you are going to

Sri P V Narasimha Rao —I have made it very clear, Business men ఉండడం అనేది capitalists చేయడానికి కాదు. సరే వారు ప్రభుత్వాన్ని capitalists అంటే, దానికి చెప్పవలసిన అవసరం లేదు

Mr Speaker —What exactly will be his position ? Will he be an advisor

Sri P V Narasimha Rao —He will be a member Sir Out of 11 members he will be one member I do not think he is going to take any decisions

Mr Speaker —He is one of the 11 Members

Sri P V Narasimha Rao —Yes

శ్రీ వంకా సత్యనారాయణ —ఆయనకు voting అధికారం ఉన్నది ఒకటి ఇంకొక Industrialist ను కూడా తెచ్చి పెట్టారు, రెండవ వాడుగా

Mr Speaker —పదకొండు మంది ఉంటారు కాబట్టి

శ్రీ టి నాగిరెడ్డి —అసలు point అది కాదండి ఈ Corporation మనము ఏర్పాటు చేస్తాము అది business ఎటువంటి [illegible] ఉంటుంది Business చేసేటటువంటి Corporation లో business man అనే వాడు ఒకడు ఉంటేనే మనము దానిని నడపగలుగుతాము అనేటటువంటి దృష్టి మాత్రం correct కాదు

*Mr Speaker* —The idea is to have somebody having experience in this field so that he may guide

*Sri T Nagi Reddi* —That is true After all, we must remember that he will not be talking only of business in a Committee of eleven A committee of the eleven will discuss every so many things other than business It is not as if he is one amongst eleven Are we not aware what an immensely influential person can be, only one is capable of turning the committee into his own person, is not possible? And it has been possible in quite a good number of Government institutions, and I can give any number of such cases, Governmental corporations, commercial institutions, etc That is not my purpose My point is in what way you are going to minimise the businessmen's influence in the text book administration He will not be able to help you, I may frankly say It is a matter of consciousness of work in the administration and this is not businessmen's consciousness in administration, and it is a belief in the nationalisation, the thought and provocation to do this work It is not the work of a businessman

*Sri P V Narasimha Rao* —Every businessman need not be a non believer in nationalisation He is there only to advise and to express his opinion so far as this work is concerned It does not mean that he is capitalist or anti-social

*Mr Speaker* —What Sri Nagi Reddi says is that a businessman may be a man of overwhelming talent I don't think that such a situation will arise

The question is

"That the Andhra Pradesh Book Production Corporation Bill, 1963 be read a first time."

The motion was adopted

*Sri P V Narasimha Rao* — Sir, I beg to move

"That the Andhra Pradesh Book Production Corporation Bill, 1963 be referred to the Regional Committee for consideration and report to the Assembly"

*Mr Speaker* — Motion moved

శ్రీ టి నాగిరెడ్డి — Regional Committee కి పోయివచ్చిన తరువాత Select Committee కి పంపించవలెనని ఉద్దేశమా?

*Mr Speaker* — Sri Vavilala Gopalakrishnayya has given notice of two amendments One is 'that the Bill be circulated for eliciting public opinion thereon' and the other is 'that the Bill be referred to a Select Committee"

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — I will move them అయితే ఒక మాటుంది దీనిని Select Committee కి పంపించేటట్లయితే, public opinion అక్కరలేదు అది లేదంటే ఇది పెట్టవలసి వస్తుంది

*Mr Speaker* —Are you (to the Law Minister) for referring it to a Select Committee?

*Sri P.V Narasimha Rao* — No

*Sri Vavilala Gopalakrishnayya* – Sir, I beg to move

"That the Bill be circulated for eliciting public opinion thereon"

"That the Bill be referred to a Select Committee"

*Mr Speaker* – Amendments moved

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — Regional Committee కి పోయిన తరువాత, మళ్లీ Select Committee కి పోవడంలో చిక్కు ఏర్పడుతుంది ఇదివరకు వారు దీంట్లో కొన్ని మార్పులు చేయవలసిన అవకాశాలు ఉన్నాయని చెప్పుతున్నారు ప్రాథమిక సిద్ధాంతాలు వారు అంగీకరిస్తూ ఇంకా వారు కొన్ని సూచనలు అన్నారు ఆ సూచనలు across the table discuss చేయడానికి ఒక Select Committee కి తప్ప వేరే అవకాశము లేదు అందువల్ల, ఇది Select Committee కి పంపించాలి కొంత ప్రజల అభిప్రాయముకూడా తెలుసుకోవలసిన అవసరం ఉన్నది గనుక, ఈ రెండుకూడా move చేస్తున్నాను

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు — అధ్యక్షా, మీరు తొందరచేయక పోతే, వారు ఒప్పుకొంటాడండి చాల చిన్న చిన్న విషయాలు వారు ఒప్పుకొనేవి వున్నాయి

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — Select committee ని press చేస్తున్నాను

*Mr Speaker* —That is all right Let us go to business

*Sri Vavilala Gopalakrishnayya* – Sir I beg leave of the House to withdraw the amendment that the Bill be circulated for eliciting public opinion thereon'

The amendment was by leave of the House, withdrawn.

*Mr Speaker* —The question is

"That the Bill be referred to a Select Committee"

The amendment was declared negatived

*Sri Pillalamarri Venkateswarlu* —Sir, I demand a division

The House divided Twenty-Seven Members voted for the amendment and Forty Members against

The amendment was negatived

*Mr Speaker* —The question is

"That the Andhra Pradesh Book Production Corporation Bill, 1963, be referred to the Regional Committee for consideration and report to the Assembly"

The motion was adopted

The House then adjourned till half-past Eight of the clock on Thursday, the 26th November, 1964